# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

2-3-79
75 పైసలు










బట్టలను ఆఖరుసారి జాడించునపుడు కొంచెము రానిపాల్ వేయండి. అపుడు చూడండి...
బట్టలపై మెరిసే తెలుపు! రానిపాల్ తెలుపు! తెల్లటి బట్టలు ఏవైనా కాని—
నూలు, సింథెటిక్ మరియు మిశ్రమ బట్టలు రానిపాల్‌తో మెరుస్తూ వుంటాయి.

**నియమానుసారంగా రానిపాల్‌ను వేయండి...తెలుపు చూడండి, చూపండి!**

నూలు దుస్తులకు **రానిపాల్®**
సింథెటిక్ మరియు మిశ్రమ దుస్తులకు **రానిపాల్®-ఎస్.**

Shilpi SG-2A/78 Tel

# "నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం!"

ఒక్క
## కాంప్లాన్
మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.




ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తికోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

గుర్తుంచుకోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌ను ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.


కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ - [illegible], పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది.

# సంపూర్ణమైనది




**కాంప్లాన్** సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC 30 234 TEL





**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు
[1938 - 1972]
శుక్రవారం : 2-3-'79
[illegible]
**సంపుటము 72 : సంచిక 25**

సంపాదకులు :
శివలెంక రాధాకృష్ణ

*


పోస్టేజీ సహా సంవత్సర చందా రూ. 41-60
ఆరు మాసాల చందా రూ. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక

ముఖచిత్రం : [illegible]

**కథలు :**

# జీవన్‌టోన్ 20వ శతాబ్దపు ఆరోగ్య టానిక్



వాడక ముందు — వాడిన తర్వాత

అలసట, రక్తహీనస్థితి, నిరుత్సాహం, నిద్రలేమి, బరువు తగ్గుట, ఆకలి లేకపోవుట. కృశించుచున్నట్లనిపించుట. నివారించుటకు ఆదర్శ టానిక్ ఈ టానిక్ పిన్నలకు పెద్దలకు, వయస్సు మీరినవారికి, స్త్రీలకు, పురుషులకు చాలా ఉపయోగకరమైనది. 3 లేక 4 కిలోగ్రాముల జీవన్‌టోన్ మాత్రమే మీకు తగినంత బరువును, ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని ఇవ్వగలదు. ఎదిగే పిల్లలకు ఇది అతి శ్రేష్ఠమైనది
దీనిలో జంతుసంబంధమైన క్రొవ్వు కలసిందని, అందుచేతనే ఇంత త్వరితముగా బరువు, ఆకారము ఎక్కువ అవటానికి తోడ్పడుతుందని కొందరికి అనుమానం కలగవచ్చు. అట్టివారికి ఈ టానిక్‌లో కాయగూరల క్రొవ్వు, అరుదైన మూలికలు తప్ప వేరేవీ చేరియుండలేదని హామీ ఇస్తున్నాం కావలసినంత బరువు వచ్చిన తర్వాత జీవన్‌టోన్ వాడకం మాని వేయవచ్చు

***450 గ్రాములు రు. 17/—*** (పన్నులు అదనం)

సెల్ఫో ఆయిలు—పౌడరు (పురుషులకు మాత్రమే) రెండూచేరి రూ. **24/-**

TRADE MARK

Regd. No. 218726

స్కిన్‌లీమ్ను : మొటిమలను మాన్పి మీ ముఖానికి అధికకాంతిని, అందాన్ని ఇస్తుంది. రెండు ఔన్సులు— రూ. **15/-**

లెడాసిన్ : స్త్రీల రోగములకు దివ్యౌషధము నెలసరి మాత్రలు— రూ. **20/-** (పన్నులు అదనం.)

ఆంధ్రప్రదేశ్‌లో మా స్టాకిస్టులు మె ఆయుర్వేద రసాయనశాల, వరంగల్ ★ ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజన్సీ, మచిలీపట్నం ★ గుడివాడ హనుమంతరావు & సన్స్, తెనాలి ★ సంపత్ & కో, హైదరాబాద్ ★ బైరాను మెడికల్స్, హైదరాబాద్ ★ అయుర్వేదమ్ మెడికల్ హాల్, హైదరాబాద్ ★ వసంతా మెడికల్ స్టోర్సు, ★ హైదరాబాద్ ★ మహేష్ మెడికల్ హాల్, హైదరాబాద్ ★ విష్ణు మెడికల్‌హాల్, హైదరాబాద్ ★ జంతా మెడికల్ స్టోర్సు, ఇచ్ఛాపురం ★ పి ధర్మనారాయణమూర్తి & సన్సు, పర్లాకిమిడి ★ తంగుడు నారాయణమూర్తి, కాశీబుగ్గ ★ టి యస్ ఎస్ మూర్తి, టెక్కలి ★ పద్మిని మెడికల్ స్టోర్సు, శ్రీకాకుళం డిస్ట్రిక్, పార్వతీపురం ★ సూర్య డ్రగ్ హౌస్, పాలకొండ ★ పట్నాల సత్యనారాయణ & సన్సు, పెలవెట్ట స్ట్రీట్, శ్రీకాకుళం ★ బట్నల లింగప్రసాద్‌రావు, విజయనగరం ★ నీలం & కో, వి. వి ఎస్ కాలేజీ రోడ్డు, విశాఖపట్నం ★ డా జి ఎ శాస్త్రి, సూర్యబాగ్ జంక్షన్, విశాఖపట్నం ★ ఈశ్వరదాస్ & కో రాజమండ్రి ★ ఆంజనేయ మెడికల్స్, గుంటూరు—1 ★ శ్రీ సత్యనారాయణ ఏజన్సీ, గుంటూరు—3 ★ లక్ష్మీనారాయణ & కో, కాకినాడ ★ సూర్య మెడికల్స్ స్టోర్స్, విజయవాడ—1 ★ శ్రీ ధనలక్ష్మి మెడికల్ స్టోర్సు, విజయవాడ—3 ★ కూనుమంచి అప్పలరాజు, అనకాపల్లి ★ హయగ్రీవ్ షాపు, మదనపల్లి కె ఎస్ రావు & సన్సు, నెల్లూరు ★ కమర్షియల్ సూర్యానివాస్, సూర్యారావుపేట ★ జ్యోతి మెడికల్‌హాల్, సికింద్రాబాదు ★ డి బి పరేక్ & కో, సికింద్రాబాద్ ★ శారదా స్టోర్సు, సికింద్రాబాదు ★ డా పి. మల్లేశ్వరరావు, ఆర్. ఎం. పి., సుగుణ ఆయుర్వేద ఆలయం కావలి ★ రామకృష్ణ మెడికల్ & జనరల్ ఏజన్సీ, రేపల్లె ★ కల్యాణరావ్ ఆయుర్వేదిక్ వైద్యశాల మండీ స్ట్రీట్ తాడేపల్లిగూడెం సోమసెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్సు, కందుకూరు ★ తరిగొండ మెడికల్స్, తిరుపతి ★ సోమనాధ శాస్త్రి, అనంతపూరు ★ శ్యామల మెడికల్ స్టోర్సు, పులివెందుల ★ కె ఆర్ భాస్కరయ్య & సన్సు, హిందూపూర్, ★ బాలాజీ మెడికల్ సెంటర్, హిందుపూర్ ★ కమలపూర్ నాగయ్య సెట్టి సన్సు, ఆదోని, ★ ఆయుర్వేద మెడిసిన్, ఆయుర్వేద ఇన్‌గ్రేడియన్స్ ఎన్. వి. రోడ్, వరంగల్—2 ★ రూప్ మెడికల్ స్టోర్సు, అనంతపూర్ ★ అనంతపూర్ కో-ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీలిమిటెడ్, అనంతపూరు ★ నరేంద్రుల శంకరయ్య & సన్సు, కొత్తగూడెం దుర్గా మెడికల్ స్టోర్సు, బస్సుస్టాండు ఎదుట, ఇందిరా భవన్ కాంపౌండు, మచిలీపట్నం ★ శ్రీ నంజాడేశ్వర మెడికల్ స్టోర్సు, ధర్మవరం ★ శ్రీ బాలాజీ మెడికల్‌స్టోర్సు, ధర్మవరం ★ ఈశ్వరదాస్ & కంపెనీ, శ్రీ సీతారామ మెడికల్ హౌస్, రాజమండ్రి—2 ★ గోపాల్ మెడికల్‌స్టోర్సు, గుంటకల్ ★ బోడ వెంకటరావు, జంగారెడ్డిగూడెం, ★ ధనలక్ష్మి మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్డు, భీమవరం ★ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర మెడికల్స్ రాయదుర్గ ★ కృష్ణా మెడికల్స్, ఇడుపత్రు ★ వెంకటేశ్వరమెడికల్ స్టోర్సు, గరంతళ.

## జీవన్‌టోన్ ప్రొడక్ట్సు

పోస్టుబాక్సు నెం. 880, 17/1, కెంబిడ్జి రోడ్డు, అల్సూరు - *బెంగుళూరు 560008*

లైసెన్సు నెం. వి. వి. ఏస్. 59/75, రిజిష్టర్డు నెం. 218726.



ముఖచిత్రం

దివినుండి భువికేగి 'మధురోహాలు' కంటున్న అప్సరస ముఖపత్రం 16 2 79 'పత్రిక' కు హైలైట్! ఆ వెంజాణను రంగుల్లో చిత్రీకరించిన భరత్‌భూషన్ ఆమె పేరును మాత్రం సెలవియ్యలేదు కాబట్టి ఈ ముఖచిత్రానికి 'భువనసుందరి' అంటూ నేనే నామకరణం చేశాను! తప్పా?

ఎమ్. డి ఖాదర్‌హుసేన్, (కావలి)

*  *  *

తెలుగింటి ఆడపడుచులా నయన మనోహరంగా సింగారించుకొన్న తాళ్ళూరి రామేశ్వరి ముఖచిత్రంతో వెలువడిన 2—2—1979 నాటి ఆంధ్రపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. కథల్లో "మొదటి ఆట....", "పిచ్చితల్లి" కథలు మమ్మల్ని విశేషంగా ఆకర్షించాయి. "జీవితమాధుర్యం" సీరియల్ కొత్త పుంతలలో సాగిపోతుంది. ముందు ముందు ఏం జరుగబోతుందా అనే ఉత్కంఠను కల్గిస్తుంది. సినిమా విశేషాలు ఒక వారంకన్నా మరో వారం కొత్త విషయాలను అలంకరించుకుని మా ముందువాలుతున్నాయి. "సైన్స్‌లో సరదాలు" ఎంతో విజ్ఞానదాయకంగా ఉంది. "కోడిగుడ్డుతో తమాషా" చాల బాగుంది.

కందిసట్ల ప్రభాకర్ (జనగామ).

*  *  *

2—2—79వ తేదీ ఆంధ్రవారపత్రిక 'విశాలనయని' తాళ్ళూరి రామేశ్వరి ముఖచిత్రంతో అందాలు చిందించినవి. కానీ రామేశ్వరి విశాలనయనాలకు దెబ్బ తగిలినదని చదివి కలత చెందితిమి. 'మొదటి ఆటసినిమా' కథ చాలా బాగున్నది.

కృష్ణలీల, వై. చంద్రశేఖరన్, (గిరింపేట)

*  *  *

29—12—78వ తేదీ. వారపత్రిక కవరు పై ముద్రించిన చిత్రమును చూచి వెంటనే మీరు చావుకి పెండ్లికి ఒక మంత్రం చదివినట్లుంది. ప్రపంచము అంతా శుభమా అంటూ క్రీస్తు జన్మ దినోత్సవము జరుపుకుంటున్న సమయంలో చావు మంత్రము చదివినట్లు ముళ్ళ కిరీటముతో శిలువపై క్రీస్తు శ్రమ నొందెడు చిత్రమును చూచి మన క్రైస్తవ సోదరులు ఎంతగా సంతోషించి ఉంటారో మీరు ఊహించుకోండి. యికనైన సమయములు ఆలోచించి సముచితముగా ముద్రించగలరని ఆశించుచున్నాను.

—వేలూరి సుబ్బారావు, [మదరాసు,]

## కథలు

కథలలో "మొదటిఆటసినిమా" వాస్తవానికి దర్పణం పట్టింది. రచయితను అభినందించాలి.

కార్టూన్స్ అన్నీ బాగున్నాయి "ఇల్లు లేదింకేం పట్నాయుడుగారింట" కార్టూన్ కడుపుబ్బ నవ్వించింది

"నేను నా కుటుంబం కథ" సీరియల్‌గా ముందుకు సాగుతున్నది.

— కె. రవికాంత్ (వేదంగి).

* * *

26—1—79 వారపత్రికలో "పట్టాభిషేకాలు" కథ చాలా బాగున్నది. ఎవర్నెస్ కరుణ చదవాలనిపిస్తున్నది.

— వి. రామచంద్రరావు, [కొమరగిరిపట్నం.]

* * *

ముఖచిత్రం అలంకరించుకొని చిరునవ్వులు చిందిస్తున్న ఈవారం తాళ్ళూరి రామేశ్వరి ముఖచిత్రం ఈ వారం వి(శా) పత్రికకే అత్యంత అందాన్ని చేకూర్చింది

ఈ వారం కథలలో "గోదారి — భద్రాద్రి" "మొదటి ఆట సినిమా" కథలు చాలా బాగా వచ్చాయి

"గోదారి - భద్రాద్రి" కథలో గోదావరమ్మగారి గౌరవం పాఠకుల హృదయాలను కరిగించి వేసింది. గోదావరమ్మలాగా ఇంకా చాలామంది ఆ భద్రాద్రి రాముణ్ణి చూడని వారు కూడా చాలా మంది ఉన్నారని, గోదావరమ్మ కూతురు, అల్లుడు లాంటి వాళ్ళు ఈనాడు ప్రపంచంలో ఉన్నారని ఈ కథ నిరూపించింది. కథ ముగింపు చాలా బాగున్నది

ఇంకా "మొదటి ఆట సినిమా" కథలో సిద్ధార్థం లాంటివారు కూడా నిజ ప్రపంచములో చాలా వరకు సినిమా మోజు ఉన్న వారే! ఎదురుచూసే అవసరాల్ని గుర్తించకుండా ఇంటిలో బియ్యం లేవని, కాయగూరలు లేవని మోసగించి వారి హృదయాలను కరిగించి, డబ్బు గుంజి సినిమాలు చూసే వారు చాలా మంది ఉన్నారని ఈ కథ తెలియజేసిన విధానము చాలా బాగున్నది

—[నటుమ, జయప్రద, రాజేశ్వరి, జిన్ని [బరంపురం]


## సీరియల్

తాళ్ళూరి రామేశ్వరి ముఖచిత్రం చాల బాగున్నది. సీరియల్స్ రెండు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా "ఎవర్నెస్ కరుణ" ఎంతో బాగుంది. ఇంతమంచి సీరియల్ రచించిన రచయిత "గంటి వెంకటరమణ" గారికి, ప్రచురించిన మీకు నా ధన్యవాదములు ఇకముందు కూడ ఇటువంటి సీరియల్స్ అందిస్తారని ఆశిస్తున్నాను.

రామెర్ల లలితకుమారి (నెల్లూరు)







# కోతిగాడు

సీరియల్ ..... కె. రామలక్ష్మి

కోటిగాడు ప్రాణాలు పుగ్గపట్టి బాబా వుండే చోటుకి వెళ్ళి వచ్చాడు వాడికి వూపిరి అందడంలేదు—అంత వేగంగా దౌడు తియడంవల్ల.

"ఏరా బేటా! ఏమైంది? ఏ ఆంబోతైనా తరిమిందా?" అంటూ దగ్గిరగా కూర్చోబెట్టుకుని కోటిగాడి వెన్ను తట్టాడు కుంటిబాబా.

"బాబా! నాకు చాలా భయంగా వుంది" వస్తున్న ఏడుపుని దిగమింగుకుంటూ బాబాకి యింకా దగ్గిరగా జరిగిపోతూ అన్నాడు కోటి.

"మనం తప్పు చేయనప్పుడు భయపడకూడదు బేటా! ఎవరేనా తప్పు చేశావని దండించినా భయపడకూడదు. అలా భయపడితే ఏమవుతుందో తెలుసా? పిరికితనం వస్తుంది— పిరికివాడు చేయని తప్పుల్ని ఒప్పుకుని — తప్పు చేసినవాడవుతాడు — తెల్సిందా? యిప్పుడు చెప్పు ఏమైందో!"

కోటిగాడు బాబాయిచ్చిన వేరుసెనగలు ఒల్చుకుతింటూ జరిగినదంతా చెప్పడం ప్రారంభించాడు. కోటిగాడికి ఎందుకంత కోపం వచ్చిందో అహమ్మద్ బాబాకి యిట్టే అర్థం అయిపోయింది.

దూరంలో ఏడ్చుకుంటూ వస్తున్న మాలక్ష్మిని చూసి లేచి పరుగెత్తాడు "అమ్మాయిగారూ" అంటూ.

"ఛీ— నీతో మాట్లాడను— ఫో" బావ కేసి పరుగెత్తి "చూడు బాబా! వీడు నన్ను వదిలి పారిపోయాడు." నేరం చెప్పింది.

"ఫరవాలేదు బేటీ! నువ్వెందుకు భయపడాలి! నువ్వా భయపడకూడదు.. రాణీసంయుక్తలాగా, ఝాన్సీరాణీలాగా ధైర్యంగా వుండాలేగానీ — యిలా భయపడతారా? భయపడకూడదు,

(గత సంచిక తరువాయి)

"బాబా! నాకూ పెట్టవా! తింటూ కథవింటా! రాణీకథ చెప్పు" అంటూ అమాయకంగా ముందుకి చెయి జాపింది

"ఒద్దు బాబా! అమ్మాయిగారికి పెట్టకు." భయంగా గట్టిగా అరిచాడు కోటిగాడు.

మహాలక్ష్మి ముఖం చిన్నబోయింది.

"జానుబాబా పెట్టకు. పెదబాబుగారు చంపేస్తారు. నా ఒళ్ళు చూడు" అంటూ వీపుమీద నుంచి చొక్కా తీసేశాడు కోటి దెబ్బలు చారికలు కట్టి పులిచారల్లాగా వున్నాయి, "అందుకే ఒద్దన్నాను." అంటూ చొక్కా దించేసాడు.

కళ్ళప్పగించి చూస్తూ వూరుకుంది మహాలక్ష్మి.

"అమ్మాయిగారూ! ఇంటికెడదాం పదండి. మీరిలా అన్నీ తినకూడదు. అమ్మగారు కోప్పడతారు." లేచి నిలబడుతూ అన్నాడు.

మహాలక్ష్మిలో కోపంపోయింది. ఇందాక

**జరిగినకథ 2:** అగ్రహారం కరణం కూతురు మహాలక్ష్మి, వెట్టివాడి కొడుకు కోటిగాడు చిన్నతనం నుంచే కలిసిమెలిసి తిరుగుతూంటారు ఓనాడు మహాలక్ష్మి బలవంతం మీద ఆమెకు ఎంగిలి పెడుతున్న కోటిగాడిని చావబాదుతాడు కరణం. ఆయన బావమరిది కృష్ణుడు పంతులమ్మలను వేధిస్తూంటాడు. కొత్తగా ఆ వూరికి పంతులమ్మగా వచ్చిన ఇందిరను కృష్ణ బలవంతం చేయబోగా కోటిగాడు పరోక్షంగా కాపాడుతాడు.

కేటు కుందామనుకున్న పిప్పిగూళ్ళు మీద ఆశపోయింది నువ్వెందుకు కోటీ! నే - వెడతానులే .."బావా, నేను చెప్పాను నిజం. కానీ నాన్నారు వినిపించుకోలేదు." ఏడుపుతో మహాలక్ష్మి కంఠం మూసుకుపోయింది.

"బేటీ! దా కుర్చో—" దగ్గిరగా కూర్చోబెట్టుకుని భుజంమీద చెయివేశాడు కోటిగాడి చేతిలోని వేరుసెనక్కాయ ఒకటి వొలిచి, మాలక్ష్మి చేతిలో పెట్టాడు "ఎగా ప్రకృతిలో అన్నీ సమానంబేటీ మనిషికి మనిషికీ తేడాలుండకూడదు. మంచికి మంచికీ పొత్తుండాలి కోటీబేటా! కాకుల్ని చూడు—ఒక్కదానికేదైనా తినేది కన్పిస్తే తన జాతినంతా రండి రండి అంటూ పిలుస్తుంది ఎప్పుడూ మనిషి కాకికంటే కూడా తక్కువై పోకూడదయ్యా!" అంటూ రకరకాల పిట్ట కథలు చెప్పి ఇద్దర్నీ సమాధానపరిచాడు. నవ్వులు లేకపోయినా, బాబా దగ్గరే మాలక్ష్మికి బాగుంది మెల్లిగా యింటిముఖం పట్టేసరికి ముఖం మీద చిట్టితో వాలుకుర్చీలో పడుకుని వున్నాడు—మాలక్ష్మి మామయ్య గోపాలకృష్ణ!

"కోటీ! నువ్వలా పెరట్లోకి పో" అంటూ గబగబ మెట్లెక్కి "మామయ్యా" అంటూ కృష్ణ ఒళ్ళో నవ్వులు పంచి పారేసింది మాలక్ష్మి.

"ఏమే లక్ష్మి! ఏడీ కోటిగాడు? నవ్వుల్నేసుకదా యింతసేపు ఏక్కడున్నావే?" అటూ ఇటూ చూస్తూ అడిగాడు.

"నవ్వులేదని నీకెలా తెలుసు మామయ్యా?" నవ్వుతూ అడిగింది మహాలక్ష్మి.

"ఛ పోవే భడవా! నాలుగేళ్ళు పెద్దదానివయ్యావంటే, యీ పాటికి నీ మెడలో పసుపుతాడు కట్టేసి, ఆ నోరు మూయించేవాడివి." ఋగ్గగిల్లాడు.

"ఛీ ఫో! అమ్మతో చెప్తానుండు." లోపలికి పరుగెత్తింది మాలక్ష్మి.

"ఒసే మాలక్ష్మి, మాట..." కేకవేస్తూ లోపలికి వెళ్ళాడు గోపాలకృష్ణ.

వంటింట్లో తల్లి వెనక దూరింది మాలక్ష్మి.

"అక్కయ్యా! బావ లేకపోతే మమ్మల్ని మాడేస్తావే!" వుస్సూరంటూ పీట వాల్చుకుని కూలబడ్డాడు.

"అమ్మా! మామయ్యకి అన్నం వద్దు, తిండానికి. బాగా దెబ్బలు తిన్నాడుగా!" కిలకిల నవ్వింది మాలక్ష్మి.

"అవునురా, నుదుటి మీద ఏమిటా దెబ్బ?" తమ్ముడి ముఖంలోకి తీక్షణంగా చూస్తూ అడిగింది.

"మళ్ళీ రాజకీయాలా?" అన్నట్టుంది ఆవిడగారి ప్రశ్న.

"దెబ్బ చిన్నదేనే. కానీ ఆ వెధవాయి డాక్టరు అంత పెద్ద ప్లాస్టరు వేశాడు! అందుకేనే అక్కయ్యా! ఆస్పత్రిలో అందమైన నర్సులుండాలంటారు. బావతో చెప్పే..." "చాల్లే నాయనా ఇప్పటికీ నిర్వాకం! ఉన్న స్కూల్లో టీచర్లనుండ నీయడం లేదు—యిక నర్సులు తరువాయి!" విసుక్కుంటూ కంచాలు పెట్టడం ప్రారంభించారు.

"అక్కయ్యా! వూరు కళగావుండాలా! వద్దా? నువ్వే చెప్పు. మాలక్ష్మి కేసి చూస్తూ ఓసి లక్ష్మీ! ఇప్పుడు మీకొచ్చిన టీచర్ని చూడు. ఎంత బాగుంటుందో!" అంటూ పక్కపీట చూపించాడు.

బుంగమూతి పెట్టి, నేను నీ దగ్గరగా కూర్చోను. అమ్మా! మావయ్య లేడూ..."

"లక్ష్మీ! సాయంత్రం నువ్వు సినిమా చూడవా?"

"తీసుకెడతావా?" ఆత్రంగా అడిగింది మాలక్ష్మి. ఆ అగ్రహారంకి కనీసం టూరింగు సినిమా కూడా లేదు. అందుకే మామయ్య సైకిలు వెనక పదిమైళ్ళు పోయి చూడాలి సినిమా అంటే. వూళ్ళో, గుళ్ళో హరికథా భజనా తప్ప ఏం వుండదు. అదే విసుగు మహాలక్ష్మికి.

"నేను పెద్దయ్యాక పట్నం వెళ్ళిపోతాను" అన్నది మహాలక్ష్మి - పెద్ద కోరిక.

"ఆ టీచరెవరో వచ్చిందా! లేదా? అదీ లేకపోతే యింక పిల్లలికి పట్టపగ్గాలుండవు. అదే నేను, మునసబుగారి భార్యా అనుకున్నాం. చాలా" అంటూ వడ్డించడం ఆపి అడిగింది.

"చాలు చాలు! అక్కయ్యా! నీచేతి వంట తినడానికి పెట్టిపుట్టాలే. టీచరు రావడమా!... అందులోకీ, అక్కయ్యా! అలాంటి లాంటి టీచర్ కాదే-రాజాలాంటి టీచరమ్మ హంస నడకలు-కోకిల కంఠం-నడుస్తే నాట్యం-నువ్వు చూడాలే గని..." ఆగాడు కృష్ణ.

"నడే...ఇంకా విడగారిక్కడో రెండు పూటలు కూడ వుండదని గారంటీగా చెప్పొచ్చు" విసుక్కున్నారు.

"నీ పిచ్చిగాని అక్కయ్యా! నేను కాగితంమీద రాసిస్తానే...యీ టీచరమ్మ వెళ్ళిపోదు." నొక్కి చెప్పాడు.

"అక్కడి కిప్పటిదాకా వెళ్ళిపోయిన టీచరంతా - కావాలని వెళ్ళిపోయినట్టు! కృష్ణా, ఈ నాటకాలింకా ఎన్నాళ్ళురా! నా దగ్గిర చెప్పకు కబుర్లు!" కసిరారు. అక్కయ్య మాటలకు నవ్వేస్తూ భోజనం ముగించడంలో పడ్డాడు గోపాలకృష్ణ. చడీ చప్పుడు లేకుండా భోజనం ముగించి పెరట్లోకి పరుగెత్తింది మహాలక్ష్మి. ఎక్కడేనా కోటిగాడుంటే, యీ టీచరమ్మ గురించి వాడికి చెప్పాలని కానీ, వాడెందుకక్కడ వుంటాడు?

★ ★ ★

ఇందిర ముందు ఎటు వెళ్ళాలా అని చూసింది. వూరికి దేవాలయం, దేవాలయానికి దేవుడి కంటే, పూజారి ముందు కదా - అని పూజారిగారిని చూడ్డానికి బయలుదేరింది. ఇంకా ఆమె ఓ పాతిగ్గజాలు దూరమేనా నడవకుండానే ఊరు పెద్దలు ఒకరూ అరా ఎదురురావడం మొదలు పెట్టారు. దృష్టి ఆనని పెద్దవాళ్ళు 'ఎవరే అమ్మడూ?' అంటూ కంటికి చేయి అడ్డంపారేసి పరామర్శిస్తే, అటూ యిటూ



కాని వాళ్ళు – కొత్త ముఖం – ఎవరమ్మా? ముఖ్య సేవికా? అంటూ అడిగి అడగనట్టు అడగడం ప్రారంభించారు. పల్లె జీవితానికీ, పట్నపు జీవితానికి అదే భేదా! ఇక్కడ ఏ కొత్త ముఖం కనిపించినా అందరికీ కావాలి. పూర్వాపరాలు, వివరించేదాకా వదలరు.

"నమస్కారండి! నా పేరు ఇందిర" పూజారిగారి ఇంటి ముందు ఆగింది.

అప్పుడే నైవేద్యం పనులు ముగించి నైవేద్యం యింటికి తెస్తున్న పూజారిగారు కాస్త తటపటాయించారు. "ఎవ్వరికిలేనా? కొత్తగదా – ఏమిటీ పలకరింపు?" అని కాబోలు ఆయనగారి అనుమానం.

"నేను ఈ ఊరికి కొత్తగా వచ్చాను – టీచరుగా. తెలిసిన వాళ్ళులేదని ఎవరూ రాలేదు. అంచేత పూజారికి బయలుదేరాను. శరీరానికి గుండె ముఖ్యం. వూరికి గుడి ముఖ్యం కదా అని మీ దర్శనం కోసం వచ్చాను." అంది నవ్వుతూ.

"మాటకారివే నమ్మాయి. పద పద లోపలికి" అంటూ నవ్వుకుంటూ దారి చూపారు.

"నా నైవేద్యం గబగబా ముగించి వస్తున్నానమ్మాయి! నేను గొప్పోణ్ణి, ముసలాయింపు లేదు కదూ! అంతేలెమ్మా. ఓసేవ్! ఇటు చూడు – ఎవరో వచ్చారు" అంటూ ఆ పాక బూను కాస్త ఎగిరిపోయేలా ఓ కేక వేశారు – లోపలి గదిలోకి.

# కోటిగాడు

"నా యింటి దానికి ఓ చెవికాస్త అవుకమ్మే అందుకే అరవడం" వివరించారు నవ్వుతూ.

"యిబ్బందే... అలా అయితే" నంటూ ఓ గోడకి ఆనుకుని హాయిగా కూర్చుంది. పూజారి తత్వం ఇట్టే గ్రహించేసింది ఇందిర. కాస్త డబ్బుల లంగడు. ఊరు గురించి తెలుసుకోడానికి మంచి చోటు అనుకుంది.

నడివయస్సులోనే ముసలితనం తెచ్చుకున్న ఓ పునిస్త్రీ చేతులు తుడుచుకుంటూ వచ్చి కాస్త దూరంలో నిలబడుతూ "నమస్కారం. వూరికి కొత్తా?" పలకరింపుగా అడిగిందామె ఇందిరను.

కలివిడైన మనిషే అనుకుంది ఇందిర.

"అయ్యో! కొత్తగా టీచరుగా వచ్చిందట్నే—పాపం! దూరపు కొండలు నునుపని, పిల్లకేం తెలుసు? ఏదో పొట్ట చేత్త పట్టుకుని ఎక్కడికి పొమ్మంటే అక్కడికే వస్తారు." భార్యకి సానుభూతి కల్గాలని కాబోలు, అరిచారు.

పూజారిగారి భార్య ముఖంలో కాస్త చిరునవ్వు వెల్గింది. "ఏరితో ఏమిటి... లోపలికి రండి" అంటూ ఆహ్వానించింది ఇందిరని. "నాకు చెవుడూ లేదూ పాడూ లేదు. యీయన కాకి గొంతే చెప్పకు తెచ్చుకున్నారు." పక్కన నవ్వుతూ పీట వాల్చింది కూర్చోమని.

"బ్రాహ్మణేనా?" అడిగింది. ఇందిర సమాధానం చెప్పేలోగానే "ఏగా గత యీ జాతిలోనే నమ్మా యింత శాపంగా మిగిలిపోయింది. నా మేనకోడలొకర్తె లేదూ! దానికి నాగవల్లి నాటికే వాగ్గా – భర్త పోయి! యింకా పెద్దమనిషైనా గాని దానికి తల గొరిగించాలని పీడ పెట్టారు మాయదారి పాట్లు రాను రాను! ఆడదై పుట్టకూడదు. పుట్టినా పెళ్ళాడ కూడదు. ఆడినా యీ వైధవ్యానికి గురి కాకూడదమ్మా! పేరేమిటో." కాస్త మనసు గట్టిగ గ్నాపకో పోసి ఇందిర ముందుకి తోసూ అడిగింది.

"ఇందిర" అంది గ్నాను అందుకుంటూ!


"చూడమ్మాయి! ఈ ఊళ్ళో – అన్నీ వున్నాయోగని, వదోతనం లేదన్నట్టు – అదృష్టం లేదనుకో. నే నంటున్నానని అనుకోకు – యింకో ఊరు చింత త్వరగా బదిలీ చేయించుకోడం అంత మంచిది." అంది కాస్త దగ్గరగా కూర్చొని – రహస్యం చెబుతున్నట్టు.

"ఏం? ఎందుకని? ఈ ఊరు వారు వదలరంటారా?"

"అయ్యో! కొబ్బరినీరు – గ్రహించుకో! సముద్రమంత మంచినీళ్ళ చెరువుంది. పూరి కేం కోవెల లాంటిది. కాని మనుషులే..." నసిగిందామె.

"అదో నా పాఠాలు. నేను చెప్పుకు పోతాను. మిగతాకాలం పూజారిగారిండా యిక్కడ ఏదైనా సాయం మందలో, మీతో వుంటే ఏదైనా తెలుసుకోగలను. ఏమంటారు?"

"పిచ్చితల్లీ! అందుకే ఏ టీచరూ ఉండటానికి వీల్లేని ఉండనివ్వరు. ఆ పూర్వ కరణంగారికో 'దాహమిది' వ్వాడుతో. అప్పటినుండీ అంతోటి. వారే యీ వూరికి శని. ఆడ కరణీకం తెగాలని కుదిరింది కాలంలో యీ పుట్టు ఏ పుణ్యాల కోసం పోయిన దిక్కులేదు. వాడు నాన్న తినని అనకూడదు తెలుసుకో. ఏమిటో పాడుబుద్ధి. ఉద్యోగాని, కొత్తగా వచ్చిన ఆడది అలానే! వాడి ముఖం యింక్ల! మీరేనా విన్నారేనా కొంప పెట్టు పెట్టి కూర్చోపెట్టకపోతుంది అని మేం గుంజుకుంటున్నానే



ంటాం! కానీ ఏంలాభం?" న్నారన్నారు.

ఇందిర స్కూలు గురించి అడిగింది "బళ్లు కరణంగారి కచేరీలో, కాగితాలు యింటో అన్నీ అందరికీ పుస్తకాలకు వచ్చే. గ్రాంటు తెలియదు. ఏదీ ఓ పందో పరకో పిల్లలున్నాపుంటే, ఓటీచరమ్మ రానిలబడితే- బాగుంగేది" అంది పూజారి భార్య.

"రేపు అంతావస్తారా పిలలు?" అనుమానంగా అడిగింది ఇందిర

"వస్తారమ్మా! తెల్లవారేలోగా చెరువు దగ్గరకి వార్త పాకిపోదా? వస్తారు తప్పక వస్తారు" అంది "కొంచెం జాగ్రత్తగా వుండమ్మా" ఎందుకేనా మంచిదన్నట్లు వివిసించింది అవిడ హెచ్చరిక. "నాకు తెలియదా?" అనుకుంది ఇందిర. "వే వస్తానండీ! ముందు మీరు వెళ్ళకుండా- దేవుని సేవకులు అని మీయింటికేవచ్చాను"

"మంచిపనిచేశావమ్మా! ముందు నుయ్యి, వెనక గొయ్యి. ఏ కరణం ఇంటికో మునసబు గారింటికో వెడితే, ఇకవారిని కాదని ఏ భూకామందు యింటికేనా వెడితే-అదిమరీ ప్రమాదం...మంచిపని చేశావు...మావారి చెవినవేస్తాలే-దైవదర్శనం కోసం వచ్చావని చెప్పమని...యీ మగవాళ్ళు మరీను-చిన్న అబద్ధంతెచ్చె మనశ్శాంతిని కాలదన్ని సత్యం మీదస్వారీ చేసి-గొంతుకుతెచ్చుకుంటారు." నవ్వుతూ గుమ్మందాకా సాగనంపింది ఇందిరని.

ఇందిరకి అమ్మయ్య! అనిపించింది. పూజారిగారి యింటి నుండి బయటికి వచ్చేసరికి ఎండ చిర్రగా కాస్తూంది. అక్కడక్కడ పంటకాల్వలలో నీళ్ళమీద ఎండకి కళ్ళు మిరుమిట్లు కమ్ముతున్నాయి. కొబ్బరిచెట్ల ఆకుల సందులనుంచి పడిన ఎండ నేలమీద వింత వింత నీడల ముగ్గులు పెడుతోంది. ఇందిర తిన్నగా ఇంటికి వచ్చేసింది. తన భాగంలోకి వెళ్ళి తలుపులు జేరవేసుకుంది. కాస్త కాళ్ళూ చేతులూ కడుక్కుని నడుంవాల్చింది- ఏమేమిటో ఆలోచించుకుంటూ. ఎప్పుడు నిద్రపట్టిందో ఆమెకే తెలియదు నిద్రలోనే ఎవరో ఎక్కడో పిలుస్తున్నారు. తనుతేవలేక పోయింది బలవంతాన తెలివితెచ్చుకుంది. "అమ్మగోరూ! నేనండీ! కరణంగారింటి పెట్టిని యీపాలు, పిన్నా, కూరలు పంపించారండీ!" అరుస్తూంది నూకాలు. నిద్రకళ్ళతోనే బైటికివచ్చింది ఇందిర. కళ్ళెదుట అందంగా నిండైన మనిషి- దూరంగా ఒదిగినిలబడింది. "రా యిలా" అంది పైమెట్టు మీదకూర్చుంటూ ఇందిర. తెచ్చినవి ఇందిరకి కాస్త దగ్గరగాతోస్తూ అలాగేనిలబడింది నూకాలు.

"ఏమే! నేనేం పులినా, సింహాన్నా! రా యిలా?" కసిరింది ఇందిర.

"పర్లేదమ్మాయిగోరూ! నన్నిక్కడే వుండనివ్వండి. మీకు తెల్వదల్లే ఉంది-మేం మాలోళ్ళం అమ్మాయిగోరూ!" అంది కొంగు నిండా భుజంమీంచి లాక్కుంటూ.

## సర్వేశ్వరుడు

చెట్టులో, చేమలో
పుట్టలో, పుడమిలో!
వాగులో, వరదలో,
పూవులో, తావిలో,
ఆకసంలో, ఆలయంలో,
సెలయేటిలో, సాగరంలో,
ఆకాశంలో, జంఝామారుతంలో,
పక్షుల కిలకిలలో,
యువతుల కలరవంలో,
కనిపించె సొగసు,
మైమరపించే సోయగము,
ఎవరిదో కాదు,
ఏడేడు లోకాలవేలు
ఆ సర్వేశ్వరునిదే!

— కె. రమాప్రభాకర్.

ఫక్కున నవ్వింది ఇందిర.

వింతగా చూసింగా వెన్నెలాంటి నవ్వు కేసి నూకాలు.

"అయితే ఆడదానివి కాదా! మనిషివి కాదా! చూడు నీ పేరేమిటి?"

"నూకాలమ్మ పేరండి."

"సర్లే. యివి ఎవరు పంపారన్నావు? కరణంగారా? వాళ్ళింటానిదా?" అడిగింది ఇందిర.

"కరణంగారు ఊళ్ళో లేరండి. ఆ రమ్మాయిగారు చెప్పారంటండి — అందు కట్టు కొచ్చాను." భయం భయంగా అంది నూకాలు.

"అమ్మాయిగా రెంతుంటారు?"

"చిన్ని బొమ్మండి! బంగారుబొమ్మ! తల్లి వచ్చితే యెన్నెలకాసినట్టే వుంటుంది... యీ స్కూల్లో చదువు తుంటాదండమ్మాయిగారు."

"అలాగా! మరిపేళ రాలేదేం?"

"వచ్చారటండి! కానీ, పోరిగాడు స్కూలు లేదన్నాడంట...అందుకని..."

"మరి టీచరమ్మ వుందని వాళ్ళకి తెలిసింది?"

"అది నేనెలా అడుగుతానండమ్మా!" భయంగా అంది.

"ఇంకా ఎవరున్నారు వాళ్ళింట్లో?"

"అమ్మ బాబోయ్! చెప్తే ఏంగొడవో నాకెలా తెలుస్తుందమ్మా. చినబాబు గారున్నారుగండి" నెమ్మదిగా అంది నూకాలు.

"అమ్మాయిగారి అన్నగారా!"

"కాదండి! మేనమామ గారండి అమ్మగారి తమ్ముడుగారండి! అమ్మో అయనకాడ ఏం పెట్టుకోబోకండమ్మా. కాస్త జాగ్రత్తగా ఉండాలని అమ్మగారు చెప్పమన్నారండి."

"అమ్మగారా?"

"అదేనండి! మాలచ్చివారికి తల్లి గారండి. చదువు కున్నోరేగాని గ్రహింపు లేదంటమ్మాయిగోరూ!" నవ్వని పెల్లుకేక లాగా గాని పలువరుస ఓసారి కనబడి మాయమైపోయింది. ఇందిర కూడా ఆ మాటకి నవ్వుకుంది.

"అమ్మగారు పంపిస్తే సరే. కానీ బొమ్మరిది బేరాలు నా కసహ్యం. నువ్వేమో నూకాలూ! నీకు పిల్లల్లేరా?"

"ఉన్నాడండీ ఒకడు" ఆ మాట అంటూంటే గాని కళ్ళు మెరిసాయి.

"స్కూలికి వాడూ వస్తాడా?"

"బలేవారే! కోటిగాడికి బడేంటమ్మా! వాడూ నాలాగే యింకా చిన్నోడు ఇలా అని అటు ఇటు తిరగనిస్తున్నాం."

"వాడికి చదువు రాదా?"

"అదోమాలోకమండి! అమ్మాయిగారి కూడా నవ్వుతానే ఉంటాను. దింపి మళ్ళీ వస్తాను. అందాకా నాదు అమ్మాయిగారికి చినపాలేరు చూకోండి!" నవ్వుతూ అంది నూకాలు.

"సరే. నేను బైము చూపాను ఏ అమ్మగార్ని చూడ్డానికి వస్తానని చెప్పవే.

# కోటిగాడు

రేపు స్కూలు కొచ్చినప్పుడు నీ కొడుకుని చూస్తాను." అంటూ వంగి, సంచి అందుకుని లేచింది ఇందిర.

దండాలమ్మా! "మీకేదైనా అవసరమైతే—అమ్మగార్ని అడగండమ్మా- లక్ష్మీ దేవి! మంచి మనసు." అంటూ వెళ్ళిపోతూ మళ్ళీ ఆగింది. "మీకు సాయం కావాలా" అడిగింది.

"ఈ స్కూలుకి ఓ ఆయా, ఓ పనివాడూ వుంటారు...ఏరీ?" జ్ఞాపకానికి వచ్చి అడిగింది ఇందిర.

"ఆరిక్కడేం చేస్తారని?" నసిగేస్తూ యిక వెనక్కి చూడకుండా వెళ్ళిపోయింది నూకాలు.

"అదేం చెప్పకలదమ్మా! నన్నడుగు నేను చెప్తా!" నంటూ కర్రకాలు టక్ టక్ మంటుండగా నడుస్తూ ముందుకొచ్చాడు అహమ్మద్ బాబా! "నమస్తే బేటీ! నీకు భయం లేకుండా నేనీ అరుగు మీద వుంటాను. నేనీ పూర్కో, ఎక్కడో అక్కడ వుంటాను. ఆ వుండేది ఇక్కడ ఉంటే, నా బేటాకి బాగుంటుందట." నవ్వుతూ చంకనుంచి వూతకర్ర స్తంభానికి జేరవేసి, అరుగుమీద చతికిల బడ్డాడుబాబా!

"ఇదేమిటి? మిస్టరీ జటిలవారుతోందే?" అనుకుంటూ "నీ కొడుకు యీవూరి యీ స్కూలు విద్యార్థేనా?" అడిగింది.

"లేదు బేటీ! నా కెవరూ లేరు. నీకు రక్షణ కోసం నన్ను బేటా పురమాయించాడు. బస్! వాడిని సవాల్ చేస్తానా? వచ్చేశాను."

"మరిబేటా ఎవరు?" వింతగా అడిగింది.

"కోటీ టీచరమ్మా! కోటిగాడంటే ఏమనుకున్నావు? కనబడని సంకెళ్ళలో బిగిసిపోయి కొట్టుమిట్టాడుతున్న పులిపిల్ల" కోటిగాడి కోపం, ఆత్రం, జ్ఞాపకానికి వచ్చి నవ్వుకున్నాడు బాబా!

"అంటే?"

"వాడేనమ్మా! ఎగురుతున్న పక్షిని, చిటారు కొమ్మనున్న కాయనేకాదు, బేవార్సు గాళ్ళ నుదుళ్ళని ఉండేలు దెబ్బతో పడకొట్టేస్తాడు... అల్లా! బేటీ, రోటీ తిన్నావా?"

"లేదు బాబా! నేను చేసుకుని నీకూ పెడతా నిద్రపోకు" ఆనందంగా లోపలికి వెళ్ళింది ఇందిర. ఆమె కప్పుడు కొండంత ధైర్యంగా వుంది.

### 3

కరణంగారి చావిడిలో చాలా హడావిడిగా వుంది వూరి కామందులే కాదు, చిన్నా పెద్దా ఉద్యోగులు కూడా తెగ వచ్చి పోతున్నారు. పొలానికి ఎరువుల గొడవ దగ్గర్నుంచి, ముంచుకొస్తున్న చేపల చెరువు పాట గొడవదాకా తీవ్రంగా చర్చలు సాగుతున్నాయి. అప్పటికి వారం పది రోజులు గడిచిపోయినా, స్కూలుకి ఆయా గనీ, పనిమనిషిగానీ పత్తాలేదు. సరికదా ఎవరు కబురంటి కెళ్ళినా లేదనే వస్తుంది ఇందిరకి ఒళ్ళు మండిపోయింది. గాదికింద పందికొక్కులాగా తిన మరిగి అందరికీ పనికివచ్చే పని చేయడానికి పాలుమారుతున్నారు. ఆయా వుంటే కాస్త పిల్లల్ని తోలుకొస్తుందికద వినుక్కుంది ఇందిర

"చూడమ్మా! నేను పని చేసి పెడుతున్నాను కదా!" ఓర్పుగా సహాధానం ఇచ్చాడు అహమ్మద్ బాబా.

"భలేవాడివే! నీకు జీతమా బత్తెమా? కాలక్షేపం కోసం పిల్లలమీది అభిమానంతో నువ్వాపని చేస్తున్నా వంతే. బాబా! నేనీ రోజు డి. ఇ. ఓ. గారికి ఉత్తరం రాస్తాను. పట్నంకెళ్ళి నువ్వే పోస్టు చెయ్యాలి" అంది క్లాసుగది పిల్లలకోసం సిద్ధం చేస్తూ.

"ఒంటిగది బడి. ఒక్క టీచరు బడి. స్వాతంత్ర్యాయంగా బాగానే వుంది గనీ, ఇలాంటి వీపూర్కో రెండైనా ఉంటే ఆయు పిల్లలు అక్కడికి, ఈయు పిల్లలు ఇక్కడికి వెళ్తారు" అనుకుంది.

బాగా పొద్దెక్కిపోయింది. గంటకూడా ఏనిమిది దాటి పోతోంది! "ఏం బాబా! ఇవి పొద్దుట బడి రోజులు కదా! ఈ తల్లులకి బుద్ధి ఉండొద్దూ! చూడు ఇంకా ఒక్కరేనా వచ్చారేమో!" విసుక్కుంది.

ఇందిర అమాయకానికి నవ్వుకున్నాడు బాబా. "ఇన్నాళ్ళా ఇష్టం వచ్చినట్టు జరిగిన పని యిప్పుడు క్రమబద్ధంగా జరగాలంటే మాటలతో జరిగేదా! పవిత్రతలి! లోకం పోకడ తెలియని ఆదర్శవాది" అనుకున్నాడు అహమ్మద్.

కోటిగాడితో ఉత్సాహంగా కబుర్లు చెపుతూ మహాలక్ష్మి స్కూలుకి వస్తోంది.

"ఇన్నాళ్ల నుంచి చూస్తున్నాను- ఈ గా పిల దాన్ని వదలి పోతావేగానీ, ఒక్కరోజు స్కూలికి రావేం? ఎవరబ్బాయివి?" అడిగింది టీచరమ్మ.

"వాడేనమ్మా కోటిగాడు" సగర్వంగా చెప్పాడు బాబా.

"అరె వీడా!" ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది.

"అవును టీచర్! వాడికి పూరంటే ఒళ్లు మంట. ఇక్కడి మనుషులంటే ఒళ్లు మంట ఇక. వాడు పుట్టిన కులం అంటే ఒళ్లు మంట. అంత చిన్న వయస్సులో- అందరిమీదా ఒకేసారి తిరగబడతావంటాడు.

స్కూలుకి ఇంకా దగ్గరకి రాకుండానే పుస్తకాల సంచి అందించి, వెనుతిరిగి పోయిన కోటి, బాబా పిలుపు విని ఆగి పోయాడు. "పిలిచావా బాబా" అంటూ! ఒక్క పరుగున అతన్ని సమీపించాడు. వారిద్దరిమధ్య వింతో ఆప్యాయత వుందని- కోటిగాడి ముఖం చెప్పక చెప్తూంది- ఇందిరకి.

"టీచరమ్మకి నమస్తే చెప్పు కోటా! రోజూ నేను చదువుకుంటానని నువ్వు, అలా పారిపోతావేం?" భుజంమీద చెయ్యి వేస్తూ అన్నాడు బాబా!

సిగ్గుతో కుంచించుకుపోతూ చేతులు జోడించాడు కోటి.

"ఇలా రా!" పిలిచింది ఇందిర. కాస్త దూరంలో ఒదిగి నిలబడ్డాడు కోటి.

"ఏం? అక్కడే ఆగిపోయావు? ఇలా లోపలికి రారా" పిలిచింది.

"వద్దండి! అయ్యకితెలిస్తే కొడతాడు" నూతిలో నుంచి వస్తున్నట్టుగా వుంది వాడి కంఠస్వరం.

"ఏమిటీ! బడిలో అడుగెడితే కొడతాడా- నీ బాబుకి పిచ్చా?"

వింతగా టీచరమ్మ ముఖంలోకి చూశాడు కోటి. వాడి కళ్లు వింత ఆశలో వెలిగిపోతున్నాయి.

"చూడు కోటీ! దేవుడిలా, చదువూ ఒక్కరి స్వంతం కాదు. గాలి-నీరు లాగే- దీనిని ఎంత తీసుకున్నా అవి విస్తరిస్తుంటాయేగాని తగ్గిపోవు. నీకు చదువుకోవాలని వుందా? భయం లేకుండా చెప్పు" అనే వాడి దగ్గరకు వచ్చి భుజం మీద చేయి వేస్తూ అడిగింది.

అవునన్నట్టు తలూపాడు కోటి.

"మరి బడి కెందుకు రావు? నీవయస్సు పిల్లలు కాలం వృధాచెయ్యకూడదు. చదువుకోవాలి. కాలేజీలకు వెళ్ళాలి. డిగ్రీలు పొందాలి. మంచి ఉద్యోగులై నీ వాళ్లకి సేవ చేయాలి."

"టీచర్! అంత పెద్ద మాటలు వాడికేం అర్థమవుతాయి" నవ్వుతూ అడిగాడు బాబా!

"అర్థం అయేలాగా చెప్పాలి బాబా! అర్థం కాకపోతే మళ్లీ మళ్లీ చెప్పాలి. చిన్న పిల్లలు లేతమొక్కల్లాంటి వాళ్ళు. వాళ్ళని ఎలా తీర్చిదిద్దాలో ఆ దారిన వంచాలి. లేక పోతే, తరవాత మనం ఏంచెయ్యలేము"

స్కూలు ఆవరణలో కాస్త కలకలం బయలుదేరిందప్పుడే. పిల్లలు బిల బిల్లాడుతూ వస్తున్నారు. టీచరమ్మ పక్కన కోటిగాడుండడంతో చాలామంది దూరంగా నిలిచిపోయారు.

"లోపలికి వెళ్ళండి మీమీ స్థలాల్లో నిలబడండి" హెచ్చరించింది ఇందిర.

అందరూ నోరు మెదల్చకుండా లోపలికి వెళ్ళారు.

"బాబా! రేపు వన్ను వీణ్ణి ఇంటికి తీసుకువెళ్ళు. వీణ్ణి బాబుని ఒప్పించి వాడిని స్కూల్లో వేసేలా చూస్తాను" అంటూ కోటిగాడి తల నిమిరి లోపలికి నడిచింది.


కోటికి కాళ్ళకి రెక్కలు మొలిచినట్టుంది. ఒక్క పరుగున కరణంగారింటికి పరుగెత్తాడు. వెనకపక్క వాళ్ళమ్మ పని చేసే చోటుకి పరుగెత్తి- "అమ్మావ్! అంటూ తల్లి మెడ గట్టిగా కౌగిలించుకున్నాడు కోటి! వాడి ఆనందానికి కారణం తెలియని సూరాలు "వదలరా! పిచ్చి నన్నాసి! పిచ్చిలా ఈ ఆనందం?"

"నన్ను బళ్ళో వేస్తా అంది టీచరమ్మ! నేనూ అమ్మాయిగారిలాగా చదువుకుంటాను అప్పుడందరు పిల్లలూ బళ్ళో వుండాలంటే! వెట్టవెంటా పుట్టవెంటా తిరక్కూడదన్నారు..."

"ఏమో! నాకేం. ఆ కబుర్లేనా, ఏమైనా పని చేసేదుందా! ఇలా రెండు నీళ్ళ బిందెలు తగలెయ్!" ఉరుములాగా వచ్చింది లోపలింటో నుంచి పిలుపు. వస్తున్న నవ్వు ఆపుకుంటూ రెండు బిందెలందుకుని అమ్మ కంటే ముందు నుండువాలో కెళ్ళి నీరుతోస్తూ "యక్కడేశాసం దమ్మగాడు" అరిచాడు కోటిగాడు.

"అఘోరించావులే. అలా భూడిద్ని కాస్త దూరంగా తోలుకుపో. పెరట్లో తోటకూర మళ్ళు తొక్కి తగలెట్టిందటు." మనిషి కంట పడకుండానే హుకుం వచ్చేసింది. ఏపని భారమనిపించడంలేదు పూటు

(48 వ పేజీ చూడండి)



# హైదరాబాదు నోట్‌బుక్

**"భావాతీత ధ్యానము"**

**ఆంధ్రాంగ్ల మాసపత్రిక :**

ప్రతి మానవునిలోను సమస్త ప్రవర్తనలకు ఆలోచనలకు ఆధారమైన అంతశ్శక్తి ఉంది. ఆ శక్తే సమస్త శక్తియుక్తులకు, జ్ఞానానందాలకు నిలయమయిన ఆత్మధ్యానమయంలో మనస్సు అంతర్ముఖంగా పయనిస్తూ, భావం— ఆలోచన—లోని సూక్ష్మాతి సూక్ష్మ స్థితులను అనుభవిస్తూ చివరకు సమస్త భావాలకు అతీతమయి, ఆత్మానుభూతి చెందుతుంది. ఇదే భావాతీత ధ్యాన పద్ధతి. ఇది సర్వజన సాధనామార్గం. జాతి, కుల, మత వయో భేదాలు, లింగ భేదమూ లేక అందరూ సాధన చేసి, తద్వారా ఆత్మ సంయమం సర్వజ్ఞాత్మక జ్ఞానం పొంది, శారీరక మానసిక ఆధ్యాత్మిక వికాసాలను పొందిన, జీవితం ఆనందమయం చేసుకోవచ్చు. ఈ ధ్యానానికి గంటల కొలది కూర్చోనక్కరలేదు. ఉదయం, సాయంకాలం చెరి 20 నిమిషాలు ధ్యానిస్తే చాలు. అన్యయానందం పొందవచ్చు. ఈ భావాతీత ధ్యానాన్ని ప్రజాసామాన్యంలో ప్రచారం చేయడానికి నగరంలోని మాసాబ్ ట్యాంక్ ప్రాంతంలో ఉన్న మహర్షి మహేష్ యోగి స్థాపిత జ్ఞాన విద్యాలయం హైదరాబాదు శాఖ ఆంధ్ర ఆంగ్ల భాషల మాస పత్రికను "భావాతీత జ్ఞానము" అనే పేర ప్రచురిస్తున్నది. దీని తొలి సంచిక ఆవిష్కరణోత్సవం జనవరి 29వ తేదీ సాయంకాలం శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగింది. జిజ్ఞాసువులతో హాలు నిండిపోయింది. పత్రిక ఉద్దేశం, సంస్థ ఆదర్శాలు వివరించారు సంస్థ ప్రచారకులలో ఒకరైన శ్రీ మోటుకూరు మల్లికార్జునరావు స్వాగతం చెబుతూ. నేటి విద్యా విధానంలో ధ్యానయోగాలు చేర్చవలసిన అవసరం గురించి సూచించారు. పత్రికను విద్యాశాఖా మంత్రి శ్రీ భవనం వెంకటరామరెడ్డి ఆవిష్కరిస్తూ, "ఏ వ్యక్తికైనా తన జీవన వికాసానికి, ఆత్మోన్నతికి ధ్యాన సాధనం అత్యంతావసరం. ప్రభుత్వం ఏర్పాటు చేసే, అధికార విద్యా విషయక సదస్సులలో భావాతీత ధ్యాన శిక్షకులను ఆహ్వానించి, వారి సహకారంతో ఆదర్శ విధానం అమలు సాగడానికి కృషి చేయగలం" అన్నారు. భావాతీత ధ్యాన పత్రిక ప్రజాదరం పొందగలదని ఆశిస్తున్నానని, ఈ ధ్యాన పద్ధతి పసి పిల్లలకు కూడా అర్థమయ్యేట్లు సులభ శైలిలో వుండాలని ఆయన కోరారు. తద్వారా తంత్ర శాస్త్రంలో అపార కృషి చేసిన డాక్టర్ అరిపిరాల విశ్వం భావాతీత ధ్యానం గురించి గంటసేపు ప్రసంగించారు. "ఈనాడు ప్రపంచమంతటా విస్తృత ప్రచారంలో వున్న ఈ భావాతీత ధ్యాన పద్ధతి మహర్షి మహేశ్‌యోగి చేస్తున్న కృషికి దర్పణం. వ్యక్తి తనను తాను దర్శించుకోడానికి, తనలో నిక్షిప్తమైవున్న శక్తిని వినియోగించుకోడానికి, జాగృత చేతనలో తన జీవనాన్ని సాగించడానికి ధ్యానం అవసరం. ఆ స్థితిని చేరుకోడానికి అతీతమైన ఒక స్థితి రావాలి. అదే భావాతీత స్థితి. దాని కోసమే భావాతీత ధ్యానం. మనిషి తనను తాను ఆవిష్కరించుకోడానికి, దర్శించుకోడానికి, అన్నిటికీ అతీతంగా ఆత్మదర్శనం చేసుకోడానికి, సాధనం నిశ్శబ్దం. ఇదే క్రియాశీలతకు మూలం. ఈ నిశ్శబ్ద స్థితి ధ్యానంలో లభ్యమవుతుంది. ధ్యానసాధకుడు నిరంతరం విశ్వప్రేమతో స్పందిస్తూ వుంటాడు. భావాతీత ధ్యానం అంతరంగ మానసిక నిశ్శబ్దం. ఏడువేల ఏళ్లనాటి భైరవ విజ్ఞాన తంత్రం, బుద్ధుడు, నేటి జిడ్డు కృష్ణమూర్తి, మహేశ్‌యోగి చెబుతున్న దంతా ఇదే. ధ్యానం అప్రయత్నమయిన ప్రయత్నం. ప్రయత్నంలో అప్రయత్న స్థితిని పొందడం. విస్మృతిలో స్మృతి. శబ్దం నుంచి నిశ్శబ్దంలోకి పోవడం, దీనినే అనుభవం చేసుకోవాలి. ఇదే కృష్ణుడు చెప్పిన విశ్వరూపం. ఇదే తమసోమా జ్యోతిర్గమయ శ్రుతి వాక్యం. స్పందన శాస్త్రం మనకు కొత్తది కాదు. తంత్ర శాస్త్రం దీనిని వివరించింది." అని అన్నారు డాక్టర్ విశ్వం. సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. పురుషోత్తమనాయుడు [ఐ. ఏ. ఎస్.] తన ప్రసంగంలో ఆచరణసాధన అవసరమన్నారు. భావాతీత ధ్యాన శిక్షకులు శ్రీ నిత్యవు హెగ్డె భావాతీత జ్ఞానం గురించి, తమ సంస్థ కార్యక్రమాలను గురించి వివరించారు. 155 దేశాలలో 2500 ధ్యాన శిక్షణ కేంద్రాలు ఉన్నాయని 2500 మంది ధ్యాన శిక్షకులు ఉన్నారని ప్రజలు ఈ ధ్యానం అభ్యసించి, దివ్య జీవితం గడప వలసిందని శ్రీ నాగిరెడ్డి ప్రజలను కోరారు. శ్రీ మల్లెల వందన సమర్పణ చేశారు.


**సాహిత్య అకాడెమీ నూతన కార్యదర్శి :**

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమికి జనవరితో 21 సంవత్సరాలు నిండాయి. వార్షికోత్సవం జనవరి 28వ తేదీ సారస్వత పరిషత్తు హాలులో వైభవోపేతంగా జరిగింది. 28 ఉదయం సమావేశంలో అకాడెమీ నూతన సర్వసభ్య సమావేశం జరిగింది. డాక్టర్ గోపాలరెడ్డి పోటీ లేకుండా అధ్యక్షులుగా ఎన్నికయినట్లు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ రామప్ప ప్రకటించారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు వర్కింగ్ ఉపాధ్యక్షుడుగాను, డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ పేర్వాల జగన్నాథశర్మ సంయుక్త కార్యదర్శిగాను నియమితులయ్యారు.

**ఉపశ్రుతి :**

"ఉపశ్రుతి, ఉపశ్రుతి అని వారం వారం వ్రాస్తున్నారే. ఉపశ్రుతి అంటే ఏమిటిసార్ ?" అని అడిగింది నా విద్యార్థిని. "అయినా నెందుకు బాధపెడుతావు తల్లీ, వ్యాసుడు ఉపశ్రుతి రాత్రి దేవత అని, మనసులోని చీకట్లో ఉండే భావాలను స్ఫురింపచేస్తుందని ఉద్యోగ పర్వంలో వ్రాశాడు. తెలుసుకో చదివి" అన్నారొక విద్వాంసులు.


— తిరుమల రామచంద్ర



( గత సంచిక తరువాయి )


నిద్రపోవుచున్న దానిని అబలను అనువ్రతను అగ్నిసాక్షిగ వివాహమైన భార్యను అరణ్యమున ఒంటరిగ విడచి నలమహారాజువలె నిర్దయగ వెళ్ళినవారు లేరు........ దేవతల తృణీకరించి తన్నే వరించిన సాధ్విని.. అందున పుత్రవతిని నిష్కారణముగ విడచి పోవుటకు నేను చేసిన పాపమేమో!..... నా ప్రాణ సమానమైన దాన్నని నన్నెన్నడూ విడువనని పల్కిన పలుకు లేమాయెనో!..
2-113 327
దురదృష్ట వశమున కలిచే ఆవహింపబడి కష్టముల పాలైతిని మదీయ తపోబలమున నేను దుఃఖదావానలమునూ కలి నన్నిప్పుడు వదిలిపోయెను..... అది యట్లుండనిమ్ము. నిన్ను మనసారా ప్రేమించిన వాడను సత్యవ్రతుడను నన్ను మది దలంపక అన్యులను అపేక్షించి పునఃస్వయంవరము ప్రకటించుట కులస్త్రీ ధర్మమా?.... ధరణీపతులందరికి ఆహ్వానంబులు పంపినందునే కదా ఋతుపర్ణుడూ వాని వెంట నేనూ వచ్చుట తటస్థించినది.....
క్షమించండి. మిమ్ములను వెదక బంపిన విప్రులలో పర్ణాదుండను విప్రుడు నే చెప్పి పంపిన మాటలు ఋతుపర్ణుని సభలో పలుకగా మీరు వానికి సమాధానము చెప్పితిరట - దాని వలన మీరే నని అనుమానించి, మా పురోహితులు సుదేవుని ద్వారా ఋతుపర్ణుని నమ్మించి ద్వితీయ స్వయంవర నెపమున ఇక్కడకు రావించితిమి ఒక్కరోజులో నూరామడ దూరము నలమహారాజు తప్ప ఇరులెవ్వరు రథము నడుపలేరు... ఇన్నియు మిమ్ము తెలిసికొనుటకే గాని ఇందు నా పాప చింత లేశమంతయు లేదు
నాలో పాప చింత యున్న మీ పాదములు అంటిన వెంటనే దగ్ధము గాకుందునా? సూర్య చంద్రాదులు, పంచ భూతములు, విప్రులు నన్ను బ్రతుకనిత్తురా?
2-114 328
నలమహారాజా! దమయంతి మహాపతివ్రత. ఈమె నిర్దోషి.. ఈ మూడు సంవత్సరములూ సూర్య చంద్రులు, నేను ఈమెను కంటికి రెప్పవలె కాపాడితిమి ఈమెను స్వీకరింపుము
ఎల్లరు ఆశ్చర్యపడునట్లు వాయుదేవుడు దమయంతి పాతివ్రత్యమును నలుని సత్య వ్రతమును కొనియాడెను.. ..
నాగకుమారా! కర్కోటకా! నా నిజ రూపము నాకు ప్రసాదింపుము
2-115 329
బాహుకుడు నాగవస్త్రమును భుజముపై వేసికొని నాగకుమారుని తలచినంతనే........
!
ఆ! నా పతికి నిజరూపము! నలమహారాజు! ఆహా!.
దేవీ! దుఃఖింపకుము కఠినుడైన కలి ప్రభావమున ఇంత జరిగినది ఇంక మనకు ఎడబాటు లేదు ఊరడిల్లుము
నాథా! ఈ మూడు సంవత్సరములు నే పొందిన పరితాపమునకు మితి లేదు.. ఈ శుభ ఘడియ ఎప్పుడా యని ఎదురు చూచితిని.
[ఇంకా వుంది]

# జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

*(గత సంచిక తరువాయి)*

"భూషణంగారూ! ఈ కూరగాయల ఫారమ్ మీరు చూసుకుంటారుకదా మరి సుకుమార్‌కి ఓ పని కల్పించాలనుకుంటున్నాను బి ఏ పాసయిన సుకుమార్ వూరకే కూర్చునే బదులు స్వయంగా ఓ చిన్న పరిశ్రమ పెట్టుకుని ఏ ఉద్యోగాన్నీ ఆశించకుండా తన కాళ్ళమీద తను నిలబడడానికి వీలు కల్గిద్దామనివుంది ఈరోజుల్లో ఇట్లాంటి పరిశ్రమలకు చాలా బ్యాంకులు ఋణాలిస్తున్నాయి ఎలక్ట్రిసిటీవారు త్వరగా, అనుకూలమైన రేట్లలో విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నారు అందుచేత నేను ఈ కుడివైపునున్న స్థలంలో ఓ ఫౌండ్రీని నెలకొల్పదల్చేను

విశాఖపట్నంలోని హిందుస్తాన్ స్టీల్సువారి సేల్సు యార్డు నుండి ఇనుపదుక్కల్ని తెప్పించి ఇక్కడ వాడుదాం వాటిని కరిగించి కావల్సిన పోతల్ని పోసుకోవచ్చు ఇప్పుడు మార్కెట్టులో ఇనుప పొయ్యిలకు గిరాకీ వుంది అలాగే టెలిగ్రాఫ్ డిపార్టుమెంటువారు వారి లైను వర్కుకి పోత ఇనుపసామాన్లు కొన్నిటిని కొంటున్నారు ఇవిగాక ఇండ్లకు పనికివచ్చే కిటికీలు, గేటులు, ఇతరత్రా ఏమైనా ఐరన్ ఫాబ్రికేషన్సు చెయ్యొచ్చు ఒక సంవత్సరం తిరిగేసరికి ఖర్చులుపోను పాతికవేలు నికరలాభం వుంటుంది

ఈ ఫౌండ్రీని నెలకొల్పడానికి, ఆ పనిలో శిక్షణ ఇవ్వడానికి నాకు తెల్సిన అసామీ మాధవరావనే అతను విజయవాడ నుండి వచ్చేడు అతడు అన్నిపనులు చూసుకుంటాడు ఈ ఫౌండ్రీ మీద పూర్తి యాజమాన్యం మన సుకుమార్ కిద్దాం చదువుకున్నవాడు, తెలివైనవాడు ఒక సంవత్సరం తిరిగేసరికి తనే స్వయంగా అన్నీ నడుపుకోగలడు ఇందులో నష్టమన్నదుండదు — ఏమంటారు భూషణంగారూ ?"

అందరూ విస్మయంతో వినోద్ వివరించిన పథకాన్ని విన్నారు. భూషణంకు ఏమీ తోచడంలేదు

"బాబూ! వీటన్నిటికి చాలా డబ్బు కావల్సి వస్తుంది — ఎక్కడనుండి తేవడం ?"

"భూషణంగారూ — మీరు మళ్ళీ కథను మొదటికి తెస్తున్నారు తోట స్థలమంతా మీరు నాకిచ్చేరు దానిలో మదుపుపెట్టి చిన్న చిన్న పరిశ్రమల్ని పెట్టడం నావంతు వచ్చే లాభంలో సగం మీది, సగం నాది మూలధనాన్ని కొంత బ్యాంకుల్లోను, కొంత నాదగ్గరది తీసుకుందాం ఫలితం చూసుకుందాం నేను పక్కా వ్యాపారస్తుణ్ని లాభాలమీద దృష్టి వుంచుకునే ఏ పనైనా చేస్తాను ఇందులో నా స్వార్థం ఎంతైనా వుంది"

"ఏమో — ఏం వ్యాపారస్తుడివోగాని చాల డబ్బు వ్యయపరుస్తున్నావు చిన్నవాడివి — ఏం నష్టపోతావో అన్న భయంతప్ప మాకేమీ మరో సందేహంలేదు," అని భూషణం తన అభిప్రాయాన్ని వెల్లడించేడు

"నాయనా! నువ్వేమీ వ్యాపారస్తుడివికావు వ్యాపారస్తుడు ఈవిధంగా దానధర్మాలు చేయడు నువ్వు మమ్మల్ని మభ్యపెడుతున్నావు నీ స్వార్థం పేరు చెప్పి ఒకటిమాత్రం నిజం — బాబూ! నీకు తప్పక లాభం వస్తుంది అదేమిటో తెలుసా? మా దీవెనలు! ఆ భగవంతుడిచ్చే పుణ్యం, సత్ఫలితం నీకు తప్పక లభిస్తాయి నిన్ను పొందిన మేము చాల అదృష్టవంతులం"

నిజాన్ని విశాలాక్షి గ్రహించిందని, విస్మయంతో ఆమెవైపు చూసేడు అందరివైపు మెల్లమెల్లగా చూసేడు అందరి ముఖాల్లో చిన్న సందేహం స్ఫురించనారంభించింది ముఖ్యంగా లావణ్య చూపులో అదేదో అనిర్వచనీయమైన భావన! వినోద్ నవ్వేసేడు

"అమ్మా! మీకు నామీదుండే అనురాగంచేత అలా అనేస్తున్నారుగాని, నేను నిజంగా వ్యాపారస్తుణ్నే — లేకపోతే నాకీ వ్యాపారాల గొడవలన్నీ ఎలా తెలుస్తాయి చెప్పండి డబ్బుకేముంది, పెట్టిన మదుపుకు రెండింతలు రాబట్తాగా. మీరందరూ ఉత్సాహంగా నాకు సలహాలిస్తుండండి నాతో సహకరించండి —

---

***జరిగిన కథ - 5.*** బ్రతికి చెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది. వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తుంటాడు వినోదమూర్తి

---

అప్పుడు చూద్దురుగాని ఇదంతా నందనవనం చేసేస్తాను బంగారం పండిస్తాను మరో అయిదు సంవత్సరాలకు ఈ వూరిలోని వర్తకులంతా అసూయతో ఏడ్చేటట్లు చేసేస్తాను"

ఉరకలువేస్తున్న వినోద్ ఉత్సాహాన్ని చూడగానే అందరికీ ఎంతో ఆత్మస్థయిర్యం కల్గింది ఎటువంటి సందేహంలేకుండాపోయింది ఆఖరికి లావణ్య చూపులో కూడా కాస్త అనురాగం తొంగిచూడనారంభించింది

"భూషణంగారూ — ఇక వివరాలు వినండి సుకుమార్ ముఖ్యంగా నువ్వు తెల్సుకో గేటుకి ఇంటికి మధ్యన ఓ ఇరవై అడుగుల స్థలం రోడ్డు క్రింద వదిలేద్దాం రోడ్డుకు ఎడమవైపున కూరమొక్కల్ని వేసేం ఇప్పుడు, రోడ్డుకు కుడివైపు స్థలంలో ఫౌండ్రీ పెడ్దాం ఈ స్థలాన్ని ఆరు ఆవరణలుగా చేయాలి మొదటి ఆవరణలో ఇనపదుక్కల్ని, ముడిఇనుమును ఉంచుదాం రెండో ఆవరణలో ఓ ఎలక్ట్రిక్ ఫర్నేస్ పెడ్దాను. దానివల్ల బొగ్గు ధూళి, పొగ వుండవు ఈ దుక్కఇనుమును పొయ్యిపైన కరిగించి, మనకు కావల్సిన మరే లోహాల్నైనా కలుపుకోవచ్చు లేకపోతే అలాగే వాడుకోవచ్చు ఆ కరిగించిన లోహాన్ని ఇదిగో ఈ మూడో ఆవరణలో వివిధమైన అచ్చుల్లో పొయ్యొచ్చు నాలుగో ఆవరణ వర్కుషాపు అక్కడ ఓ రెండు వెల్‌మెషీన్సు వుంచుదాము ఈ పోతల్ని సక్రమంగా చెయ్యడానికి, ఇంకేమైనా పురమాయించిన పనుల్ని చెయ్యడానికి ఈ మెషిన్లు పనికివస్తాయి ఇవి ఇనుమును కోస్తాయి, వంచుతాయి, కన్నాలను పెడ్తాయి, చెక్కుతాయి, మెరుగుపెడ్తాయి

అయిదవ ఆవరణలో తయారైన వస్తువుల్ని క్రమపద్ధతిలో పేర్చివుంచడానికి వాడుదాం అక్కడ స్టోరుకీపరు కూర్చుంటాడు ఆరవ ఆవరణలో వెనుకవైపు వర్కుషాపుకు, ఫౌండ్రీకి కావల్సిన పరికరాలు, పనిముట్లు వుంటాయి ముందు భాగంలో ఆఫీసు, అందులో మేనేజర్‌గా సుకుమార్ వుంటాడు వచ్చిన ఆర్డర్ల మేరకు సామాన్లు తయారుచేయించి సరఫరాచేసి బిల్లులను వ్రాయించి పంపుతాడు ఈ ఫౌండ్రీ అంతటినీ ఇటిక గోడలతో పైన ఏస్బెస్టాస్ రేకులతో నిర్మిస్తారు ఎలాగుంది మన ప్లాను ?" అన్నాడు

"బాబూ! నీ ప్లాను చాలాబాగుంది ఎంత డబ్బవుతుందో, ఏమో! అడుగుతే చెప్పవు అదేమంటే నేను వ్యాపారస్థుణ్ని, లాభాలు చూసుకునే ఈ వ్యాపారంలోకి దిగుతున్నాను

అనేస్తావు నాకంతా అయోమయంగా వుంది' అన్నాడు భూషణం

వినోద్ అందంగా నవ్వేసి కాగితాలను తీసుకుని మేడమీద తన గదికి వెళ్ళిపోయేడు

ఆ మరునాడు బజారునుండి ఓ ఎలక్ట్రిక్ పంపుసెట్టును కొనితెచ్చేడు వినోద్ దాన్ని నూతి దగ్గర అమర్చి దాని సహాయంతో నీటిని తోడించి పాదులకు పోయించడం చేసేడు దగ్గర వుండి అన్ని పాదులనూ చూసేడు ఆ క్రిందటిరోజునే అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్‌తో అన్నివిషయాలు సమగ్రంగా మాట్లాడి, అతడిచ్చిన సలహాలను తన నోటుపుస్తకంలో రాసుకున్నాడు ఆ ప్రకారంగా రామయ్యను పంపి బజారునుంచి కొన్ని ఎరువులను తెప్పించేడు వాటిని ప్రథమంగా రెండెకరాల పాదులలో ఒక బస్తాడు మాత్రమే జల్లించేడు భీమయ్యకు, వెంకడికి కూరగాయన్ని కాపించడంలో తగు అనుభవం, తెలివితేటలున్నాయి వారి సలహాలు చాలా ఉపకరించేవి భూషణంకు కొత్త ఉత్సాహం కల్గింది మొక్కలు ఎదగడంతోపాటు తనకూ కొత్త ఆశలు చిగురించనారంభించేయి

బజారు పనులన్నీ రామయ్య చాకచక్యంతో చేసుకుపోయేవాడు నెల్లాళ్ళయ్యేసరికి అతడి నిజాయితీమీద వినోద్‌కి గురి ఏర్పడింది భీమయ్య, వెంకడు ఒళ్ళు దాచుకోకుండా, నమ్మకంగా ఉత్సాహంగా ఆ తోట పనంతా చేసేవారు పాదులన్నీ చక్కగా ఏపుగా ఎదిగేయి ఆ ప్రదేశమంతా పచ్చగా ఎంతో అందంగా వుంది చూసేవారి మనస్సు ఆహ్లాదంతో నిండిపోతుంది

ఇంట్లో తినడానికి సరకులన్నీ వున్నాయి పనిమనిషి రాజమ్మ అన్నిపనులూ చాకచక్యంగా చేసుకపోతున్నది రాజమ్మ రెండుపూటలా ఇల్లంతా వూడ్చి శుభ్రంచేయడం, ప్రక్కలన్నీ సరిగ్గా దులిపి సరిచేయడం ప్రొద్దున్న స్నానాలకు పెరట్లో కర్రలు ముట్టించి వేడిగా నీళ్ళు కాగపెట్టడం గిన్నెలు, కంచాలు తోమి, కడిగి శుభ్రంచేయడం స్నానాలయేక బాత్‌రూములోని బట్టలన్నీ తడిపి, గుంజి ఆరవేయడం అమ్మగారు చెప్పిన ఏవైనా చిల్లరపనులు చేయడం చేస్తుండేది చాలా ఓర్మి గల మనిషి రాజమ్మ వచ్చిన తరువాత విశాలాక్షికి, లావణ్యకు బాగా శ్రమ తగ్గింది

గోపీ, వనజ స్కూలుకు పోతున్నారు ఉత్సాహంగ అందరూ మంచిబట్టలు కట్టుకోగల్గుతున్నారు ఇప్పుడు మెల్లగా తలెత్తుకుని గౌరవంగా బ్రతుకగల్గుతున్నారు ఈ నవజీవనానికి కారకుడైన వినోదమూర్తికి వాళ్ళు మనస్సులో ఎన్నో కృతజ్ఞతాపూర్వక అభివందనాల్ని సమర్పించుకున్నారు

ఫౌండ్రీ పని మొదలై మాధవరావు పర్యవేక్షణలో చకచక సాగిపోతూంది సుకుమార్ బద్ధకించకుండ మాధవరావు వెంట వుండి ప్రతి అంశాన్నీ గమనిస్తున్నాడు. అవసరమైనప్పుడు మాధవరావుకు చేదోడువాదోడుగా వున్నాడు తోట మధ్యగా ఇరవై అడుగుల వెడల్పున ఇంటి గుమ్మం మొదలుకుని, గేటు వరకు తిన్నగా రోడ్డు, రాళ్ళపైన ఎర్రటి కంకరతో, ముచ్చటగా వేయడమైంది. ఆ రోడ్డుపైనే సామాన్లు తీసుకుని లారీలు వస్తున్నాయి

వినోద్ ఎప్పుడూ ఏవో పథకాలను వేస్తూ చాలా విషయాలను స్వయంగా చూసుకుంటూ, మోటారుసైకిలుపై ఎక్కడెక్కడికో తిరిగి వచ్చేవాడు లావణ్యకు పెద్దగా పని లేకపోయినా, తీరుబాటు లేనంత సందడిగా రోజులు సాగిపోతున్నాయి

ఆనందనిలయంలోని సంఘటనలు మెల్లగా వూరులోకి ప్రాకేయి ఊరిలోని కొందరు వ్యక్తులు మళ్ళీ రాజభూషణం తలెత్తి ఏదో వ్యాపారంచేయ మొదలెట్టాడని తెలియగానే కుతూహలంతో ఆ ముళ్ళకంచె చుట్టూ తిరగనారంభించేరు ఆ పెద్ద ఇనుప గేటు ఎప్పుడూ మూసివుంటుంది, కాని కంచెలోనుంచి పచ్చని కూరగాయల పాదులు ఒకవైపు, వేరొకవైపు పెద్ద పెద్ద షెడ్డులు లేస్తుండడం చూడగానే ఆశ్చర్యపోయేరు

ఊర్లో కిరాణాకొట్టు సర్సయ్య, పాలవాడు రంగయ్య ఓ ప్రచారం లేవదీసారు– "హైద్రాబాదు నుండి భూషణంగారి అక్కకొడుకు వచ్చేడు అతడు ఓ పెద్ద ఇంజనీరుట అతని సహాయంతో భూషణంగారు ఓ పెద్ద ఫ్యాక్టరీనా కడుతున్నారు తోటలో కొత్త పద్ధతిలో వ్యవసాయం చేయిస్తున్నారు"

"భూషణంగార్కి అక్కగారెవ్వరూ లేరే – అందులో హైద్రాబాదులో ఎవరున్నారు చెప్మా" – బంగారురాజుగారు ఆలోచనలో పడ్డారు

"అదేంటిబాబు అలా అనేస్తున్నారు ఆమెగారు వేలువిడిచిన అక్కగారు కావచ్చు రామయ్య మొన్నను మా కొట్టుకొచ్చినప్పుడు అడుగుతే చెప్పేడు ఆ బాబు పేరు వినోదమూర్తి వాళ్ళకు హైద్రాబాదులో పెద్ద వ్యాపారముందట



భూషణంగారి అక్కగారు పంపిస్తే యిక్కడ వ్యవహారాలు చూడడానికి వచ్చేరట ''

''అలాగా – అయితే భూషణం అదృష్టవంతుడు ''

మెల్లగా బజారులో ఈ వార్త ప్రాకిపోయింది దాంతోపాటే భూషణంగారి పరువుప్రతిష్టలు పెరగజొచ్చేయి అప్పుడప్పుడు వినోద్ ఏదో పని మీద ఏ షాపుకైనా వెళ్తే అతడ్ని అడుగుతే –

''మాది హైద్రాబాదండి ఇంజనీరింగు వస్తువుల వ్యాపారం చేస్తున్నాను అక్కడ భూషణంగారు మా మేనమామ,'' అని క్లుప్తంగా చెప్పేసి మరింకే ప్రశ్నలకు తావివ్వకుండా చిరునవ్వుతో తప్పుకునేవాడు

భూషణం ఎప్పుడైనా బజారుకు వస్తే –

''భూషణంగారూ! మీ మేనల్లుడు వినోద్‌బాబు ఇందాకనే మా కొట్టుకొచ్చి నాలుగు టర్కీ టవల్సు కొనుక్కుని వెళ్ళేరండి మీ మేనల్లుడు ఇంతకుముందెప్పుడూ ఈ వూరు వచ్చినట్టులేదే,'' అని బట్టంకొట్టు కనకయ్య అడుగుతే,

''మా మేనల్లుడు హైద్రాబాదులో వ్యాపారం చేస్తున్నాడు ఇన్నాళ్ళు తీరికలేక రాలేదు,'' అని చెప్పి తొందరగా పని గించుకుని భూషణం బయటకు వచ్చేసేవాడు

ఓనాడు ఓ చిన్న సంఘటన జరిగింది దానితో వాళ్ళందరి మనస్సులలో చక్కని అనురాగపూరిత పరివర్తన కల్గింది

భూషణం కుటుంబం మళ్ళీ గౌరవంగా సంచరిస్తుంటే, పాత స్నేహితులకు వీళ్ళు జ్ఞాపకానికి వచ్చేరు ఇప్పుడు భూషణం కుటుంబ సభ్యులను కలుస్తే తమ పరువుపోదని ధైర్యం కలిగి కొందరు వీళ్ళింటికి రాకపోకలు మొదలెట్టేరు ఓనాడు లావణ్య స్నేహితులు ఓ అయిదుగురు కలిసి సాయంత్రం ఆనందనిలయంకు వచ్చేరు లావణ్య

# జీవిత మాధుర్యం

వాళ్ళను చూచి ఆశ్చర్యపోయింది చాలాకాలం తరువాత స్నేహితుల ముఖాలు చూసినందుకు ఆనందంగానే వుంది, ఒకవైపు ఇన్నాళ్ళా వాళ్ళు తనని దూరంచేసినందుకు కక్షగా వున్నా

వాళ్ళ కోరికపై తోటంతా చూపించింది లావణ్య తనకు తెల్సినంతమట్టుకు ఆ ఫౌంట్రీ గురించి చెప్పింది తరువాత తిరిగొచ్చి హాలులో స్నేహితులను కూర్చోపెట్టి, తల్లి విశాలాక్షికి టీ పెట్టమని చెప్పి తను వచ్చి వాళ్ళతో మాట్లాడుతూ కూర్చుంది తండ్రి భూషణం ఆ ప్రక్కగదిలో ఏదో పని చేసుకుంటున్నాడు అందులో ఒక స్నేహితురాలు రమ అడిగింది –

''లావణ్యా! మేము తోటలోంచి వస్తున్నప్పుడు ఆ షెడ్డుల దగ్గర విలాసంగా సిగిరెట్టు కాలుస్తూ నిల్చున్నతనెవరే – సినీమా యాక్టరులాగున్నాడు ?''

''అవునే లావణ్యా ఆ ఒడ్డు, పొడవు, ఆ అందమైన చూపు చూడగానే మన హీరో కృష్ణంరాజే జ్ఞాపకానికి వచ్చేడు – అతనెవరే ?'' అడిగింది గిరిజ

లావణ్య సిగ్గపడిపోయింది అప్పుడే టీపాట్‌తో వచ్చిన విశాలాక్షి కూతురు యిబ్బంది కనిపెట్టి – ''మా బంధువే,'' అని సర్దిచెప్పింది

అందరూ టీ తీసుకుంటున్నారు ఇంతలో భూషణం గదిలోంచి వచ్చి ఆ అమ్మాయిల్ని చూసి –

''ఏం కమలా! మీ నాన్నగారు కులాసాయేనా? చాలాకాలం తరువాత మళ్ళీ వచ్చేరు ? మమ్మల్ని మరచిపోలేదుకదా!'' కాస్త నిష్ఠూరంగానే పలకరించేడు అమ్మాయిలు కాస్త సిగ్గుపడ్డారు

''మరచిపోలేదండీ – తీరికలేక రాలేకపోయేము లావణ్య కూడ బయటకు రాలేదు మా నాన్నగారు ప్రస్తుతం బాగానేవున్నారు గత నెలే రాయవెల్లూరు హాస్పిటల్ నుండి వచ్చేరండి,'' కమల జవాబిచ్చింది

గిరిజకు ఈ అంతరాయం బాగులేదు రమకు కల్గిన సందేహం, ఇంకా పూర్తిగా నివృత్తికాలేదు విశాలాక్షిని నిలదీసి అడిగింది – ''బంధువంటే ఎలాంటి బంధువండి ?'' విశాలాక్షి, భూషణం ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు

''నేను చెప్తాను,'' అని అప్పుడే ఇంట్లోకి వచ్చిన వినోద్ జవాబిచ్చేడు

''మా అమ్మగారి తల్లిగారు, భూషణంగారి తల్లిగారు అక్కచెల్లెళ్ళు – అంటే భూషణంగారు మా అమ్మగారికి వేలువిడిచిన అన్న – అంటే భూషణంగారు నాకు మేనమామ, విశాలాక్షిగారు నాకు మేనత్త, లావణ్య నాకు మరదలు నాది హైద్రాబాదు నేనోక పక్కా వ్యాపారస్తుణ్ని అత్తయ్యా నాకో కప్పు టీ కావాలి ''

''తీసుకో బాబూ – ఇదిగో,'' అని మరో కప్పులో టీ పోసి అందించింది

ఆ కప్పు టీని అందుకుని ''గుడ్ ఈవినింగ్,'' అని ఆ అమ్మాయిలకు తన అందమైన చిరునవ్వులను పంచిపెట్టి మేడమీదకు వెళ్ళిపోయేడు

భూషణంగారు హాయిగా నిట్టూర్చి వీధిలోకి పోయేరు విశాలాక్షి కాస్సేపు ఆ అమ్మాయిల క్షేమ సమాచారాల్ని కనుక్కుని మనస్సులో సంతోషం పొంగుతుంటే పనుందని వంటింట్లోకి వెళ్ళిపోయింది ఆమె వెళ్ళిపోయేక –

''లావణ్యా! అదృష్టవంతురాలివే,'' అంది గిరిజ

లావణ్య ఆశ్చర్యపోయి – ''ఎందుకని ?'' అని ప్రశ్నించింది


''ఎందుకేమిటి పిచ్చీ! అంత అందమైన, దొరలాగున్న, ముఖ్యంగా సినిమా హీరోలాగున్న బావ ఉన్నందుకు అదృష్టం కాకపోతే మరేమిటి?''

లావణ్య హృదయం ఏదో అనిర్వచనీయమైన ఆనందంతో స్పందిస్తుంటే అందంగా నవ్వేసి ఊరుకుంది కొంతసేపు స్నేహితులు సరదాగా మాట్లాడి వెళ్ళిపోయేరు

ఆ రాత్రి భోజనాల దగ్గర వినోద్ విశాలాక్షిని –

''ఏమండి – కాస్త మంచినీళ్ళు పొయ్యండి,'' అని అడిగేడు

''బాబూ! మనం బంధువులం అన్నది మరచిపోకు నువ్వు మా బంధువులందరికన్నా ఆప్తుడివి వచ్చిన మరునాడే ఆయన్ని మేనమామ అన్నావు ఈనాడు నన్ను మేనత్తగా అమ్మాయి స్నేహితులకు చెప్పేవు మనం రక్తసంబంధీకులకుమల్లే పలకరించుకోడం నాకు ఆనందంగా ఉంటుంది అందుకే నువ్వు నా కోరికను మన్నించి నన్ను అత్తయ్యా అనే పిలువు ఆ సంభోదనే నాకు సహజంగా ధ్వనిస్తుంది బాబూ! అలాగే పిలుస్తావు కదూ ?'' ఆమె ఎంతో వాత్సల్యంతో వేడుకుంది



# బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్

# 3 తరాల వారికి అదే కమ్మని రుచి



గ్రీన్ లేబిల్ అనేక సం॥ల గా బామ్మగారు దాన్ని ఉపయోగిస్తున్న విధం



గ్రీన్ లేబిల్ : అమ్మ దాన్ని ఉపయోగిస్తున్న విధం



అదే గ్రీన్ లేబిల్ : మీరు మెచ్చుకొనే విధం మరియు మీరు ఉపయోగించే విధం

మూడు తరాల వారికి అభిమాని కావడంలో ఆశ్చర్య పడనవసరం లేదు. మరియు ఈ రోజు అందుకే అధికంగా అమ్ముడవుతుంది




**ఎల్లప్పుడూ శ్రేష్ఠమైనది, స్ట్రాంగైనది**

OBM-5709 A/1 TEL

## జీవిత మాధుర్యం

వినోద్ అప్రయత్నంగా లావణ్యవైపు చూచేడు లావణ్య సిగ్గుతో తల దించుకుంది

"సరే అత్తయ్య — మీరు నాకు నిజంగా మేనత్తే భూషణంగారూ! ఆమెకు నామీదున్న అభిమానం చూస్తున్నారా — నేను నిజంగా అదృష్టవంతుణ్ణి"

భూషణమ్మా ప్రేమగా వినోదమూర్తిని చూసేడు —

"బాబూ! నాదో చిన్న కోరిక మంచికో, దేనికో భగవంతుడు నీచేత ఆనాడు సర్వయ్య, రంగయ్య ముందర నన్ను మామయ్యా అని పిలిపించేడు నీకు మామీదున్న ప్రేమానురాగాలు చూస్తుంటే నిజంగా నువ్వు నా అక్క కొడుకు వనిపిస్తున్నావు నువ్వు నా రక్తబంధువువనే నాకు తట్తోంది పైగా ఈ ఊరిలో అందరు నాతో 'మీ మేనల్లుడు' అనే నీ గురించి ప్రస్తావిస్తుంటారు అందుకే నా మనస్సుకు నిజంగా నువ్వు నా మేనల్లుడివే అనిపిస్తోంది దయచేసి నువ్వు నన్ను ఆనాటి పిలుపుతో మామయ్యా అని పిలుస్తే నాకు చాల సంతోషంగా వుంటుంది అప్పుడే నువ్వు మాకు చేస్తున్న ఈ మేలును, ఈ సహాయాన్ని భరించగలం లేకుంటే మాకు నీ ఈ ఉపకారాన్ని పొందే హక్కు ఏముంటుంది చెప్పు నువ్వే మాకు చాల ఆప్తుడివి నా మనస్సులో నీయందు అదే భావన ఉంది" అన్నాడు

వినోద్ వాళ్ళ ప్రేమానురాగాలకు చలించి పోయేడు వినోద్ తొలుత వాళ్ళింట్లో కాలు పెట్టినప్పుడు వాళ్ళ దుస్థితి తెల్సుకున్నాక వాళ్ళ కుటుంబాన్ని ఉద్ధరించడం ఓ ఎడ్వెంచరుగా తీసుకున్నాడు కాని క్రమేపి తను అనుకోకుండానే వాళ్ళ ప్రేమబంధాల్లో చిక్కుకున్నాడు

వినోద్ మనస్సులో ఆ క్షణంనుంచీ వాళ్ళయందు బంధుప్రేమ జనించింది తన రక్తసంబంధీకులను ఆదుకునే నిమిత్తం తను పడుతున్న శ్రమని అప్పటినుండి వినోద్ భావించడం మొదలెట్టేడు ఆనాటినుండి వినోదమూర్తి దృక్పథంలోకూడ మార్పు వచ్చింది ఆ కుటుంబాన్ని ఆదుకోడం తన కర్తవ్యంగా తీసుకున్నాడు

"నాకూ చాలా సంతోషంగానే ఉంది మామయ్యా ఈ ఆనందంలో ఆకలి ఎక్కువై పోయింది మరికాస్త ఎక్కువే తినాలి ఏదీ అత్తయ్యా ఆ కూరగిన్నె ఇటు అందించు"

అందరూ హాయిగా నవ్వుకున్నారు

ఆ రాత్రి చాలసేపటివరకు లావణ్యకు నిద్ర పట్టలేదు ఏవేవో ఆలోచనలతో సతమతమయ్యింది వినోదమూర్తి ఆమెను చాలా ఆకర్షిస్తున్నాడు — కాని అంతరాంతరాల్లో లావణ్యకు చిన్న సందేహం — "వినోద్‌ని విశ్వసించవచ్చా ?" అన్నది యింకా అలాగే ఉంది

*8*

"రామయ్యా — ఎక్కడికి పోతున్నావు ?" అడిగాడు వినోద్

"బజారుకు బాబూ లావణ్య అమ్మగారు

గులాబిపూలను తెమ్మన్నారు అమ్మాయిగారికి గులాబిపూలంటే చెడ్డ ఇష్టం బాబూ అప్పుడయితే దండలు తెప్పించుకునేవారు ఇప్పుడయితే నాలుగు పువ్వులు తెస్తే సంతోషపడి పోతున్నారు '' చెప్పాడు రామయ్య

''అలాగా ! సరే — ఆ వెళ్ళేటప్పుడు నాకు గోల్డుఫ్లాకు సిగిరెట్లు ఓ అయిదు పాకెట్లు తీసుకునిరా,'' అని వినోద్ ఓ పదిరూపాయల నోటిచ్చి రామయ్యను పంపేడు

ఇంతలో స్కూలు నుంచి వస్తున్న వనజ తోటలో ఎదురైంది

''వనజా ! నీకు పువ్వులంటే ఇష్టమేనా?'' అడిగాడు వినోద్

''అవునండి—నాకు మల్లెలు, చామంతులంటే చాల ఇష్టం '' అన్నది

''మరి మీ అక్కకో ?''

''అక్కకి ఎప్పుడూ గులాబిపూవులమీదేపిచ్చి ''

అంతే, వినోద్ బుర్రలో ఏదో ఆలోచన మెదిలింది

మరునాడు ప్రొద్దున్న భీమయ్య, వెంకడిని పిలిచేడు

''భీమయ్యా — ఈ ఇంటికి ఇరువైపుల పెరటివైపున వున్న స్థలంలో కొన్ని పూల మొక్కల్ని, పండ్ల చెట్లను వేయాలను

---

# జీవిత మాధుర్యం

కుంటున్నాను మాధవరావుకు చెప్తాను మీకు కావల్సినంతమంది మనుష్యులను ఇస్తాడు సహాయం చేసేందుకు ఈ పిచ్చిమొక్కల్ని, రాయిరప్పను త్రవ్వితీసి, స్థలాన్నంతా బాగా శుభ్రంచేసి వుంచండి తరువాత బాగా దున్నించేయండి ఎందుకేనా మంచిది

ఈ ఇంటి కుడివైపునున్న స్థలంలో పండ్ల చెట్లను, ఇంటికి ఎడమవైపు స్థలంలో పూలమొక్కల్ని, అలాగే పెరటివైపున్న స్థలంలో అక్కడక్కడ పూజకు పనికివచ్చే పూలచెట్లను వేయించదల్చేను ఈ స్థలాన్నంతా బాగుచేయించి వుంచండి,'' అని పురమాయించేడు

రెండురోజులలో ఆ స్థలమంతా బాగుపడి, మట్టిలోని రాయి, పెంకులుపోయి, మట్టి తిరగపడి చూడముచ్చటగా వుంది

ఆ మరునాడు వినోద్ ప్రొద్దున్నే మోటారు సైకిలు పైన కడియం వెళ్ళి కావల్సిన పూల మొక్కల్ని, పండ్ల చెట్లను కొన్నాడు మొత్తం ఓ నూరు మొక్కలయ్యేయి వాటిని వాన్‌లో మరుసటిరోజు ప్రొద్దున్నే పంపమని చెప్పి వచ్చేసేడు

అనుకున్నప్రకారం మరుసటిదినం తొమ్మిది గంటలకే వాన్ వచ్చి ఇంటిముందు ఆగింది డ్రయివర్ పూలమొక్కల్ని కూలీలచేత దింపిస్తుంటే వినోద్ తన దగ్గరున్న లిస్టుతో సరిచూసుకున్నాడు తను ఎంచి కొన్న మొక్కలన్నీ సవ్యంగానే చేరేయి వినోద్ యిచ్చిన బహుమతి అయిదురూపాయలు, తీసుకుని వాను డ్రయివరు వానుని తీసుకుని వెళ్ళిపోయేడు

ఆ చెట్లన్నీ చూసి అందరూ ఆశ్చర్యపోయేరు

''నాకు పూలచెట్లంటే బహుప్రీతిలెండి — ముఖ్యంగా గులాబీలంటే ఇంటికి పూలచెట్లే శుభప్రదం, శోభాయమానం అందుకే ఇవన్నీ ఈ ఇంటిచుట్టూ వేయిద్దామని తెప్పించేను భూషణంగారూ మీకు అభ్యంతరం లేదుకదా ?''

''ఎంతమాటనాయనా — నీ ఇష్టమే కానియ్యి ''

అందరూ మళ్ళీ ఆ చెట్లను పాతడానికి నడుంకట్టేరు సుకుమార్ తప్ప సుకుమార్ మాధవరావుకి అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు ఆ షెడ్డుల నిర్మాణంలో అతడికి తీరిక చిక్కడం లేదు

వినోద్ ఆ యా చెట్లను ఎక్కడెక్కడ పాతాలో వివరించి చెప్పేడు

''వెంకడూ — ఈ స్థలంలో గులాబీచెట్లను వరుసగా పాతు ఇక్కడ చామంతి మొక్కల్ని, మల్లెపొదల్ని వేయాలి తరువాత దిల్‌బహార్, ఈ నాలుగు రకాల కనకాంబరాల్ని నాటు ఇంటి వెనుక స్థలంలో ఈ మందారను, పారిజాతంను, నందివర్ధనాన్ని, ముద్దగన్నేరును పాతు ఈ ప్రక్క రెండు పందిరలు కట్టి ఈ తీగమల్లెను, ఈ జాజిని వెయ్యి

భీమయ్యా నువ్వు ఈ కుడివైపునున్న స్థలంలో ఈ అరటి, బొప్పాయి, కొబ్బరి, జామి, సీతాఫలం, దానిమ్మ, నిమ్మ, కమలాఫలం చెట్లను పాతు వాటిని రకానికి మూడేసి చెట్లను తెచ్చేను తరువాత ఇంటిముందు ఆర్చి కట్టి ఈ మాధవీ లతను వెయ్యి గేటుకు ఇరువైపులా ఈ ఎర్ర, వైలెట్ రంగుల బోగన్‌విల్లా చెట్లను పాతు ''

వినోద్ ఏ పని చేసినా ఘనంగానే చేస్తాడు పది రకాల గులాబీ మొక్కలను రకానికి నాల్గేసి చొప్పున నలభై మొక్కలను తెచ్చేడు ఇంటి ముందర రోడ్డుకు ఇరువైపులా పదేసి అడుగుల దూరంలో నాటడానికి రకరకాల క్రోటన్సు తెచ్చేడు భీమయ్య వెంకడు, లావణ్య ఆధ్వర్యంలో మరో నలుగురు పనివాళ్ళు కష్టపడి అన్ని చెట్లను రెండు రోజులలో నాటేరు ఆ గులాబీ మొక్కలను మాత్రం లావణ్య తన చేతులతోనే నాటింది ఆమె ఎద మధురభావంతో పులకరించింది వినోద్ వైపు ఎంతో ప్రేమతో తొలిసారిగా చూసింది వినోద్ ఆ చూపును తన హృదయంలో పదిలంగా దాచుకున్నాడు

వినోద్ అన్నట్లుగానే ఆ ప్రదేశమంతా ఇప్పుడు నందనవనమయింది ఆ తోటంతా ఇప్పుడు చాల అందంగా ఉంది కొత్త పెండ్లికూతురులా ఎంతో వైభవంగా ఉంది

ఆ చెట్లన్నిటిని చూసేసరికి ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి పరిమితే లేదు విశాలాక్షికి సంతోషంతో కళ్ళు చెమర్చేయి ఎంత అందమైన తోట!

చాలా పొడుగాటి పోలిథిన్ గొట్టం పంపుసెట్టుకు తగిలించగానే కావల్సినచోటుకు నీళ్ళు పొయ్యడానికి వీలు ఏర్పడింది భీమయ్యకు, వెంకడికి తోడుగా వాళ్ళ బంధువుల్ని మర్గో ఇద్దరిని పనిలోకి తీసుకున్నాడు భూషణం వినోద్ సలహాపై

ఆ చెట్లన్నీ నాటడం పూర్తయిన మరునాటి సాయంత్రం, మొక్కల్ని పరిశీలిస్తున్న సమయంలో వినోద్ వద్దకు లావణ్య మెల్లగా వచ్చి తనకు తానుగా వినోద్‌ని పలకరించింది

''వినోద్‌గారూ — మీకు నా కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చేను '' అన్నది

వినోద్ అమాయకంగా ముఖంపెట్టి — ''దేనికని — నేనేం చేసేను ?'' అని అడిగేడు

''నాకు గులాబీలంటే ప్రాణం మీరు ఇన్ని గులాబీ మొక్కల్ని తెప్పించి నాకోసం నాటించేరు— అందుకని ''


''మీకోసమా ! కాదండి, నాకూ ఇష్టమే — అందుకే ''

''నేను తెలివితక్కువదాన్ననుకున్నారా ? మీరానాడు మా చెల్లెలు వనజను అడిగేరటగా, వనజకు ఏ పూలంటే ఇష్టమని, నాకే పూలంటే ఇష్టమని అది నాతో ఆ మాటే చెప్పింది ఆ మరునాడే మీరు ఈ చుట్టూవున్న స్థలాన్ని బాగుచేయించేరు నాకప్పుడే అనుమానం కల్గింది తరువాత అన్నిరకాల చెట్లకన్న ఈ గులాబీలే చాలా ఎక్కువగా నలభై మొక్కల్ని తెప్పించేరు నాకు తెల్సు, నా మనస్సు చెప్తోంది మీరు నాకోసమే ఈ పూలచెట్లను తెప్పించేరు — నిజం ఒప్పుకోండి — అవునా ?''


ఎప్పుడూలేంది వినోద్ తలెత్తి ధైర్యంగా ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయేడు అప్పుడే తెల్సుకున్నాడు తను లావణ్యను ఎంతగా ప్రేమిస్తున్నదీ

''ఇలా చూడండి — నేను చెప్పింది నిజం కాదా ?''

పాయినీర్ వీనస్—1 వ్యోమనౌక భూమిమీదకు ప్రసారం చేసిన చంద్రవంకలా కనపడుతున్న శుక్రగ్రహం బొమ్మ ఇది 60 వేల కిలోమీటర్ల దూరం నుంచి తీయబడిన యీ బొమ్మలో చీకటిగా వున్న భాగమంతా బూజుబూజుగా మేఘాలవలె వున్న తెర యేదో కప్పడం చేత ఏర్పడినది



# మీ పసిపాపను గమనించండి




మీ పాపకు 3 నెలలు వచ్చేశాయా? అయితే మీ పాప నిండుగా పెరుగుటకు యివ్వడు చక్కని సమపాళ్ళ దిట్టమైన ఆహారం చాలా అవసరమైవుంది

సిరిలాక్ .. పాపలకు పుష్టి కరమైన సంపూర్ణ ధాన్యపు పిండి ఆహారం ఇది యెంతో రుచికరమైనది ధాన్యపు పిండి, పూర్తి మీగడపాళు, పంచదారతో తయారైనది. మీ పాప పెరుగుదలకు అతి ముఖ్యముగా అవసరమైన పుష్టిని పూర్తిగా యిస్తుంది ఇందులో

- మీపాప ఆరోగ్యంగా వుండుటకు కావలసిన క్రొవ్వు పదార్థములు, కార్బోహైడ్రేట్లు సరియైన సమపాళ్ళలో వున్నవి.
- మీపాప అనుదినం పెరుగుటకు తగినంత ప్రోటీనులు వున్నవి
- మీపాప తేజముగ వుండుటకు అదనపు విటమినులు


# సిరిలాక్®
## తో కలుగుతుంది

ఇది పాపకు పుష్టికరమైన సంపూర్ణ ధాన్యపు పిండి ఆహారం.

పాలు, పంచదార... ప్రేమతో పరిపూర్ణమైనది.




దీనిని తయారుచేయడం చాల తేలిక-దీనితో నీరు చేర్పండి -అంతే.



మెల్లగా తలెత్తి ఎంతో అనురాగంతో లావణ్యను చూస్తూ —

"అవును మీ ఆనందంకోసం, నా తృప్తికోసం ఈ గులాబీలను వేయించా."

ఎన్నడూ ఊహించనట్లుగా, లావణ్య ప్రేమతో తన రెండు చేతులతోను వినోద్ కుడిచేతిని అందుకుని ఆ చేతిని మెత్తగా, చల్లగా, ముద్దుపెట్టుకుని — "చాలా థాంక్సండి," అనేసి,

## జీవిత మాధుర్యం

చేతిని వదిలేసి తుర్రుమని ఇంట్లోకి పారిపోయింది.

వినోద్ నోట మాట రాక, ఆనందాశ్చర్యాలతో అలా లావణ్య వెళ్ళినవైపు చూస్తూ కొన్ని క్షణాలుండిపోయేడు

రెండు నెలల్లో ఫౌండ్రీ తయారైంది స్కూలుఫైనల్ వరకు చదువుకుని మంచి శరీర పుష్టి కల్గిన, బీదకుటుంబాలకుచెందిన ఓ పదిమంది యువకులను ఆ ఊరివార్నే భూషణం, వినోద్ కలసి ఎంపికచేసి ఫౌండ్రీలో పనికి తీసుకున్నారు. విజయవాడ నుండి ఫోర్‌మన్ ముసలయ్యతోపాటు అనుభవజ్ఞులైన ఓ నలుగురు పనివారు వచ్చేరు. వీరంతా పనిచేస్తూ ఈ యువకులకు శిక్షణ ఇవ్వడం మొదలెట్టేరు. విజయవాడ ఆఫీసునుండి

### ముత్తయిదువలో
### అన్నదమ్ముల మధ్య అగాధం

తమ్ముడు రవిని సత్యం ప్రాణానికి ప్రాణంగా చూసుకున్నాడుగాని, అతనికి తల్లితో సమానమైన తన భార్య విజయతో చనువుగా వుండడం చూసి ఆవేశపడిపోయాడు. "రవీ, ఎంత ద్రోహానికి తలపెట్టావురా? ఎంతకాలంగా సాగుతోంది ఈ నాటకం?"

"ఏమండీ! మీకేమన్నా పిచ్చిపట్టిందా?" అంది విజయ.

"పిచ్చిపట్టలేదే! ఇన్నాళ్ళుగా వున్న పిచ్చి ఇవాళ్టితో వదిలిపోయింది. నాదీ, నావాళ్ళు అన్న పిచ్చి కూడా అంతరించిపోయింది."

"అసలేం జరిగిందన్నయ్యా! ఎందుకిలా మారిపోయావు? నేను నీకేం ద్రోహంచేశానో చెప్పు," అన్నాడు రవి.

"విశ్వాసఘాతకుడా! నానోటితో చెప్పాలా? నువ్వు — అది కలిసి ఎన్నాళ్ళుగా ఆడుతున్నారీ నాటకం? నీకూ — దానికీ వున్న అక్రమ సంబంధం..."

"అన్నయ్యా!" బిగ్గరగా కేకపెట్టి చెవులు మూసుకున్నాడు రవి.

# జి. వి. జి. పేజీ

ఆ షాట్‌ను ఓ—కే చేశాక డైరెక్టర్ ఎ. సి. త్రిలోక్‌చందర్ "అనుమానం వెయ్యిరోగాల పెట్టు. ఒకసారి ఆ రోగం వంట్లో ప్రవేశించిందా— ఇక నిప్పులేకుండా దహించివేస్తుంది. ప్రేమ, అనురాగం, వాత్సల్యం — అన్నీ కూడా అనుమానం ముందు దూదిపింజల్లా ఎగిరిపోతాయి," అన్నారు. రవిగా కృష్ణ, సత్యంగా బాలయ్య, విజయగా జయలక్ష్మి పాల్గొన్న ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ "ముత్తయిదువ" వర్ణ చిత్రానికి జి. వెంకటరత్నం నిర్మాత.

### డైరెక్టర్ రాజాచంద్ర కొత్త చిత్రం

డాక్టర్ టి. కె. ఎం. ఛటర్జీ నిర్మాతగా రాజాచంద్ర దర్శకత్వంలో ఉప్పలపాటి సూర్యనారాయణబాబు నిర్మించే వర్ణ చిత్రం షూటింగ్ ఫిబ్రవరి 28 నుంచి మార్చి 26 వరకు విజయవాడ పరిసర ప్రాంతాలలో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది. జంధ్యాల రచన, జె. వి. రాఘవులు సంగీతం, రఘునాథరెడ్డి ఛాయ, కె. రామలింగేశ్వర రావు శిల్పం, కె గోపాలరావు కూర్పు గల ఈ శ్రీ పద్మావతీ ఇంటర్నేషనల్ వర్ణ చిత్రంలో మురళీమోహన్, శ్రీధర్, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, సుభాషిణి, కె విజయ, సావిత్రి, రమాప్రభ పాత్రధారులు

### ఎన్. టి. ఆర్., శ్రీదేవి

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో రోజ్ మూవీస్ నిర్మించే వర్ణ చిత్రంలో ఎన్. టి ఆర్., శ్రీదేవి ప్రధాన భూమికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. మార్చి 10న షూటింగ్ ప్రారంభ మవుతుంది. జంధ్యాల రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. కె. ఎస్. ప్రకాష్ ఛాయా గ్రాహకుడు.

### చిత్రాల పేర్లు

త్రిమూర్తి కంబైన్స్ వర్ణ చిత్రానికి "మోసగాళ్ళకు సవాల్", కల్యాణ చిత్ర వారి చిత్రానికి "అల్లరి వయసు", త్రివేణి ఆర్ట్ కంబైన్స్ వర్ణ చిత్రానికి "తూర్పు వెళ్ళే రైలు" అని పేర్లు పెట్టబడ్డాయి

---

కొన్ని పోతపనులకు మాధవరావు ఆర్డరొకటి తీసుకొని వచ్చేడు.

అప్పటికి వెజిటబుల్ ఫారమ్‌లోని కూరగాయలు కాపుకు బాగా ఎదిగివచ్చేయి. వాటిని కోసి మార్కెట్టుకు అందజెయ్యాలి.

ఈ ఫౌండ్రీకి, ఈ వెజిటబుల్ ఫారంకు ప్రారంభోత్సవం చాలా ఘనంగా చేయదల్చేడు వినోదమూర్తి. ఆ విషయమే ఓనాడు ఇంట్లో మధ్యాహ్నం కాఫీలవేళ అందరి సమక్షంలో ప్రస్తావనకు తెచ్చేడు.

"మామయ్యా! ఈ వెజిటబుల్ ఫారంకు మీ పేరు పెట్టదల్చేను. మీ పేరనే ఈ ఫారంను రిజిస్టరు చేయదల్చేను. అలాగే ఈ ఫౌండ్రీని మన సుకుమార్ పేర రిజిస్ట్రేషను చేద్దామను కుంటున్నా. అలాగని మీ ఆస్తిని నేనేమీ పంచేస్తున్నాననుకోకండి. ఈ ఇల్లు, ఈ ఇంటి చుట్టు ఉన్న ఈ నాలుగెకరాల స్థలం మీదే. ఈ స్థలాన్ని మాత్రమే నేను లీజుకి తీసుకున్నాను. ఆ స్థలంలోనున్న ఈ వెజిటబుల్ ఫారంమీద యాజమాన్యం మీది. ఆ ఫౌండ్రీమీద యాజమాన్యం సుకుమార్‌ది. ఈ రెండింటిమీదా వచ్చిన లాభాలు మనందరివీ"

"డబ్బు నీది, ఆలోచన నీది శ్రమ నీది, ఫలితం మనందరిదీ. నువ్వు మంచి వ్యాపారస్తుడివే వినోద్," అని భూషణం మెల్లగా చిరునవ్వుతో అన్నాడు.

"దానికేంలెండి. ఇందులో పైవాళ్ళెవరు గనుక. ఇప్పుడు పాయింటేమిటంటే ఈ వెజిటబుల్ ఫారంకి ఏ పేరు పెట్టడం అని. భూషణం వెజిటబుల్‌ఫారం అంటే?"

"నా పేరు మాత్రం పెట్టకు. నా జాతకం సంగతి నీకు తెలియదు. అసలు నీకు మా స్థితిగతులే పూర్తిగా తెలియవు. నా మనస్సు కుదుటపడేక నేనే ఓనాడు నీకు అన్నీ చెప్తాను. అప్పుడు నీకే తెలుస్తుంది, నువ్వు ఎట్లాంటి వలయంలో చిక్కుకున్నావో."

"నా కట్లాంటి భయాలేమి లేవు. నా గుండె చాలా గట్టిది. అంత త్వరగ బెదరిపోదు. ఆ విషయాలేమి నాకక్కరలేదుగాని అసలు సంగతి చెప్పండి. పోనీ అత్తయ్య పేరు పెడ్తే?"

"అవును అలాగే చెయ్యి. నేను మీ అత్తయ్య నెప్పుడూ విశాలా అని పిలుస్తున్నాను. ఆ పేరులోనే నా ఊపిరి ఉంది. అందుకే విశాలా వెజిటబుల్ ఫారం అని పేరు పెట్టు. మరి ఆ ఫౌండ్రీకి?"

"సుకుమార్ ఇండస్ట్రీస్ అని పేరు పెడ్దామనుకుంటున్నాను. ఏం సుకుమార్ నీ కిష్టమేనా?"

"వినోద్‌గారూ — మీకేది నచ్చితే ఆ పేరే పెట్టండి" అన్నాడు సుకుమార్.

"అవును బాబూ! ఆ పేరు ముచ్చటగా వుంది, అలాగే వుంచు," అంది విశాలాక్షి.

"సరే రెండురోజుల్లో బోర్డులను వ్రాయించి గేటుకి చెరోవైపు పెట్టిస్తాను. ఈ రెండింటికి ఒకేరోజున ప్రారంభోత్సవం ఏర్పాటుచేయించి ఈ జిల్లా కలక్టరుగారిచేత ఈ ఫౌండ్రీని, పోలీసు సూపరింటెండెంటుగారిచేత ఈ వెజిటబుల్ ఫారమ్‌ని ప్రారంభింపజేద్దాం. ఈ వూరి వర్తక సంఘం అధ్యక్షుని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వుండమని కోరదాం. ముందుగా సిద్ధాంతిగారిచేత మంచిరోజు నిర్ణయిద్దాం. మీకు సమ్మతమేనా?"

"బాబూ! నువ్వు ఏం తలపెట్టినా ఘనంగా చేయడానికే పూనుకుంటావు. సరే నీ ఇష్టమే కానియ్యి. అన్నట్లు నువ్వు కిరాణాకొట్టు బిల్లు, ఎలక్ట్రిక్ బిల్లు, పాలవాడికి, పని మనుష్యుల జీతాలన్నీ ఈ నెల కూడా నువ్వే ఇచ్చేవుట. ఇది నీకు న్యాయంగావుందా చెప్పు," భూషణం కాస్త బాధపడుతూ అడిగేడు.

"మామయ్యా! ఈ కూరగాయల్ని అమ్మేక, ఈ ఫౌండ్రీ మీద లాభాలు వచ్చేక మనం మన లావాదేవీలు చూసుకుందాం. అందాక మీరు నన్ను డబ్బు లెక్కల్ని అడగకండి. మీకు లెక్కల్ని చూపెట్టడానికి నాకు తీరికలేదు—చూస్తున్నారుగా ఎంత బిజీనో. పైగా ఈ పనివాళ్ళంతా మన పరిశ్రమలకు సంబంధించినవారే. వాళ్ళ జీతాలను ఇచ్చుకోడం సబబే. కిరాణాకొట్టు బిల్లు, పాలవాడి బిల్లు మామయ్య ఇస్తేనేం, మేనల్లుడిస్తేనేం — ఆ డబ్బంతా మనదేకదా?"


"ఏమిటి ఆ డబ్బు నాదా?" ఆశ్చర్యపోయేడు భూషణం.


విశాలాక్షి, లావణ్య సన్నగా నవ్వుకున్నారు.

"నాకు బోలెడంత పనుంది," అని నవ్వుతూ బయటకు వెళ్ళిపోయేడు వినోద్.

అందరి అంతరంగంలో ఒకే భావన — వినోదమూర్తి మామూలు మనిషి కాదు దైవత్వం వున్నవాడని

[ఇంకా వుంది]


అద్వితీయ
తెలుపు.ఎన్నటికీ
తరగని తెల్లని తెలుపు.
తరగని తెల్లని తెలుపు
యొక్క రహస్యాన్ని
ఆకళించుకుంది
విమల్ సూటింగ్.
అందువల్లే విమల్
వైట్ సూటింగ్
తెలుపు తరగని తెలుపు;
అద్వితీయమైన
తెలుపు.
VIMAL ®
A RELIANCE PRODUCT
సూటింగ్స్
భారత దేశంలోని అత్యంత ఆధునికమైన
టెక్స్‌టైల్ మిల్లు వారిఉత్పాదన


విమల్



'హే మా హే మీ లు' లో హెలెన్, కృష్ణ

## "బంగారు చెల్లెలు"లో మూడుముళ్ళు వేసిన వెంటనే అరెస్టు

రమేష్ (శోభన్‌బాబు) చెయ్యి పట్టుకుని జానకి (జయసుధ) రెండడుగులు వేసి, చెట్టుకింద ఉన్న అమ్మవారిని చూపిస్తూ, "చూడండి... పెళ్ళయిన ప్రతి ఆడదీ ఈ తల్లిని కోరుకునేదేమిటో తెలుసా? తన మాంగల్యం స్థిరంగా ఉండాలని, తన భర్త దీర్ఘాయువుతో మిగలాలని తను ముత్తయిదువగానే వెళ్లిపోవాలని — ప్రార్థిస్తారు. అమ్మలాటి ఈ దేవత సాక్షిగా, మీ మనస్సాక్షిగా, ఈ పసుపుతాడు నా మెడలో కట్టండి. ఇదే మిమ్మల్ని కాపాడుతుంది," అంది.

"కట్టమనే ఈ పసుపుతాడు నీ మెడకు ఉరితాడు కావచ్చు. నన్ను నా దారిన పోనియ్," అన్నాడు రమేష్

"మన ఇద్దరిదీ ఒకే దారి. మిమ్మల్ని దక్కించుకోలేని రోజున ఇది ఉరితాడై, నన్ను మీ దగ్గరికి చేర్చాలనే నే కోరేది. నా మాట మన్నించండి కాదని నన్ను వదలిపోయారంటే, ఆడది కోరుకునే అతి పవిత్రమైన 'భార్య' అనే స్థానం పొందలేకపోయాననే అశాంతితో ఇక్కడే ప్రాణాలు వదిలేస్తాను."

రమేష్ మారు మాటాడక వెంటనే ఆమె మెడలో మూడు ముళ్ళు వేశాడు. ఇంతలో "డాక్టర్ రమేష్!" అంటూ ఇన్‌స్పెక్టర్ తన బలగంతో వచ్చాడు.

"సారీ ఇన్‌స్పెక్టర్ — ఇంత కాలం మీకు శ్రమ కలిగించినందుకు... ఇదిగో వచ్చేస్తున్నా," అంటూ రమేష్, అమ్మవారి విగ్రహం ముందున్న కుంకుమ తీసి, జానకి నుదుట పెట్టి, వెళ్లిపోయాడు. పోలీసులతో జీప్‌లో వెళ్తున్న రమేష్ వంకే దిగ్భ్రమతో చూస్తూ నిలుచుండిపోయింది జానకి.

బోయిన సుబ్బారావు దర్శకత్వంలో టి. త్రివిక్రమరావు నిర్మించే విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ "బంగారు చెల్లెలు" వర్ణ చిత్రం సగం పైగా తయారైంది.

## గిరిబాబు సమర్పించే మూడవ చిత్రం

"మా స్వగ్రామం ప్రకాశం జిల్లాలోని రావినూతల గ్రామంలో మార్చి 25న ప్రారంభమౌతుంది. ఒకే షెడ్యూల్‌లో ఏప్రిల్ 30న పూర్తవుతుంది. మాధవి చిత్ర బానర్‌లో నా మిసెస్ శ్రీదేవి ఈ చిత్ర నిర్మాత. కథ నేనే రాశాను," అన్నారు గిరిబాబు. ఆయనతోపాటు శ్రీధర్, శారద, పల్లవి, నూతన్‌ప్రసాద్, నిర్మల ముఖ్య పాత్రధారులు. చక్రవర్తి సంగీతం, వెంకట్ ఛాయ గల ఈ వర్ణ చిత్రానికి కె. వాసు దర్శకుడు

## ఏడడుగుల అనుబంధంలో బరువు బాధ్యతలు

వంటింటివైపు వెళ్లబోతూన్న రాజేశ్వరీదేవి (కృష్ణకుమారి)ని చూసి లక్ష్మి (జయసుధ) "ఇక మీరు వంటింట్లోకి వడానికి వీల్లేదత్తయ్యా! విశ్రాంతి తీసుకోవలసిందే," అంది.


"అదేమిటి, లక్ష్మి! నిన్నటిదాకా ఆటపాటలతో పెరిగినదానివి — అత్తారింటికి వచ్చిన మర్నాటి నుంచే ఇంత శ్రమపడడం దేనికమ్మా?"

"మీ అడుగుజాడల్లో నడుస్తున్నప్పుడు ఇది నాకు శ్రమ అనిపించదత్తయ్యా! ఈ ఇంట్లో ఎక్కడేమున్నదీ ఒక్కసారి చెపితే, అన్నిపనులూ నే చెయ్యగలను."

"ఇంత వివేకంకలదానివి ఈ ఇంటి కోడలిగా రావటం -- ఇలవేల్పు ఇచ్చిన వరమనిపిస్తోంది. కాని, ఎక్కడేముందో చెప్పటానికి ఈ ఇంటి గౌరవం ఒక్కటేతప్ప — ఇక మిగిలినవేమీలేవమ్మా. ఈ తాళాలతోపాటు ఈ ఇంటి గౌరవాన్ని కాపాడే భారం నీ కప్పగిస్తున్నా లక్ష్మి!"

"అత్తయ్యా! అమ్మ ఒడిలో పెరిగే అదృష్టానికి నోచుకోలేకపోయినా — అత్తగారి ఆదరణ పొందగలగడం నా అదృష్టం," అంటూ అత్త పాదాలకు నమస్కరించింది లక్ష్మి.

ఈ చిత్ర దర్శకుడు దీపక్ "ఆస్తి, అంతస్తూ అంటూ పై మెరుగులను పెంచుకుని, ఆడపిల్లకు పెళ్ళి చెయ్యలేని అభాగ్యుల దురదృష్టాలను మద్దిపట్ల సూరిగారు చక్కని కథగా మలిచారు," అన్నారు. జయసుధ, జయలక్ష్మి, నారాయణరావు, ప్రభాకరరెడ్డి, కృష్ణకుమారి, గిరిబాబు, రావికొండలరావు, మాడా, కె. వి. చలం, రవికాంత్, ప్రవీణ, శశిరేఖ, రమామాలిని, జయమాలిని పాల్గొన్నారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. దేవరాజ్ ఛాయాగ్రాహకుడు. కాళంగి వెంకటేశ్వరరావు సమర్పణలో కె. ఎస్. రామకృష్ణ నిర్మించారీ బాబూ ఇంటర్నేషనల్‌వారి చిత్రాన్ని.



'కార్తీక దీపం' లో శోభన్ బాబు, శ్రీదేవి

# సినిమా విశేషాలు

## ఫోటోగ్రాఫర్ చిత్రంలో ఫోటోగ్రాఫర్ హీరో

''ఏూ బిన్నీ ఇంటర్నేషనల్‌వారి తొలి చిత్రంలో హీరో ఫోటోగ్రాఫర్,'' అని తెలియ జేశారు ప్రముఖ ఛాయాగ్రాహకుడు కె ఆర్. వి భక్త (విజయచిత్ర) కథ, స్క్రీన్‌ప్లే, ఛాయ, నిర్మాణం, దర్శకత్వ భారాలన్నీ ఆయనే వహిస్తున్నారు మోహన్‌బాబు, రావు గోపాలరావు, గుమ్మడి, రాజ్‌బాబు, నాగేష్, రాజనాల, ధూళిపాళ, జయమాలిని, జయలక్ష్మి, అపర్ణ, సూర్యకాంతం, రాజీ, మాల, ప్రియవదని, డాలీ, బేబీదుర్గ, రతి అనే నూతన నటి ముఖ్య భూమికలు నిర్వహిస్తారు అన్నపూర్ణ, రామకృష్ణ స్టూడియోలలోనూ, నెల్లూరుపద్ద షూటింగ్ జరుగుతుంది. చిత్రం పేరు ''అందాలరాశి'' (ఈస్ట్‌మన్ కలర్)

## మరో సినిమాస్కోప్ చిత్రం

''మీనా అనే కొత్త నటిని పరిచయం చేస్తున్నాం,'' అన్నారు నిర్మాత వై. కన్నయ్య. శ్రీధర్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారవుతూన్న శ్రీ చిత్ర వారి సినిమాస్కోప్ వర్ణ చిత్రంలో కమలహాసన్, మురళీమోహన్, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, నూతన్‌ప్రసాద్, చిరంజీవి, పద్మప్రియ, కాంచన, మణిమాల, పుష్పలత ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. వసంతకుమార్ సంభాషణలకర్త. ఇళయరాజా సంగీత దర్శకుడు

## పి. ఏ పి లో అక్కినేని.. ప్రత్యగాత్మ !

''భార్యాభర్తలు .. కులగోత్రాలు'' వంటి మాణిక్యాలను సృష్టించిన శ్రీ ప్రత్యగాత్మ. శ్రీ నాగేశ్వరరావు మళ్లీ అట్టి విజయాన్ని సాధించగల కథను, నిర్మాత శ్రీ ఏ. వి సుబ్బారావుకు గాను (పి ఏ పి) అభ్యుదయ రచయిత శ్రీ సి ఎస్. రావ్ యిచ్చారు

కొత్తతరహా పాత్రలో శ్రీ అక్కినేనిని చూడాలని ఆశించి ... అపేక్షించే లక్షలాది ప్రేక్షకులకు, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నూరు శాతం సంతృప్తినివ్వగల సత్తువ శ్రీ సి ఎస్. రావ్ కథకు వుంది.

ఫిబ్రవరిలో ప్రారంభం కానున్న యీ వర్ణ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని, సి. ఎస్. రావ్ మాటలను సమకూరుస్తున్నారు.

కథానాయికగా కొత్త నటిని పరిచయం చేసే తీవ్ర ప్రయత్నంలో, నిర్మాత ... దర్శకుడు నిమగ్నులై వున్నారు.

ఈ చిత్రానికి సెల్వరాజ్, కృష్ణస్వామి, పూర్ణచంద్రరావు జి. వి సుబ్బారావు, మోహన్‌గాంధీ దర్శక సారధి శ్రీ ప్రత్యగాత్మకు సహకరించే శాఖలకు బాధ్యత వహిస్తున్నారు

## లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్ తదుపరి చిత్రం ?

శ్రీ అక్కినేని ... శ్రీ దాసరి కాంబినేషన్‌లో ''రావణుడే రాముడయితే'' స్కోప్ వర్ణ చిత్రాన్ని నిర్మించిన శ్రీమతి అనురాధాదేవి, తన తదుపరి చిత్రాన్ని ఆగస్టు ... సెప్టెంబరు మాసాలలో ప్రారంభించడానికి నిర్ణయించారు.

శ్రీ అక్కినేని ... శ్రీ దాసరి యిచ్చే కాల్‌షీట్లనుబట్టి ... చిత్ర నిర్మాణం జరుగుతుందని, శ్రీ విజయకుమార్ తెలిపారు.

''పైలట్ ప్రేమనాథ్'' అనెడి తమిళ చిత్రాన్నిగాని, ''విశ్వదాభిరామ వినురవేమ'' చిత్రాన్నిగాని, నిర్మించే వుద్దేశ్యం నిర్మాతలు శ్రీనివాసరావు ... అనురాధాదేవిగార్లకు వున్నట్టు తెలుస్తూంది.

'శాంతి' చిత్రంలో జయప్రద, జానకి



## ఫణిమాధవీ ప్రసాద్‌కు ఎన్టీఆర్ సమ్మతి

''నటసామ్రాట్''తో వరుసగా మూడు చిత్రాలను నిర్మించిన శ్రీ జి. రాజేంద్రప్రసాద్‌కు (ఫణిమాధవి కంబైన్స్) ''నటరత్న'' శ్రీ ఎన్టీఆర్ అక్టోబరు నుంచి గ్రీన్ సిగ్నల్ యిచ్చారు.

''యమగోల'' ఫేమ్ శ్రీ తాతినేని రామారావు ఫణి మాధవీ కంబైన్స్ ప్రారంభించే కొత్తతరహా చిత్రానికి దర్శకుడుగా పదవి వహిస్తారు.

అగ్రశ్రేణి కథానాయిక లిద్దరు ... కొత్త నాయిక లిద్దరు వుంటారని తెలుస్తూంది.

# సినిమా

వ్యాపారాత్మకమైన స్నేహమేగాక... పరస్పర అనురాగబద్ధమైన మైత్రి వుందని... అందరికి తెలుసు.

''రావు... రాజు'' గార్ల మైత్రీ బంధం యీ సంవత్సరంలో చిత్ర నిర్మాణ రూపంలో ప్రేక్షకులను ఆనందపరచగలదని యీ కలం వూహిస్తూంది.

## అక్కినేనికి 'కీర్తికిరీటాలు'పై ఆసక్తి !

''నటసామ్రాట్'' శ్రీ నాగేశ్వరరావుకు, ''కీర్తికిరీటాలు'' నవలపై ఆసక్తి మెండు అని ఈ కలం గ్రహించింది.

కథకన్నా కథనానికి ఎక్కువ ప్రాముఖ్యత కావాలి అని అగ్రదర్శకుడు శ్రీ దాసరితో ... అక్కినేని చెప్పారట.

శ్రీ దాసరికి ''కీర్తికిరీటాలు'' నవల ప్రేక్షకాదరణ పొందుతుంది అనేది నమ్మకం దృఢంగా వుంది గనుకనే ... ఆయన అక్కినేనికి మాట యిచ్చారు.

ఏ. ఏ. కంబైన్స్ పేరిట రంగులలో నిర్మితమయ్యే ''కీర్తికిరీటాలు'' చిత్రంలో శ్రీ అక్కినేని ద్విపాత్రాభినయం చేస్తేనే ... ఆ పాత్రలకు సత్ఫలితాలు వస్తాయి అనేది భావం ఈ కలానికి వుంది.



'రామబాణం'లో శోభన్‌బాబు, జయప్రద

## శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ ఎన్టీఆర్‌తో చిత్ర నిర్మాణం

''జగమెరిగిన బ్రాహ్మడికి జంధ్యమేల'' అన్నట్టుగా.. శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావును పేర్కొనాలి

నిర్మాతగానేగాక, ఎందరికో అజ్ఞాతంగా నిర్మాత హోదాలో సహకరించిన శ్రీ పూర్ణచంద్రరావుకు, శ్రీ ఎన్టీఆర్ జూన్ నుంచి పనిచేస్తారని రూఢీగా తెలిసింది. శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ నిర్మించనున్న ఎన్టీఆర్‌గారి చిత్రానికి శ్రీ తాతినేని రామారావు దర్శకుడు. తమిళ రచయిత శ్రీ బాలమురుగన్ ఓ చక్కటి కథను వ్రాస్తున్నారు, శ్రీ ఎన్టీఆర్‌కు నావళ్ళి వుండేట్టుగా.

## గౌతమి అధినేత నిర్ణయం

గౌతమి పిక్చర్స్ అధినేత శ్రీ రామబ్రహ్మం తన మనసులోని నిర్ణయాన్ని తెలిపారు శ్రీ ఎన్టీఆర్‌తో తప్ప మరొకరితో తన బ్యానరులో చిత్ర నిర్మాణం జరగదని. శ్రీ ఎన్టీఆర్ 79లో యిచ్చినాసరే. 80లో యిచ్చినాసరే... అంతవరకు వెయిట్ చేస్తాను,'' అన్నారు శ్రీ రామబ్రహ్మం.

## డి. వి. ఎస్. రాజుగారికి ఎన్టీఆర్

శ్రీ రామారావుకు, శ్రీ డి. వి. ఎస్. రాజుకు

## పెళ్ళాంగా పేరమ్మను కలగన్న పెద్దిరాజు

పెద్దిరాజు, పేరమ్మ మేనత్త మేనమామ బిడ్డలు. వయసుతోపాటు వాళ్ళ అన్యోన్యతకూడా ప్రవర్ధమానమై పరిమళాలు గుబాళించింది. కోరికలు తొందరపెట్టే యౌవనోదయంలో అతడు మాగన్నుగా మంచంమీద వొరిగి కలలు కంటున్నాడు. అప్పటికే లేచి వాకిలి ఊడుస్తున్న పేరమ్మ ఎంతో చప్పుడు చేసికూడా అతన్ని మంచంమీదనుంచి లేవలేకపోయింది. చివరకు కోడిపిల్లలను అతని దుప్పటిమీద వదిలి గింజలు చల్లింది మళ్ళీ చూసేసరికి ఆ కోడిపిల్లలను కూడా ముసుగులోకి లాక్కొని పడుకున్నాడు పెద్దిరాజు. చిరుకోపంతో దుప్పటి లాగేసింది పేరమ్మ.

''శీరామసెంద్రా ! ఏంమడిసండీ ఈడు ?''— అంటూ నిట్టూర్చింది. పెద్దిరాజు నవ్వుతూ పేరమ్మను హెచ్చరించాడు.

''ఆ శీరామసెంద్రుడుగారి నెందుకే తలుత్తావ్ ? ఇకనుంచీ ఈ పెద్దిరాజుగారే నీకు దేవుడు''

''నువ్వు నాకు దేవుడేంటి ?''

''మరి కట్టుకున్నవోడేకదంటే దేవుడు ?''

''ఓర్నీ నన్నెప్పుడు కట్టుకున్నావ్ ?'' — నిగ్గదీసింది పేరమ్మ.

''మరి తెల్లారేదాకా నేనేంజేత్తున్నానను కున్నావ్ ?''

''ఏం చేత్తున్నావేంటి ?''

అని అడిగిన పేరమ్మకు సమాధానంగా పెద్దిరాజు పాట అందుకున్నాడు —

''తెల్లారి కలగన్నా — పెళ్ళాడినట్టు !
గదిలోకి రాగానే — గడియేసినట్టు !
గడియగడియకీ నిన్నూ — ముద్దాడినట్టు !
పెళ్ళాడినట్టు — గడియేసినట్టు
ముద్దాడినట్టు — బంజారా — బంజారా !''

పెద్దిరాజు గడుసుతనానికి తగువిధంగానే జవాబిచ్చింది పేరమ్మ —

''తెల్లారి కలగన్నా — నీ తెలివి తెల్లారినట్టు !
గదిలోకి రాగానే — నే గరిటె తిరగేసినట్టు !
తిరగేసి మరగేసి—నీ దుమ్ము దులిపేసినట్టు !
తెల్లారినట్టు — తిరగేసినట్టు !
దులిపేసినట్టు — బంజారా — బంజారా !''

పెద్దిరాజు మళ్ళీ అందుకున్నాడు.

''నునులేత నీ బుగ్గ — కొనగోట నేనొక్క
సీకట్లో నెలవంక సిగురించినట్టు.''

అతని ఉబలాటానికి కళ్ళెంవేసింది పేరమ్మ—

''ముప్పేట ముడికాస్తా—మూడేళ్ళకొడుకయ్యి
మనముద్దుకోహద్దు పెట్టేసినట్టు !
బంజారా !''

వేటూరి రచించిన పై గీతానికి సుమధురంగా సంగీతం సమకూర్చారు చక్రవర్తి. ప్రేయసీ, ప్రియులుగా కవిత, నూతన్‌ప్రసాద్ నటించిన ఈ రసమయ సన్నివేశం కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ వర్ణ చిత్రం — 'ప్రెసిడెంటు పేరమ్మ' లోది. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రానికి రచన — దాసం గోపాలకృష్ణ, సంగీతం — చక్రవర్తి, ఛాయ — జి. కె. రాము.

గోకిన రామారావు, రాజబాబు, రమాప్రభ, మంజుభార్గవి, రమణమూర్తి, సారథి, సాక్షి రంగారావు, కె. వి. చలం, భీమరాజా, సిహెచ్. కృష్ణమూర్తి తదితర తారాగణం నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత శ్రీ డి. వి. యస్. రాజు.

# అందరికి అందని మోహన్‌బాబు !

ఒకప్పుడు ఆర్. నాగేశ్వరరావు తెలుగు విలనచిత్రరంగంలో అద్వితీయ విలన్‌గా ప్రజలచేత ఎలా కీర్తింపబడ్డారో ... యిప్పుడు అదే రీతిలో మోహన్‌బాబు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటున్నారు.

చాలా తక్కువ వ్యవధిలో, మోహన్‌బాబు యింత ఎదగడానికి కారణం ... కృషి, దీక్ష, పట్టుదల.

అందమైన విగ్రహంతోబాటు, వాచకంలో ఒక అందమైన పొరవడిని అలవాటుచెయ్యడం .. మోహన్‌బాబుకు యస్సెట్‌గా పరిణమించింది.

తన యింట్లో దేవతామూర్తులతోబాటు ... మానవతామూర్తులయిన యిద్దరిని ప్రతిరోజూ మోహన్‌బాబు పూజించడాన్ని .. ఈ కలం కళ్లారా గాంచింది. ఆ యిద్దరు ఎవరన! శ్రీ దాసరి .. శ్రీమతి పద్మావతీ నారాయణరావు

## తమిళరంగ ప్రవేశం

స్వర్గీయ చిన్నప్పదేవర్ మోహన్‌బాబుకు తమిళరంగంలో అవకాశం యిచ్చి . మనసారా దీవించారు. ఈరోజున తమిళరంగంలో మోహన్‌బాబు కావాలి అని చాలామంది అడగుతున్నారు. కానీ, మోహన్‌బాబు వాళ్లకు అందని వాడయ్యాడు. కారణం . తెలుగులో బిజీగా వుండడం

## కృతజ్ఞత !

జీవితాంతం యిద్దరికి ఋణపడివుంటాను, అన్నారు మోహన్‌బాబు. ఒకరు శ్రీ దాసరి, మరొకరు శ్రీ బాబ్జి.

ఒకప్పుడు మోహన్‌బాబును "అమ్జాద్‌ఖాన్" అని వ్రాస్తే...ఈ కలాన్ని ఎందరో విమర్శించారు.

'నామాల తాతయ్య'లో ఒక దృశ్యం



శ్రీచిత్ర ప్రొడక్షన్స్ నెం. 2 లో కమలహాసన్

# సినిమా

అది నిజము అని అందరూ అంగీకరించడానికి (అమ్జాద్) కొద్దిమాసాలు మాత్రమే పట్టింది. ప్రస్తుతం మోహన్‌బాబుకు ఎన్ని చిత్రాలు వున్నాయి అనడంకంటే ఎన్నిట్లో లేరు అని చెప్పడం తేలిక ఎందుకంటే ... దాదాపు నిర్మాణంలో వున్న అన్ని చిత్రాలలో మోహన్‌బాబు నటిస్తున్నారు

## మనిషిలో వచ్చిన మార్పు

పరిశ్రమలో ప్రవేశించిన రోజులలో మోహన్‌బాబు ఎక్కువగా మాట్లాడి... అనవసరంగా కొందరి శాపానికి గురిఅయ్యారు కానీ, యిప్పుడు మోహన్‌బాబు ఎంతో మారారు మితంగా మాట్లాడడం, తనవరకే చూసుకోవడం



## మోహన్‌బాబు నటిస్తున్న చిత్రాలు

శ్యాంప్రసాద్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న "విజయ", శ్రీ లక్ష్మినరసింహ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న "పెద్దిల్లు - చిన్నిల్లు", శ్రీ శక్తి సినీ ఎంటర్‌ప్రైజస్ నిర్మిస్తున్న "కెప్టెన్ కృష్ణ". త్రిమూర్తి కంబైన్స్, తారకప్రభు ఫిలింస్, దేవర్ ఫిలింస్, లక్ష్మి ఫిలింస్ కంబైన్స్, రవీంద్రా ఫిలింస్, శ్రీ చిత్ర, అన్నపూర్ణా స్టుడియోస్ చిత్రం, గాక శ్రీ దాసరి చిత్రీకరణలో తయారయ్యే అన్ని చిత్రాలు.

## ముగ్గురికి మాట యిచ్చిన దాసరి

అగ్రదర్శకుడు శ్రీ దాసరి ముగ్గురికి తన మనసులోని నిశ్చితాభిప్రాయాన్ని వెల్లడించారు. సంవత్సరానికి ఒక చిత్రం ఆ ముగ్గురికి తప్పనిసరిగ చెయ్యడానికి ఆయన నిర్ణయించారు

ఎవరండీ ఆ ముగ్గురు ? అని శ్రీ దాసరిని అడిగాను

విజయమాధవీ పిక్చర్స్, లక్ష్మి ఫిలింస్ కంబైన్స్, శ్రీ లలితా ఎంటర్‌ప్రైజస్. మార్చి.. ఏప్రిల్ ... మే శ్రీ వడ్డె రమేష్‌కు, ఆగస్టు ... సెప్టెంబర్ ... అక్టోబర్ శ్రీమతి అనురాధాదేవికి, నవంబర్ ... డిశంబర్ శ్రీ జగదీష్‌చంద్రప్రసాద్‌కు కేటాయించినట్టు తెలిసింది

## ప్రియబాంధవికి తమిళ దర్శకుడు

శ్రీపతి ఫిలింస్ రంగులలో నిర్మిస్తున్న "ప్రియబాంధవి" చిత్రానికి దర్శకుడు మారాడు అని పాఠకులకు తెలిపాను. తమిళ చిత్ర రంగంలో ప్రతిభావంతుడుగా రాణిస్తున్న దుర్రైగారిని (తెలుగు వ్యక్తి) ఎంపిక చేసినట్టు, నిర్మాత శ్రీపతిరావు తెలిపారు.

ఫిబ్రవరిలో ఒకే షెడ్యూలులో "ప్రియబాంధవి" వర్ణ చిత్రాన్ని పూర్తిచెయ్యడానికి అనువుగా, శారదగారు తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నందుకు నిర్మాత శ్రీపతిరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ చిత్రానికి రంగనాథ్ ... కాంతారావు ... ధూళిపాళ ... ముక్కామల ... పండరీబాయి ... నాగేష్ ... విజయభాను ముఖ్య తారాగణం.

ఈ చిత్రం యొక్క సాంకేతిక శాఖలను పెండ్యాల, శ్రీశ్రీ, వరదారెడ్డి, గోపాల్‌రెడ్డి, చిన్ని వేంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు.

## విదేశాలలో చిత్రనిర్మాణ ప్రయత్నం

శ్రీపతి ఫిలింస్ అధినేత శ్రీపతిరావుగారికి ... విదేశాలలో చిత్రం నిర్మించే పుద్దేశ్యం వుంది. ఆయనకు అమెరికాలో అన్ని వసతులు (చిత్ర నిర్మాణానికి) చేసిపెట్టే బంధువులు ..స్నేహితులు వున్నారట

దైవం అనుకూలిస్తే, శ్రీ అక్కినేని ... శ్రీమతి శారద ... శ్రీదేవిలతో ఓ భారీ రంగుల చిత్రాన్ని అమెరికాలో నిర్మించాలన్న నిర్మాత శ్రీపతిరావుగారి ఆకాంక్ష నెరవేరాలని ఈ కలం కోరుకుంటూంది.

— శ్రీనివాస్ ★



'అల్లరి వయసు'లో జయచిత్ర, కాంతారావు

# పాకిస్తాన్ సినిమా

## పేదల జీవితం గురించి చిత్రం.

పాకిస్తాని చలనచిత్రరంగంలోని యువతరం దర్శకులలో సీనియర్ జంషూఖతార్ చలనచిత్రాలకు సాంఘిక లక్ష్యం వుండాలని ఆయన అంటాడు. పేదప్రజల స్థితిగతులను వివరించే ఒక చిత్రాన్ని ఆయన ప్రారంభించాడు. తల దాచుకొనడానికి నివాసం లేనట్టి పేదలు కొన్నిచోట్ల మట్టితో ఇళ్ళు కట్టుకొని నివసించుతూంటే వారిని అక్కడనుంచి తొలగించడానికి సంపన్నులూ, బడా భూస్వాములూ యత్నిస్తున్నారని ఆ యువదర్శకుడు అన్నాడు.

ఇలాంటివారు అలా తయారుకావడానికి దోహదంచేసిన సాంఘిక ఆర్థిక పరిస్థితుల జోలికి ఆయన పోడట. అమాయకులయిన ఆ పేదలకు నిలువ నీడలేకపోయినా వారు ఎన్ని ఇక్కట్లు పడుతున్నదీ మాత్రమే ఆయన చిత్రిస్తాడట. బ్రతికే హక్కు, కనీసావసరాలను పొందే హక్కు మానవులందరకూ కలదని ప్రజలకు విశదం చేయడమే తన చిత్రం లక్ష్యం అని ఆయన చెప్పాడు

## జె. సి. ఆనంద్ స్మారక స్వర్ణపతకాలు

కీర్తిశేషుడు జె సి ఆనంద్ పాకిస్తాన్‌లోని ప్రముఖ చలనచిత్ర నిర్మాతలలో ఒకరు. ఆయన చలనచిత్ర పంపిణీదారుకూడా. ఆయన పేరిట రెండు స్వర్ణపతకాలను ఏర్పాటుచేయాలని పాకిస్తానీ చలనచిత్ర విమర్శకుల సంఘం నిర్ణయించినట్లు ప్రకటితమయినది

జె సి. ఆనంద్ స్వర్ణపతకాలు అని వాటి పేర్లు. వాటిలో ఒకదాన్ని చలనచిత్రరంగంలో పేరు సంపాదించిన వ్యక్తికీ, రెండవదాన్ని చక్కగా చదువుకొని మంచి మార్కులు సంపాదించే ఉత్తమ విద్యార్థికీ ఆ సంఘం బహూకరిస్తుంది. విద్యార్థికి స్వర్ణపతకంతోపాటు రొక్కం కూడా లభిస్తుంది.

## నటి అసీఫా ఆరోపణలు

చలనచిత్రరంగం నుంచి వైదొలగాలని లాహోరు నటి అసీఫా నిర్ణయించింది నిర్మాత, దర్శకుడు అయిన అఫూహసాన్ ఇంటిసాల్‌తో ఆమె వివాహం యిటీవల జరిగినది. తన నివాసంలో ఆమె కాక్‌టెయిల్‌పార్టీ పానీయాల విందును ఏర్పాటు చేసిందనే ఆరోపణతో ఆమెతోసహా కొందరు నటీనటులను పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ఆ తర్వాత చలనచిత్రరంగం నుంచి తాను వైదొలగాలని నటి అసీఫా నిశ్చయించుకొన్నది.

ఆమె తరఫున విడుదలయిన పత్రికా ప్రకటన ప్రకారం పోలీసులు ఆమె ఇంటిపై దాడి చేసినప్పుడు అక్కడ నూతన సంవత్సర వేడుకలేమీ జరగడం లేదట. తన భర్త నిర్మించుతున్న ''వయా తెహజీబ్'' చిత్రంలో నటిస్తున్నవారిని

'వింత మనుషులు'లో ప్రమీలారాణి, జగన్ మోహన్.



పోలీసులు అరెస్టు చేశారట. పోలీసులు దాడిచేసిన సమయాన వారు డ్రాయింగ్‌రూమ్‌లో ఆ చిత్రం స్క్రిప్టును పరిశీలించుతున్నారట. ఒక షూటింగ్ షెడ్యూల్‌ను తయారుచేసుకొనే నిమిత్తం ఆ యూనిట్ సభ్యులు అక్కడ సమావేశమయినారట.

పోతే అక్కడ మహిళలు ఎందుకు వున్నారంటే ఆమె యిలా చెప్పింది: ''నాతో ఇంటి సంగతులు మాట్లాడేందుకు అదే భవనంలో మరొక గదిలో వారు సమావేశమయినారు.'' ప్రజలలో పోలీసులంటే సదభిప్రాయాన్ని పెంపొందించే నిమిత్తం ఒక అభియోగంలో అక్రమంగా తనను ఇరికించారని ఆమె ఆరోపించింది. కాబట్టి చలనచిత్రరంగం నుంచి వైదొలగాలని తాను నిశ్చయించుకొన్నట్టు ఆమె చెప్పింది.

## లాహోరు సినిమా ప్రదర్శనశాలల స్థితి

లాహోరులోని సినిమా ప్రదర్శనశాలలో చాలా సినిమాహాల్సు అవసరమయిన సౌకర్యాలు కల్పించకుండా ప్రేక్షకులవద్ద 'ఎ' క్లాస్ రేట్లు వసూలుచేస్తున్నాయి. లాహోరులో మొత్తం 70 సినిమాహాల్స్ వున్నాయి. 'సి' క్లాస్ సౌకర్యాలయినా లేకపోయినప్పటికీ వాటిలో 50 సినిమా ప్రదర్శన శాలలను 'ఎ' క్లాస్ హాల్స్‌గా నిర్ణయించారు. ఇక వాటిలోని ఫలహారశాలలు కూడా ప్రేక్షకులవద్ద అధికరేట్లు వసూలుచేస్తున్నాయి. వాటిలోని తినుబండారాలన్నీ కల్తీచేసినవీ, నాసిరకం. ఇంతేకాదు — వాటిలో పనిచేసే సిబ్బంది ప్రేక్షకుల పట్ల ఎట్టిమర్యాద చూపించరు. టిక్కెట్లను అధికధరలకు అమ్మడానికి వారు అనుమతించరు కానీ, కొత్త సినిమా విడుదలయినప్పుడల్లా బ్లాక్‌మార్కెట్‌లో టిక్కెట్లు అమ్మే ప్రత్యేక ఏర్పాట్లున్నాయి.

## సెన్సార్ ఇన్‌స్పెక్టర్లు

సెన్సార్ నిబంధనలను చలనచిత్ర నిర్మాతలు ఉల్లంఘించకుండా చూచే నిమిత్తం పాకిస్తాన్ అంతటా దాదాపు యాభైమంది గౌరవ సెన్సార్ ఇన్‌స్పెక్టర్లు నియమితులు కానున్నారు. పాకిస్తాన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సెన్సార్స్ చెయిర్‌మన్ అన్వర్ అబ్బాస్ అన్సారీ ఈ సంగతి చెప్పారు. సెన్సార్ బోర్డ్ చలనచిత్రాల నుంచి తీసేసిన భాగాలను ఈ ఇన్‌స్పెక్టర్లకు సప్లయి చేస్తారు. వాటిని దగ్గరపెట్టుకొని ఇన్‌స్పెక్టర్లు చలనచిత్రాలను తనిఖీచేస్తారు. మన దేశంలో కూడా యిలాంటి ఏర్పాటుచేసే అవకాశం లేదా!

## ఫిలిమ్ పరిశ్రమలో సంక్షోభం

చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాన్ని పరిశీలించి, దాన్ని పరిష్కరించే ఉపాయాలను సూచించే నిమిత్తం పాకిస్తాన్ చలనచిత్ర నిర్మాతల సంఘం ఒక కమిటీని నియమించింది. షరీఫ్ నయ్యర్ ఆ సంఘానికి కన్వీనర్.

1977 లో కంటే ఎక్కువ చిత్రాలు (95)

[38 వ పేజీ చూడండి]


# పెరుగుతున్న సంవత్సరాలు

# కాల్షియం-శాండోజ్ సంవత్సరాలు










పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి

విటమిన్ సి, డి మరియు బి$^{12}$తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్లల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.


## కాల్షియం-శాండోజ్®

### గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

# అయినవాళ్ళు

## పి.వి.బి. శ్రీరామమూర్తి



పెట్టుకున్న పి. ఎఫ్. లోన్‌కి కారణం సరియైనది కాదంటూ గ్రాంటు చెయ్యకుండా పై ఆఫీసు వాళ్లు త్రిప్పికొట్టేసరికి రామచంద్రం ముఖం పాలిపోయింది కొంతసేపు తరువాత పూర్తిగా నల్లబడిపోయింది. వేసవి సెలవలకి అలా తిరిగి రావాలనుకున్న తన పథకం భావకారిపోయింది బండెడు సంతోషంతో జనవరి నుంచి మే నెల కోసం ఎదురుచూస్తున్న జానకికీ విషయం తెలిస్తే బాధపడుతుంది. పరుగెడుతున్న గుర్రానికి కాళ్లు తెగకోసినట్లవుతుంది. పై ఆఫీసు వాళ్లమీద రామచంద్రానికి పీకమొయ్యా కోపం వచ్చేసింది. ''వెధవలు. మా డబ్బు మాకవ్వ ఇయ్యటానికింత పొగరా ?... వీళ్ల బాబుగారి సొమ్ములాగ ఎంత తిప్పుతారు ?... కుక్కని తిప్పినట్లు.'' లోపల అనుకోబోయి పైకే అన్నాడు గట్టిగా. స్టాఫ్ రూంలో ఏవో పేపర్లు దిద్దుకుంటున్న శర్మ, ''ఏమిటోయ్! ఏమయిందీ ?'' అన్నాడు. విషయం వివరించాడు రామచంద్రం. ''నే చెప్పలా ? వాళ్లకో పదో పరకో పడేయందే పని కాదనీ !'' కళ్లజోడు తీసి పొడుం గట్టిగా పీల్చి అన్నాడు శర్మ. ఆ మాటకి శర్మమీద విరుచుకుపడబోయిన రామచంద్రం విరుచుకుపడలేదు. శర్మకి పై ఆఫీసు వాళ్లతో బాగా పరిచయం ఉంది. అందునుంచి తనద్వారా కాకుండా ఏ పనీ జరగనివ్వడని స్టాఫులో అందరూ అంటారు. వస్తూన్న కోపాన్నీ, దుఃఖాన్నీ దిగమింగుకొని, ''మరయితే ఇప్పుడవుతుందా ? ఆ పదో, పరకో వాడి ముఖాన కొడితే.'' ఆశతో అన్నాడు.

''ప్రయత్నించాలి !'' మళ్లీ తన పనిలో మునిగిపోతూ అన్నాడు శర్మ. శర్మతో తనకు ఏడేళ్ల పరిచయం. శర్మని టీచరు పోష్టులో ఉంచారుకాని... నిజానికతను క్లర్కు పోష్టులో ఉండాల్సినవాడు. ఇంకా చెప్పాలంటే ఏ తాలూకాఫీసులోనో ఉండాల్సినవాడు అందునుంచి ఆఫీసు విషయాలన్నీ తనే స్వయంగా చూస్తుంటాడు కాని — ఏ పనీ పేచీలేకుండా చెయ్యటం అతని కలవాటులేదు అయితే ఒక విషయం మాత్రం చెప్పుకోవాలి. తక్కిన కొంతమందిలాకాకుండా డబ్బు తిన్నా పని చేస్తాడు చేయిస్తాడు అందుకే శర్మని పరోక్షంలో తిట్టినా, ప్రత్యక్షంగా ఏమీ అనలేరు. ప్రాధేయపడతారు. అలా ప్రాధేయపడే ముందు మాత్రం శర్మ ఇలానే బిర్రబిగుస్తాడు. మరో కొంత ఎక్కువ లాగటానికి.

''మరలా అంటే వీల్లేదు. మీరెళ్లి పని జరిగేటట్టు చూడాలి. డబ్బు చాలా అవసరం ఉంది. ముఖమాటం లేకుండా ఎంతో చెప్పండి. ఇప్పుడే ఇచ్చేస్తా, హిందీ మాష్టారి దగ్గర తీసుకుని.'' అని రామచంద్రం అనగానే శర్మ దిద్దుతున్న పేపర్లు దిద్దటం మానేసి, కట్టకట్టేసి కొంతసేపు నానుస్తూ, ''మొదటే మీరా పని చేస్తే బాగుండేది వాళ్లని ఒప్పించటం కష్టం. అయినా ప్రయత్నిస్తా ఓ ఇరవై ఇవ్వండి. రామ్మూర్తి బి. ఇడి. అప్‌గ్రేడ్ విషయం కూడా కనుక్కోమని బ్రతిమాలుతున్నాడు. పనిలో పని. రేపు శనివారం వెళ్లి చేయించుకొచ్చేస్తా.'' అన్నాడు.

రామచంద్రానికి నాలుగొందలు పి.ఎఫ్ లోనుకి ఇరవై రూపాయలు కట్నం ఇచ్చుకోవటం కష్టమే అనిపించినా ఆ పరిస్థితుల్లో ఇష్టంగానే భావించాడు మారు మాటాడకుండా హిందీ మాష్టార్ని అడిగి ఇరవై రూపాయల నోటుని శర్మ చేతిలో ఉంచాడు.

రామచంద్రానికిలాటి విషయాలు బొత్తిగా నచ్చవు. అయినా ఇది తప్పనిసరి పరిస్థితి. మెరిసే జానకి కళ్లు నిరాశతో వాలిపోరాదు. ఎనిమిదేళ్ల తన సాహచర్యంలో — ఆలోచించి చూస్తే తనవల్ల జానకి ఏం సుఖపడలేదనే చెప్పాలి. లేచిన దగ్గర్నుంచీ తనకీ పిల్లలకీ, అత్తమామలకి ఊడిగం చేసే సరికే జానకికి సరిపోతుంది. మరో సుఖంలేదు. మరో ఆనందంలేదు. వినోదంలేదు. అప్పుడు ఏదో చిరాకుతో తను ఛర్రుమంటాడు. ఏదో మిషతో అమ్మ సాధిస్తుంటుంది. పిల్లలు అదికావాలీ, ఇది కావాలీ అని గోల చేస్తుంటారు. వీటన్నిటినీ పాపం జానకే భరించాలి. అయినా వీలయినంతవరకూ ముఖంలో విసుగుదలని కనిపించనివ్వదు. అలాటి జానకి సంవత్సరం క్రితం ఓ రాత్రి తనతో అంది. ''బొత్తిగా బోరుగా ఉంది. ఈ సారి వేసవికి ఎక్కడికయినా తిరిగి వద్దామండీ.'' అని అన్నప్పుడు కళ్లల్లో కనిపించని భయం కనిపించింది. కానీ...గత సంవత్సరం చెల్లెలి పెళ్లి. ఎక్కడికి వెళ్లటానికీ వీలులేకపోయింది. ఈ వేసవి కయినా జానకికి కాస్త రిలీఫు కలిగించకపోతే లాభంలేదు. కన్నవారి వల్లా...కట్టుకున్న వారివల్లా కూడా జానకి సుఖానికి నోచుకోలేకపోయింది. కట్నం విషయంలో పేచీ వచ్చి

మామగారికీ తనతండ్రికీ పెద్ద జట్టీయే జరిగింది తరువాత నెలరోజుల్లో వాళ్లిస్తామన్న డబ్బు నాన్న ముఖాన కొట్టినట్టే కొట్టి వెళ్లిపోయారు. అక్కణ్ణించి తనని కాకపోయినా, జానకినయినా వాళ్లో పండుగకీ పిలవలేదు తొలి కాన్పుకి తీసు కెళ్లటానికి వాళ్లొచ్చినా జానకి పౌరుషంతో వెళ్ల టానికంగీకరించ లేదు. "తండ్రికి డబ్బు మిగిల్చేందుకు నంగనాచి ఇన్ని వేషాలేస్తోంది." అని తన తల్లీ తండ్రీ సూటిపోటి మాటలన్నారు. వాటన్నిటినీ ఓర్మితో దిగ మింగుకొని రగులుతున్న మంటల్ని గుండెల్లోనే చల్లార్చుకుని ఆ రాత్రి తన అక్కున చేరి వెక్కివెక్కి ఏడ్చేసింది జానకి. ఆ విషయం తల్చుకుంటే ఇప్పటికీ రామచంద్రానికి గుండె తరుక్కుపోతుంది.

వెనకటికో వెర్రిబాగులాడు దరిద్రాన్ని భరించలేక అప్పుకోసం ఓ ధనవంతుని దగ్గర కెళ్లాట్ట. ఆ ధనిక మహారాజతన్ని జోక్ చేసాడట 'సముద్రంలో రత్నాలూ...ముత్యాలూ ఉంటాయి పోయి తెచ్చుకో. అమ్ముకో.' అని అనటమే తడవుగా మరోఆలోచన లేకుండా సముద్రానికి ఎరుగెత్తాట్ట. పెద్ద కెరటం వస్తే కళ్లు మూసుకుని కూర్చుండి పోయాడట. అతడి ఉద్దేశ్యం ఏమంటే సముద్రంలో రత్నాలూ.. ముత్యాలూ కుప్పలుగా ఉంటాయని వాటిని తెచ్చుకొని పెద్ద వ్యాపారం చేసి గొప్ప ధనికుడయిపోవాలని. తీరా కెరటం లోపలికీడ్చేస్తుంటే రత్నాలూ ముత్యాలూ ఊసే మరచిపోయి, కాళ్లూ చేతులూ గిలగిలా తన్నుకుని ఒడ్డున పడేదెలాగా అని ఆలోచించాడట.

రామచంద్రానికీ కథ చాలా చిన్నతనంలోనే తాత చెప్పగా తెలుసు. ఇప్పుడనుకుంటాడు రామచంద్రం. ఆ వెర్రిబాగులవాడూ తనలాటి వాడేనని.

ఎందుకంటే —

పదిహేనేళ్ల వయస్సులో రామచంద్రానికి జీవితం చాలా అందంగా విరిసిన హరివిల్లులా కనిపించేది. భవిష్యత్తు బంగారంలా కనిపించేది. కలలు కమ్మగా వచ్చేవి.

కాని —

పదిహేనో సంవత్సరంలోనే తన ఇరుకు జీవితంలో సమస్యల గోడలకి గుద్దుకుని నెత్తి బొడిపి కట్టినప్పుడు వాస్తవం గుర్తుకొచ్చింది. అప్పుడే డాక్టరు కోర్సు చదవాలన్న తన ఉబలాటాన్ని పరిస్థితులు అణిచేసి టీచరు ట్రయినింగ్‌లోనికి విరిచికట్టి తోసేసాయి. అప్పుడే రామచంద్రానికి తొలిసారిగా జీవితంమీద విరక్తి పుట్టింది. రాత్రుళ్లు కొన్నాళ్లు — నిద్రపోయేముందు ఎవరికీ తెలియ కుండా చాలాసేపు ఏడ్చేవాడు. అప్పుడే ఓ రాత్రి తనని గుర్తించిన మిత్రుడు తనని చాలాసేపు ఓదార్చి వేదాంతిలాగా మధ్యతరగతి బ్రతుకుల్లో వాస్తవాల్ని బోధించాడు. అక్కడితో మనసు కుదుటపరుచుకున్నాడు. మనసులో కోరిక బలవంతంగా నరికేసుకున్నాడు. అప్పుడే రామచంద్రం తొలిసారిగా 'ఆత్మహత్య' చేసుకొన్నాడు.

ఉద్యోగంలో చేరిన్నుంచీ రామచంద్రం నెత్తిన బోలెడు బరువు పడింది. తన సర్వీసులో ఒక కూతురికి మాత్రమే పెళ్లి చెయ్యగలిగిన తండ్రి ఇద్దరు కూతుళ్ల పెళ్లికెదిగి కూర్చునేసరికి తను రిటయిరయి కూర్చున్నాడు. అయినవాళ్లెవరూ ఆ పరిస్థితుల్లో 'ఈ కుటుంబాన్నంతా ఎలా సాక్కొస్తావు ?' అని సానుభూతికయినా అనలేదు. అప్పటికి రామచంద్రానికి పెళ్లి వయసు దాటిపోయే టైం వచ్చేసింది. అయినా రామచంద్రం డిగ్రీలు చదువుతున్న తమ్ముళ్లిద్దరి చదువు పూర్తయితే కాని పెళ్లి చేసుకోదలచుకోలేదు. తరువాత ఒక తమ్ముడు తనలాగే టీచరయినా, మరో తమ్ముడు అత్తవారు కాస్త గట్టివారవటంవల్ల మంచి ఉద్యోగమే సంపాయించాడు.

ఎటొచ్చీ రామచంద్రానికే అనుకున్నదేదీ అను కున్నట్టు జరగలేదు. తన మెడిసిన్ చదవాలన్న కోరికని వివరించి మేనమామ సహాయాన్ని అర్థిస్తే తన దగ్గర బాగా డబ్బుండీ పైసా లేదన్నాడు. అప్పుడే మేనమామ కూతుర్నెట్టి పరిస్థితుల్లోనూ చేసుకోకూడదని నిర్ణయించేసుకున్నాడు. కాని తన మీద మనసు పడిన మేనమామ కూతురు జానకిని కన్నీటితో చూడలేకపోయాడు. కరిగిపోయాడు. నిర్ణయం మార్చేసుకున్నాడు. పంతాలతో ఆడపిల్ల జీవితాన్ని నరకం చెయ్య కూడదనుకున్నాడు.

మేనమామ తన కూతుర్ని చేసుకోమని అడగ టానికొచ్చినపుడు రామచంద్రానికీ, తండ్రికీ చాలా సేపు ఘర్షణ జరిగింది. ఆరువేలకి పైసా కట్నం తక్కువ చేస్తే తనీ పెళ్లిజరగనివ్వనన్నాడు తండ్రి పైసా కట్నమే వద్దని రామచంద్రం. చివరిగా తండ్రి తన మెడలో మెత్తని ఉరి బిగించి సాధించాడు "సరే. నీ ఇష్టమే కానీ! పైసా కట్నం నాకవసరంలేదు సుఖపడాల్సిందీ...అను భవించాల్సిందీ నువ్వు. నేను కాదన్ను. పెళ్లి సాంప్రదాయంగా జరగాలి పెళ్లి ఖర్చులకయినా కనీసం రెండు వేలు కావాలి పెళ్లికిద్దరు చెల్లెళ్లు ఎదిగి ఉన్నారు. ఒక్కర్తి పెళ్లికయినా నీ కట్నం కావాలి. కానీ — నువ్వు కట్నం పుచ్చు కోవు. అందుమంచి దాని పెళ్లి ఆగకూడదు. దానికి పెళ్లి జరగాలి. జరగాలంటే నాలుగు వేలు కావాలి. నా దగ్గరలేదు. అందుమంచొరే అబ్బీ! నువ్వేం చేస్తావో నాకు తెలీదు. నీ పెళ్లి ఖర్చులకీ, దానికి కట్నానికి ఆరు వేలు కావాలి. ఎక్కడ తెస్తావో మరి. నెలరోజుల్లో నా చేతిలో పెట్టాలి. అంతవరకూ నీ పెళ్లి జరగదు. నువ్వేదేనా తొందర పడితే నా శవం చూస్తావు." అని చర్రున లేచిపోయాడు. రామచంద్రంకి బుర్ర తిరిగి పోయింది గొంతులో వెలంకాయ పడింది. నాలుక తడారి పోయింది. అప్పుడే అతని ఆదర్శం హరించుకొని పోయింది. ఆరువేలు కట్నానికి మేనమామకి అమ్ముడు పోటానికి గంగిగోవులా తండ్రి ముందు తలూపాడు. మనసులో కుమిలి పోయాడు. రహస్యంగా బావురుమన్నాడు. పెళ్లిలో మూడువేలే ఇచ్చి మూడువేలు అరువు పెట్టాడు మేనమామ. తండ్రి తనని పీటల మీదనుంచి లేచి పొమ్మన్నాడు. కేకలేసాడు. అప్పుడు జానకికళ్లలోకి చూసాడు. అక్కడ కన్నీటి కొలకులు కనిపించాయి. వాటిలో తన రూపం కనుపించింది. తనకీ మనసు ముద్దయి పోయింది. కన్నీరు సుళ్లు తిరిగింది. కన్నీరు చెక్కిళ్లమీదకి జారుతుంటే అభ్యర్థనగా చూసి జానకి తలదించుకుంది తండ్రి మళ్లీ కేక లేసాడు. రామచంద్రం లేవలేదు. అలా జరగటానికి వీలులేదన్నాడు. జానకి మెళ్లో మూడు ముళ్లూ వేసేసాడు. అయినా తండ్రికీ మేనమామకీ కొట్టు కున్నంత తగాదా అయింది. నెలరోజుల తరువాత మిగిలిన మూడువేలూ ఇవ్వటానికి మేనమామ ఒప్పుకున్నాడు పెద్దల ముందు

ఇన్ని కష్టాల్లో రామచంద్రం భార్యనెలా సుఖపెట్టగలనని మొదట భయపడ్డాడు. కాని — జానకి కాపురానికొచ్చిన నెలరోజుల్లో ఆ భయం పూర్తిగా పోయింది.

ఇద్దరు తమ్ముళ్లు ఫీజులు కట్టాలని ఒకేసారి వచ్చారు. రామచంద్రానికి నెత్తిమీద తాటిపండు పడినట్లయింది. తన కట్నం డబ్బులు తండ్రి దగ్గరున్నాయి. ఫీజు కట్టడానికి డబ్బుల్లేవని మూడొందలడిగాడు. తండ్రినుంచి వచ్చిన జవాబు రామచంద్రాన్ని చాలా గాయపరిచింది "అవి చెల్లెలి పెళ్లికోసం దాచాను. వాట్ని తియ్యను. ఎక్కడో అప్పు చెయ్యి. తరువాత తీర్చుకోవచ్చు" ఒక్కొక్క మాటా అని, "నిన్ను ప్రస్తుతానికి బాధపెట్టే విధంగా నా మాట కనిపించొచ్చు. కాని నిన్నింకా బాధించకూడదనే ఆ డబ్బు తియ్యదలచుకోలేదు. ఇప్పుడా డబ్బు తీస్తే మళ్లీ వెయ్యలేం." అని వెళ్లిపోయాడు తండ్రి తండ్రి మాటలు చాలాసేపు మననం చేసుకున్న రామచంద్రానికీ దానిలో ఏదో కొంత నిజం లేకపోలేదనిపించింది. ఎక్కడయినా అప్పు తేవాలన్నా కష్టమే. అప్పటికే చేసిన అయిదొందలకి వడ్డీలు కట్టేసరికి సరిపోతోంది. ఆలోచిస్తుంటే జానకి వచ్చింది. ఏమిటలా ఉన్నారని ప్రశ్నించింది. చెప్పదలచుకోలేదు రామచంద్రం ఊరుకోదలచుకో లేదు జానకి. చెప్పక తప్పలేదు రామచంద్రానికి. విన్నాక కొంతసేపు తలదించుకుంది జానకి తరువాత అంది "ఏంటి చెయ్యదలచుకున్నారు ?" అని. "అప్పు" నిర్లిప్తంగా అన్నాడు రామచంద్రం. "వద్దు" జానకి అంది. "మరి ?" జానకి నుండి ఎలాటి సమాధానం వస్తుందోనని ఎదురు చూస్తుండగా, "నేనిస్తా" అంది "నీకెక్కడిది?" ఆశ్చర్యంగా కళ్లు పెద్దవిగాచేస్తూ అన్నాడు. లేచి వెళ్లి సూట్‌కేస్ తెరచి, "ఇదిగో. ఇదెక్కడో ఉంచి డబ్బు తెచ్చి ఫీజు కట్టండి" అని గొలుసు అందించింది. రామచంద్రానికి మనసు నీరై కళ్లలోంచి ప్రవహించింది. "జానీ... వద్దు... వద్దు... నేనెక్కడో అప్పుచేస్తా. ఇది మీవాళ్లిచ్చింది నేనెలాగూ చేయించలేను. దాన్ని పాడుచేసుకోకు ఈ ఇంట్లో నువ్వు ఇలానే ఉంటే బ్రతకలేవు." ఏంటంటున్నాడో తెలియకపోయినా రామచంద్రం నోటినుండి ఆ మాటలొచ్చాయి. "తప్పు. అలా అనకండి నే చెప్పినట్టు చెయ్యండి." అని గొలుసు మళ్లీ చేతిలో పెట్టేసింది. రామచంద్రం గొలుసందుకుని జేబులో ఉంచుకున్నాడు. "చాలు. నాకీ జీవితానికింకేం అక్కర్లేదు. నన్నర్థం చేసుకునే భార్య నాకుంది. చాలు." ఉన్మాదిలాగా అంటూ

# అయినవాళ్లు

జానకిని గట్టిగా కౌగిట్లో బంధించేసాడు. కన్నీటితో జానకిని తడిపేసాడు.

"ఏంటిది ? మరీ ఇంత బేలగా అయిపోతారేం ?" చిన్న పిల్లాణ్ణి ఊరడించినట్లు జానకి రామచంద్రానికి కళ్లు తుడిచింది

ఆ తరువాత రామచంద్రం పెద్ద తమ్ముడు బి ఇడి అయి ఉద్యోగంలో చేరాడు చిన్నవాడు రౌర్కెలా స్టీలుప్లాంటులో మంచి ఉద్యోగం సంపాదించాడు అత్తగారి చలవతో. వాళ్లకి పెళ్లిళ్ళు చేసేముందు తండ్రి ముగ్గురు కొడుకుల్నీ సమావేశపరిచాడు."చూడండబ్బాయిలూ! నేను గొప్పగాచెప్పకూడదుగాని...పెద్దవాడికి నావల్లా .. మీవల్లా... కూడా నేనే చాలా ఇబ్బందులు పెట్టేసాను. నాకు తెలిసి కొంత, తెలియక కొంత నా వల్ల వాడికి అపకారం కాకపోయినా, కష్టం మాత్రం కలిగించాను. మీరింతవాళ్లయ్యారంటే దానికి వాడి మంచితనమే కారణం. అందునుంచి మీకెలాగూ కట్నం వస్తుంది కాబట్టి తలో వెయ్యి వాడికివ్వండి. అది న్యాయం. వాడిప్పుడయినా కాస్త హాయిగా ఉంటాడు. వాడూ పిల్లలుగలవాడు." అన్నాడు. రామచంద్రానికి ఆశ్చర్యం వేసింది. ఇద్దరు తమ్ముళ్లూ కొంతసేపు మౌనం వహించారు. చిన్నవాడు తలూపాడు. పెద్దవాడు "నా కట్నంతో స్కూటరు కొనుక్కోవాలనుకుంటున్నాను అన్నయ్య బాకీని తరువాత తీరుస్తాను" అన్నాడు. రామచంద్రం మనస్సు చివుక్కుమంది. "నేనింత వరకూ వీళ్లనుంచేం ఫలాపేక్ష చెయ్యలేదే ? నేనప్పుగా పెట్టాననుకుంటున్నాడా ? ఛీఛీ...తమ్ముడెంత హీనంగా ఆలోచిస్తున్నాడు ?" అనుకుంటుండగా జానకి పిలిచింది.

"చూడండి ! మీ నాన్నగారి నిర్ణయం ఏం బాగులేదు. వాళ్ల కట్నాల డబ్బు మనకెందుకు ? మనకుంటే తింటాం. లేకపోతే లేదు. మీరా డబ్బు పుచ్చుకుంటే మాత్రం నేనొప్పుకోను" చివరి మాటలంటున్నప్పుడు జానకి గొంతులో అంతకు ముందులేని కఠినత్వం కనిపించింది తన కంటే చాలా విషయాల్లో జానకి బాగా ఆలోచించగలదని రామచంద్రానికి నమ్మకం. అందుకని జానకి చెప్పిన మాటలే తండ్రితో అన్నాడు. ఆ చెప్పినపుడు తనలో నిరాశను వాళ్లకు కనిపించనివ్వలేదు. "నాన్నా! నేను వాళ్లకి చేసిందేం లేదు. మీరు వాళ్ల కట్నం డబ్బుని నాకిమ్మని చెప్పటం నాకూ... జానకికీ కూడా నచ్చలేదు. వాళ్ల హాయిగా సుఖంగా ఉండాలి. అదే నాక్కావాలి. మీక్కూడా ఇదే చెప్తున్నాను. వాళ్ల చదువుకుంటున్నరోజుల్లో వాళ్లకి మంచిబట్టలయినా కుట్టించ లేకపోయాను. నా పరిస్థితలాగేడిసింది. నా వల్ల మీకేదేనాకష్టం కలిగితే అన్యథాభావించకండి" అన్నాడు.

రామచంద్రం మాటలకి తమ్ముళ్లిద్దరూ "ఫరవాలేదన్నయ్యా !" అన్నారు. తండ్రి ఛర్రున లేచెళ్లిపోయాడు. 'అతనిదో వింత ప్రవృత్తి !' మనసులో అనుకున్నాడు రామచంద్రం. తమ్ముళ్లిద్దర్తూ ఉద్యోగంలో చేరి చాలా కాలం అయినా రామచంద్రానికి గాని, జానకికిగాని, పిల్లలకిగాని ఓ గుడ్డముక్కయినా తియ్యలేదు వాళ్ళు. తియ్యలేదని జానకిగాని, రామచంద్రంకాని ఎప్పుడూ అనుకోలేదు కూడా. పెద్ద వాడుత్తరం కూడా వ్రాయడు చిన్నవాడు మాత్రం అప్పుడప్పుడు సెలవంకోసారి వదినని పిల్లల్ని తీసుకురమ్మని వ్రాస్తుంటాడు అందుకే జానకి సంవత్సరం నుంచి, "రౌర్కెలాలో ఓ వేసవి గడుపుదాం" అని ఉబలాటపడుతుంటే కాదనలేకపోయాడు రామచంద్రం.

*  *  *

శర్మవల్లలోను గ్రాంటయి నాల్గొందలూ అందుకుని వేసవి సెలవలివ్వగానే రౌర్కెలా బయలుదేరారు రామచంద్రం, భార్యా, పిల్లలూ. తమ్ముడు, మరొకరు కలసి కారు కొనుక్కున్నారు కాని స్టేషన్‌కి కారు తీసుకుని రాలేదు. అందుకు మాత్రం కొంచెం బాధపడ్డాడు. తమ్ముడింటినిండా అందమైన సోఫాలూ, గాడ్రేజ్ బీరువాలూ, ఫర్నీచరు బోలెడుంది జానకి తనతో చెప్పకపోయినా వాటిమీద జానకి పడిన మోజుని ఆమె కళ్లు చెప్పాయి రామచంద్రానికి కాని దానిని గుర్తించనట్లే ఊరుకున్నాడు తన పరిస్థితి అలాంటిది మూడు రోజులు దాటిన దగ్గర్నుంచీ మరదలు తన పిల్లల్ని ఎప్పుడో ఒకప్పుడు కసురుకోవటమో 'ఏబ్రాసి వెధవలు' అని అనటమో జానకి గుర్తించింది సహించలేకపోయింది తనే ముందుగా జాగ్రత్తపడింది అక్కణ్ణించి... పిల్లలు సోఫాలూ, బీరువాలూ ముట్టుకోకుండా. ఒకసారి ఆఫీసు నుండి వస్తూనే తమ్ముడు మరదల్ని గాబరాచేస్తూ, "ఏయ్... ఈరోజు 'హమ్ కిసీసే కం నహీ' ఆఖ్రరోజు. అర్జంటుగా బయల్దేరు." అన్నాడు. "ఇంకా వంట కాలేదండీ !" రాగాలు తీసింది భార్యామణి. "వదినా ప్లీజ్ ! ఈ పూటకి వండేయరూ ? మీ వంట తిని చాలా రోజులయింది ఇదిగో... మా వదినగారెంత బాగా వండుతారో తెలుసా ? నీ వంట తినలేకపోతున్నాంగానీ... ఆ రోజుల్లో నేను కమ్మగా తినేవాణ్ణి హాయిగా. మరా రోజులు రావు." అని అన్నాడు.

"పోనీలేమ్మా నువ్వెళ్ళు, నేనొండుతాలే" అని జానకి అనగానే తుర్రున పారిపోయిందామె. క్షణంలో తయారయింది. ఇద్దరూ కారులో పిక్చరు కెళ్లిపోయారు. జానకి వంట చేస్తోంది. వాలుకుర్చీలో చారబడి జానకినే చూస్తున్న రామచంద్రం మనస్సు చెప్పరాని వేదనను అనుభవించింది. "తమ్ముడెంత తెలివైనవాడు ? ఇంటికొచ్చిన వదినని సినిమాకైనా బయల్దేరమనలేదు. కనీసం పిల్లల్ని కూడా. వాడూ భార్య వంటని జానకి కింత గమ్మత్తుగా అప్పచెప్పేసారు ? నిజం. వీళ్లంతా తెలివయినవాళ్లే. తనూ... జానకే తెలివితక్కువవాళ్లు" అని అనుకుని మెల్లగా లేచివచ్చి "జానీ ! నీదీ నాదీ ఒకటే జాతకం జానీ... మనమెక్కడికెళ్లినా మనం కష్టపడాల్సిందే తప్ప, మనని సుఖపెట్టేవాళ్లే లేరు. చూసావా ? తమ్ముడెంత గమ్మత్తుగా వంట నీకప్పచెప్పేసాడో ?" అన్నాడు రామచంద్రం. "మిమ్మల్ని రమ్మంటాడనుకున్నాను" అంటకన్నా మరేం అనలేదు జానకి ఆ మర్నాడు పర్మిషన్ తీసుకోమని రౌర్కెలా స్టీలుప్లాంటు పూర్తిగా భార్యా పిల్లలతో చూసాడు రామచంద్రం. మరో రోజుండి బయల్దేరిపోయారు. వెళ్లిపోతాం అని చెప్పినప్పుడు "సెలవులయిపోయాయా ?" అన్నాడు తమ్ముడు "లేదు బాబూ ! ఇంకా మా చెల్లెలి దగ్గరకెళ్లి ఇంటికి పోవాలి ఆవకాయ పెట్టుకోవాలి." జానకి తెలివిగా చెప్పింది. వచ్చేస్తున్నప్పుడు జానకి మరిది కొడుకు చేతిలో పది రూపాయలు పెట్టింది. వాళ్లకే సిగ్గొచ్చినట్లు, ట్రైన్ టిక్కెట్లు తీసేముందు "అన్నయ్యా ! డబ్బేమన్నా కావాలా ?" అన్నాడు రామచంద్రంతో అతని తమ్ముడు. 'అబ్బే వద్దురా !' అన్నాడు రామచంద్రం. అంతే ! ఆఫీసుకు టయిమయిందంటూ వెళ్లిపోయాడు. ట్రైన్‌లో ఏదో ఆలోచిస్తోంది జానకి. జానకినే చూస్తున్నాడు రామచంద్రం. ఎప్పటికీ ఏం మాటాడలేదు రామచంద్రమే అన్నాడు. "జానకీ! రమణగాడి గురించి నువ్వేం అనుకున్నావ్ ?" అని. "రెక్కలొచ్చిన పక్షి" అన్న జానకిలో గంభీరతకి నోట మాట రాలేదు రామచంద్రానికి. కొంతసేపు మాటాడ లేకపోయాడు. "నాకు తగిన భార్యవు జానకీ నువ్వు" అన్నాడు. "సరళ దగ్గర కెళ్దాం అంటావా ?" అన్నాడు మళ్లీ.

"ఓసారెళ్లొచ్చేద్దాం. చాల రోజులుగా రమ్మని గోల చేస్తోంది" అంది జానకి. "నీ ఇష్టం" అన్నాడు. తరువాత పార్వతీపురంలో దిగేసరికి 12 గంటలయింది బస్సుస్టాండు కొచ్చి 'వీరఘట్టాం' కెళ్లే బస్సులేమన్నా ఉంటాయాని భోగట్టా చేస్తే ప్రతి అరగంటకీ ఉందన్నారు. పిల్లలాకలేస్తోందని గోల చేస్తున్నారు. జానకిని భోజనం చెయ్యమంటే ఆకల్లేదంది. రామచంద్రానికీ పెద్దగా ఆకలెయ్యలేదు. దగ్గరే ఉన్నహోటల్లో పిల్లలకి భోజనాలు చేయించి వచ్చేసరికి వీరఘట్టాం వెళ్లే బస్సు సిద్ధంగా ఉంది. ఆదరా బాదరా సామాన్లు సర్దుకొని బస్సెక్కారు. బస్సు వీరఘట్టం చేరుకునేసరికి రెండున్నర దాటిపోయింది. ఎండ మండిపోతోంది. పిల్లలు దాహం దాహం అంటూ గోల చేసేస్తున్నారు. బస్సు దిగి ఇంటికెళ్లే సరికి సరళ ఒక్కసారిగా చిన్నపిల్లలా వచ్చి "అక్క వచ్చింది. అక్కొచ్చింది" అంటూ జానకిని రెండు చేతులతో చుట్టేసి "బావా ! ఇన్నాళ్లకా దయ కలిగింది ?" అంది. రామచంద్రానికి మనసు నిండా ఆనందం ఆవరించేసింది. "ఏం చేయనమ్మా! ఎప్పుడూ ఏదో చికాకులొస్తునే ఉన్నాయ్" అన్నాడు. ఆ సాయంకాలం సరళ మొగుడొచ్చాడు. పెద్దగా పలకరించలేదు సరళ వాళ్లాయన లేనప్పుడు మెల్లగా, "ఏంఅనుకోకు బావా ! ఆయనతత్త్వమే అంత" అంటే సరేనని సరిపుచ్చుకున్నా మనసులో మారుమూల అసంతృప్తి కదలక మానలేదు.

మూడురోజుల తరువాత ఓ రాత్రి నిశ్శబ్దంగా ఉన్నప్పుడు సరళ అత్తగారు సరళతో అంటోంది; "సరళా ! మీ అక్కావాళ్ళు ఎన్నాళ్ళుంటారు ? యిలా దండులాగా వచ్చేస్తే ఎలాగౌతుంది ? వాళ్ళకామాత్రం ఆలోచన వుండనక్కర్లా ? మరో రెండ్రోజులు చూడు. చూసి చెప్పెయ్ ... మనకే

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.




గవర్న్‌మెంట్ సోప్ ఫ్యాక్టరి, బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు

MCA/S-50-Tel

పరిస్థితి బాగులేదని.'' అన్న మాటలు జానకీ, రామచంద్రం కూడా విన్నారు. విని చలనంలేని మనుషుల్లా వుండిపోయారు. కొంతసేపయినాక జానకే అంది. ''ఏమండీ! రేప్పొద్దున్న బయల్దేరి పోదామండీ. మన కిళ్ళూ... వాకిళ్ళూ లేవనో... తిండిలేకనో వచ్చాం అనుకుంటున్నారేమో ... నీళ్ళంతా. ఛీ... ఛీ... సభ్యతలేని మనుషులు. ఈసారి వచ్చినా ఇంట్లోంచి కదల్ను. నానుంచి మిమ్మల్ని కష్టపెట్టేపనానవసరంగా. ఎలానూ వచ్చేసాం. కాబట్టి రేపోసారి తోటపల్లి దేవుణ్ణి దర్శించుకునిపోదాం. మీకు నమ్మకంలేదుకాని, నాకోసం రండి వెళ్దాం కోవెలకి'' అంది జానకి. జానకి మనసెంత కష్టపడిందో ఆ మాటవల్ల ఊహించుకోగలిగాడు రామచంద్రం. 'అలాగే' అన్నాడు. మరునాడు నాలుగ్గంటలకే జానకి రామచంద్రాన్ని లేపేసి పిల్లలకి స్నానాలు చేయించేసి ప్రయాణానికి సిద్ధమయిపోయింది. సరళ ఒక్కపూట ఉండమని కన్నీరు దించుకున్నా జానకి ఉండకపోవటం రామచంద్రానికి ఆశ్చర్యం వేసింది. అయినా ఏం మాటాడలేదు. తోటపల్లిలో దిగి శ్రీనివాసుణ్ణి దర్శించి సత్యం మెట్లమీద కూర్చుని కొబ్బరికాయ కొడుతుంటే జానకి అంది. ''ఏమండీ! ఈ నాలుగొండలూ ఉంటే హాయిగా మరో ఖర్చు గట్టెక్కును. మరెప్పుడూ అయినవాళ్ళ దగ్గరకంటూ వెళ్ళరాదు సుమండీ!'' అంటుంటే ''అలాగే'' అంటూ కొబ్బరికాయ ముక్కని ఒలుస్తున్నాడు. ఇంతలో ''ఓహో! చంద్రం అన్నయ్యా!'' అంటూ తమదగ్గరకెవరో దంపతులు రావటంతో కళ్ళెత్తి ఆశ్చర్యంగా చూసింది జానకి.

''హల్లో! సీతా...ఎక్కడ? ఎక్కణ్ణించిలా?'' అన్నాడు కొబ్బరికాయముక్కని పట్టుకొని. ఇదంతా చూస్తూ ఆశ్చర్యపోతున్న జానకిని ''ఒదినా! నా గురించి మా చంద్రం ఎప్పుడూ చెప్పనేలేదా? అవున్లే. ఎందుకు చెపుతాడు? పెద్దవాడయిపోయాడుగా! అన్నట్టు... చెప్పటం మర్చిపోయాను... వీరు మీ అన్నయ్య. పేరు మురళీకృష్ణ. ఇతనిగురించే నేను చెప్తుంటాను. చంద్రం అన్నయ్యని నా క్లోజ్ ఫ్రెండు. ఇప్పుడుత్తరం అయినా వ్రాయని రాయని భాస్కరుడు.'' అని అంతలోనే భర్తవేపు తిరిగి పరిచయం చేస్తున్న సీతని చూచి ఆశ్చర్యంతో

# అయినవాళ్ళు

మునిగిపోయింది జానకి. అందరూ నవ్వారు సీత మాటలకి.

''జానకీ! ఇదిగో. ఈవిడే సీత. నా పెళ్ళికి రాలేదులే. అందుకే నీకు తెలియదు.'' అని ఇంకా రామచంద్రం అంటూండగానే ''సాధించేసావ్‌గా! నా పెళ్ళికి రాకుండా. మేం పార్వతీపురంలో ఉంటున్నామన్న విషయమే గుర్తులేదా?'' అని సీత అన్నంతవరకూ రామచంద్రానికా విషయం గుర్తురాలేదు. ''సారీ. సీతా! నిజంగా నాకు గుర్తులేదు. ఏంటో... చాలా చిరాకెత్తిపోయా. మొన్న పార్వతీపురంలో దిగాంకూడా.'' ఎపాలజీ చెప్పుకుంటున్నట్లు అన్నాడు.

''సర్లే. మీ అన్నయ్యని సాధించాలంటే అలా రోడ్డుమీదకి తీసుకుపోయి నిలబెట్టి సాధించుకో. నేనూ మా చెల్లీ పోతాం. పదమ్మా.'' అన్నాడు మురళీకృష్ణ.

''అబ్బ. మీ చెల్లెమ్మ కందిపోతుందనా?'' అని ''పదండి. బస్సొచ్చేస్తోంది.'' అని, ''ఇంకోసారి వస్తామండీ ప్లీజ్. పిల్లలు...'' అని జానకి ఇంకేమో అనబోతుంటే ''వీల్లేదు. ముందు పదండి'' భార్యాభర్తలిద్దరూ కసిరినట్టుగా అని బస్సుకోసం పరుగెత్తారు. ఇంటికెళ్ళాక సీత చేసిన ఆర్భాటం మండిపోతున్న హృదయానికి చల్లని మందులా అనిపించింది. మురళీ రామచంద్రం కబుర్లలో పడిపోయారు. సీత వాళ్ళ హైస్కూలునాటి కబుర్లు చెపుతోంది జానకితో. అన్నీ వింటూ కళ్ళప్పగించి ఉండిపోయింది జానకి. సీతావాళ్ళూ కాస్త డబ్బున్న వాళ్ళకున్న అన్ని హంగులతో వున్నారు. కానీ వాళ్ళలో వెదికి చూసినా ఎక్కడా గర్వం కనిపించలేదు. చెప్పలేని ఆప్యాయతా ... అభిమానం మాత్రం కన్పిస్తోంది. ఒక్కసారి తమవాళ్ళంతా వికృతరూపాల్తో కనిపించినట్లయింది. సీత ఏమిటో మాటాడుతోంది. సీత జానకి ఆఖరి కొడుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుని అన్నం తినిపిస్తోంది. ''ఎప్పట్నించో రావాలనుకుంటున్నాం. ఈయనకి సెలవు కుదరటంలేదు. దసరా సెలవలకొస్తాం లెండి'' అంటోంది. అని ఏదో ఆలోచిస్తోన్న జానకిని చూసి ''ఏమిటీ! అలా కూర్చుండి పోయారు? ఏంటాలోచిస్తున్నారు?'' అనటంతో సిగ్గుపడిపోయి ''అబ్బే, రాత్రి సరిగా నిద్రలేదు. కళ్ళమీద నిద్ర ముంచుకొచ్చేస్తోంది.'' అనగానే ''సారీ! పిల్లల భోజనాలవగానే మంచాలేసేస్తా. హాయిగా పడుకుందురుగాని. సాయంకాలం కబుర్లు చెప్పుకుందాం.'' అనేసరికి జానకికి మరీ సిగ్గనిపించి ''అబ్బే, ఫరవాలేదండీ! అదేమిటి? నే తినిపిస్తా లెండి,'' అంటున్నా వినిపించుకోక ''ఫరవాలేదు. మీ ఇంటికొస్తాంలెండి. అప్పుడు మేం దర్జాగా కూర్చుంటాం. మీరు సేవలు చేదురుగాని.'' అని అంటున్న సీతను దగ్గరకు తీసుకోవాలనిపించింది జానకికి. ఆ మర్నాడు రామచంద్రం బయల్దేరి పోతుంటే మురళీకృష్ణ, సీత ఒప్పుకోలేదు. ''పదిరోజులవరకూ మాటాడటానికి వీల్లేదు. ఆ తరువాత మీ ఇష్టంవున్నన్నాళ్ళు వుండొచ్చు. లేదా వెళ్ళొచ్చు.'' అని కదలనివ్వలేదు. వారంరోజులు దాటాక అతి ప్రయాసమీదకాని వాళ్ళు ప్రయాణానికి ఒప్పుకోలేదు. బయల్దేరిపోయే ముందు రోజు మురళీకృష్ణ పిల్లల్ని బజారుకు తీసుకెళ్ళి వాళ్ళకు ఆటవస్తువ్లు కొనిచ్చాడు. బయల్దేరిపోతుంటే సీత జానకి చేతులో పళ్ళూ, రవికెలగుడ్డనీ వుంచింది. రామచంద్రానికి తమ్ముళ్ళు గుర్తొచ్చారు. జానకి రామచంద్రం కళ్ళలోకి చూసింది.

''తీసుకో వదినా! మా అన్నయ్యేమన్నా అంటే నేను బ్రతకనిస్తాననుకున్నావేమిటి?'' అంది సీత.

''ఇలాగే చస్తున్నానండీ, మీ చెల్లాయిని కట్టుకున్నదగ్గర్నుంచీ. బ్రహ్మరాక్షసి.'' అని మురళీకృష్ణ అంటుంటే ఫకాలున నవ్వాడు రామచంద్రం. జానకి సీత చుట్టూ చేయివేసి ''మా ఇంటికొస్తారుగా!'' అంది. ''మీలా మేం చెయ్యలేకపోయినా అభిమానంకి లోటుచెయ్యం.'' అనబోయే మాటలు గొంతులోనే వుండిపోయాయి జానకికి.

''తప్పకుండానమ్మా!'' అన్నాడు మురళి.

రామచంద్రానికి జానకికీ మనసునిండా వెన్నెల విరిసింది. ●

(నాకున్న కొద్దిపాటి మంచి మిత్రులకు ఈ కథ —రచయిత)

# పాకిస్తాన్ సినిమా

[32వ పేజీ తరువాయి]

1978లో విడుదలయినప్పటికీ ఇటీవల సంవత్సరాలలో ఇంతకుముందెన్నడూ ఎరుగని సంక్షోభాన్ని పరిశ్రమ ఎదుర్కొంటున్నదని చలనచిత్ర పరిశ్రమ వర్గాలవారి అభిప్రాయం. ఈ సంక్షోభానికి పరిష్కారమేమీ కనిపించని కారణాన 1979లో లాహోరు స్టూడియోలలో అంత ఎక్కువ పని జరిగేట్టు కనిపించడంలేదు.


చిత్రాలను నిర్మించడానికి నిర్మాతలు జంకుతున్నారు. మరొకచెంప స్టూడియో యజమానులు తమ స్టూడియోలను ఇప్పటికంటే ఎక్కువ లాభసాటిగా ఉపయోగించుకొనే ఉపాయాలను గురించి ఆలోచిస్తున్నారు. మరొకచెంప సినిమాహాల్స్ యజమానులు తమ భవనాలను అమ్మివేసి ఆ డబ్బుతో లాభసాటి వ్యాపారాలు చేయాలని ఆలోచిస్తున్నారు.

ఇంతకూ పాకిస్తాన్‌లో చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్య ఏమిటి? చిత్రాల నిర్మాణం ఖర్చు చాలా పెరిగిందట. ఆ పెరుగుదలకు తగ్గ లాభాలు రావడంలేదట.

## *బాలల మొదటి చిత్రం*

పాకిస్తాన్‌లో బాలల గురించిన మొదటి చిత్రం ''లాలీపాప్''ను నిర్మించనున్నట్టు దర్శకుడు ఫరీద్ అహమద్ ప్రకటించాడు. బాబా షరీఫ్ ఆ చిత్రంలో స్త్రీ పాత్రను పోషించుతుంది. పాకిస్తాన్‌లో పెంపుడుకుక్కలు నటించే చిత్రాలలో కూడా ఇది మొదటిదవుతుంది. ఈ చిత్రంలో అధికభాగం షూటింగ్ పాకిస్తాన్‌లో జరుగుతుంది. శ్రీలంకలో ఎనిమిదిరోజుల షూటింగ్ కూడా జరుగుతుందట. ['డాన్' పత్రిక సౌజన్యంతో]

**వి. ఎస్. అవధాని**





# రాత్రిపూట సుఖంగా నిద్రపుచ్చి ప్రొద్దున్నే చేవతో తాజాగా వుండేలా తయారు చేస్తుంది

**వివా, రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!**

వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా, దీనిలో శక్తినిచ్చే మాల్ట్, ధాతువులు (టిష్యూ) పెంపొందించే ప్రోటీన్లు వున్నాయి. ఇవి పనికీ, ఆటకీ కావలసిన శక్తిని పెంపొందిస్తాయి.


**వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రిపూట!**

పడుకోబోయేముందు, రుచికరమైన వేడి వివా ఒకకప్పు తీసుకుంటే, అది మీకు విశ్రాంతినిచ్చి, మీరు పొద్దున్నే తాజాగా మేలుకుని నిద్రలేచేదాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది.




**మీకు తెలుసా?**

కోల్పోయిన శక్తిని, నిద్రించే సమయంలో అది భర్తీ చేస్తుందని డాక్టర్ల అభిప్రాయం. పోషక శక్తిని పెంపొందించే ప్రక్రియనూ శరీరానికి అవసరమయ్యే పనిచేయడాన్ని నిద్ర సాధ్యం చేస్తుంది.




నిద్రావస్థ, వంపులు వంపులైన తీరులో ఉంటుందని వివరిస్తోంది విజ్ఞాన శాస్త్రం. వివా మీకు విశ్రాంతిగా సరియైన పద్ధతిలో నిద్రపట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్నే తాజాగా మేలుకుని నిద్రలేచేటందుకోసం, మీకు కావలసిన పోషక శక్తిని సమకూరుస్తుంది.

**పగలూ, రాత్రీ, ఆరోగ్యాన్నిచ్చే పానీయం రుచికరమైన**


# వివా

**JIL**

**జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్.**

పి.ఓ., జగత్‌జీత్ నగర్, కపుర్‌థలా జిల్లా (పంజాబ్)

ASP/JIL/MA/73






# వారఫలం

— మహేష్

## 2-3-1979 శుక్రవారం మొదలు 8-3-1979 గురువారం వరకు

**మేషం:—** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసవస్తువులు కొంటారు.

**వృషభం:—** వ్యతిరేకమైన వార్తలను వింటారు. వేచివున్న అవకాశాలు కూడా జారిపో వచ్చును. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుం టుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభి స్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

**మిథునం:—** వివా ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. వివాహాది విషయాల్లో పెద్దల్ని వ్యతిరేకిస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:—** అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. స్వజన పొంగత్వం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో దూరదృష్టి విశేషంగా నిష్కర్షం తగదు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగు తుంది.

**సింహం:—** రావలసిన డబ్బు అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యో గంలో గౌరవం బాగుంటుంది. ప్రయోగానికి గల పరిచయాలు యేర్పడతాయి వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. స్త్రీలకు — వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. వైవాహ్యాలు నెరవేరతాయి.

**కన్య:—** వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వివా ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసు కొంటారు.

**తుల:—** నూతన వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. లాభం రావలసిన వ్యవహారా ల్లోనే నష్టం రావచ్చును. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు వివా కులు యేర్పడతాయి.

**వృశ్చికం:—** పోటీదారులతో వాద ప్రతివాదాలు తగవు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొం టారు. వివా ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో ప్రయాణం వలన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వైవాహ్యాలు నెరవేరతాయి.

**ధనుస్సు:—** సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయవ్యవహా రాల్లో శ్రమ కలుగుతుంది. వివా ఆలోచనలు దూరమౌతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

**మకరం:—** ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పోటీదారులతో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ప్రోత్సాహం లభిస్తుంది. అవ సరమైన సందేశాలు కలుగుతాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వైవాహ్యాలు నెరవేర తాయి.

**కుంభం:—** వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్వజన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వివా వంటి పనుల మీకు అనుకూలంగా లభిస్తుంది. ప్రయా ణాలు అనుకూలంగా వుంటాయి. స్త్రీలకు — వింత విశేషాలు వార్తలను వింటారు. బంధువు లకు సహాయం చేస్తారు.

**మీనం:—** వివా ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో పోటీదారి పోటీ తగ్గుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు. ★




రామం ఐ. ఏ. యస్ పాసయినట్లు తెలిసిన రోజున సుబ్బారావు ఆనందానికి అవధులు లేవు. రామాన్ని వెంటేసుకుని బస్తీ లాంటి ఆ పల్లెటూళ్ళో బలాదూర్‌గా తిరిగాడు. దాంతో సంతృప్తి చెందక పట్నం తీసుకుపోయాడు. బస్ స్టాండు దగ్గర కరణం కనబడితే రామం కలక్టరు కాబోతున్నాడని కాస్త దర్జాగనే చెప్పాడు. అప్పటికప్పుడే నక్క వినయాన్ని నటిస్తూ కరణం వంక దండాలు ప్రారంభించాడు.

పట్నంలో కనబడ్డ ముగ్గురు మిత్రులను తోడ్చుకుని ఆ వూళ్ళోకల్లా పెద్దదైన హోటలుకు తీసుకుపోయి కనబడిన తినుబండారాలన్నీ ఖాతరులేకుండా ఆర్డరు చేసాడు సుబ్బారావు. బిల్లు చెల్లించడానికి రామం తయారైతే "యీ రోజు ఒక్క పైసయినా నీవు ఖర్చుపెట్టడానికి వీల్లేదని" ఖచ్చితంగా చెప్పేసి, తానే బిల్లు చెల్లించేసాడు సుబ్బారావు.

జిల్లా కలక్టర్లకుగల అధికారాలను, హోదాలను విచ్చలవిడిగా చర్చించుకుంటూ ఆ సాయంత్రం వరకు సంతోషంగా గడిపేసారా మిత్ర బృందం.

ఇంకా సరదా తీరక సుబ్బారావు అందరినీ సినిమాకు తీసుకువెళ్ళాడు. రెండవసారి చూడ్డమైనా సుబ్బారావుకు ఆనాడు అదో కొత్త సినిమాలా కనబడ సాగింది.

రామానికి మాత్రం మనసు మనస్సులో లేదు. సినిమా చూస్తున్నంతసేపు యేవో వెర్రిమొర్రి ఆలోచనలు కందిరీగల తుట్టను కదులాడించినట్లు కదులాడ సాగాయి.

తాను పుట్టి పెరిగిన వాతావరణం, చదువు సాగించిన పరిస్థితులు, ఆ యూనివర్సిటీలోనే చదువుకొని పేరు తెచ్చుకున్న పెద్ద పెద్ద వుద్యోగస్తులు, విదేశాలకు వెళ్ళివస్తున్న ప్రొఫెసరు. తాను గడపవలసిన కొత్త జీవితం వగైరా అన్నీ కలిసి రామం మనస్సును చిందర వందర చేయ సాగాయి.

సినిమా పూర్తయిన తరువాత బస్సు పట్టుకుని స్వగ్రామం చేరుకున్నారు. ఆ యిద్దరు మిత్రులు ఆ రాత్రికి రాత్రే.

కొన్నాళ్ళు గడిచాక రామానికి ట్రెయినింగుకు రమ్మని తాఖీదు వస్తే, మొసోరీ వెళ్ళిపోయాడు. సుబ్బారావు మాత్రం ఆ వూళ్ళోగల అప్పర్ ప్రైమరీ స్కూల్లో టీచరుగా వుంటూ దినాలు గడుపుతున్నాడు. వెన్నెలకు చన్నీళ్ళు తోడుగా, వున్న కొద్దిపాటి పొలాన్ని సాగుచేసుకుంటూ, స్కూల్లో పిల్లలకు కాస్త చదువు అబ్బేలా కృషి చేస్తూ వుపాధ్యాయ వృత్తిలో కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నాడు.

మొదట్లో సుబ్బారావు, రామం మధ్య వుత్తరాలు జోరుగా నడవసాగాయి. ఆ వుత్తరాల్లో రామం మిత్రులు యెవరెవరు యేం చేస్తున్నదీ విపులంగా తెలియజేయమని కుతూహలంగా వ్రాసేవాడు. దాంతోపాటు తనంటే మోజుపడే నాయుళ్ళమ్మాయి గురించి కూడా వాకబు చేసేవాడు.

సుబ్బారావు మాత్రం మిగతా విషయాలతోబాటు, ఆ వూరి పంచాయితీ ప్రెసిడెంటు, మెజారిటీ సభ్యులను గుప్పిట్లో పెట్టుకుని, మంచినీటి కోనేటిలో నాచు తీయడానికని, రస్తాల్లో డొంకలు కొట్టించడానికని పంచాయితీ సొమ్ము యెలా కాజేస్తున్నదీ జరిగింది జరిగినట్లు తెలియజేసేవాడు. అంతే కాకుండా సమితి ప్రెసిడెంటు యెన్నికల్లో ఆవూరి ప్రెసిడెంటు, పోటీ చేస్తున్న అభ్యర్థి సొమ్ముతో పట్టణాల్లో పెద్ద లాడ్జింగుల్లో వుంటూ, తిరుపతి పోయి గుండు కొట్టించుకొచ్చి వోటు వేసిన సంగతి కూడా వ్రాసేడు.

కరణంగారిస్తున్న కొత్త మర్యాదల గురించి, నాయుళ్ళమ్మాయి పెళ్ళి సంబంధాల గురించి, కొత్తగా వచ్చిన మేష్టర్ల గురించి కూడా అప్పుడప్పుడు వుత్తరాల్లో వ్రాస్తుండేవాడు.

రామం తన వుత్తరాల్లో, "మొసోరీ" 'డెహ్రాడూన్' పరిసరాల్లోగల యెత్తైన ప్రదేశాల గురించి లోతైన లోయలగురించి, పచ్చని పరిసరాల గురించి, విచ్చలవిడిగా వీచే చలిగాలి గురించి, గంభీరంగా పారే

# ఎవరు ధన్యజీవి

గంగానది గురించి తెలియజేస్తూ, నాటితో బాటు, తన తర్వాత, కట్టుబాట్లు వగైరాల గురించి కూడా వ్రాస్తుండేవాడు.

వేసంగి శలవుల తరువాత సుబ్బారావును యింకో ఊరు హఠాత్తుగా బదిలీ చేసేసారు.

ఎందుకు బదిలీ చేసేసారన్నది ఆరాతీస్తే, పంచాయితీ ప్రెసిడెంటు, సమితి ప్రెసిడెంటును పట్టుకొని పట్టుపట్టి చేయించినట్టు తెలియవచ్చింది. అయితే సుబ్బారావు మాత్రం నిరుత్సాహ పడలేదు కాని వ్యవసాయాన్ని వదులుకోలేక ఉద్యోగానికి శలవు పెట్టక తప్పింది కాదు.

గ్రామ మున్సబు సర్పంతో చేతులు కలిపి, ఆ జిల్లాలోగల పలుకుబడిగల యెమ్మెల్యేను పట్టుకున్నాడు. స్వంత ఖర్చులతో ఓసారి హైదరాబాదు తీసుకు వెళ్ళాడు.

మొత్తంమీద జిల్లాపరిషత్ చైర్మన్‌కు పలుకుబడిచేసి, ఆ వూళ్ళోనే వేయించుకోడానికి ఆరునెలలు పట్టింది సుబ్బారావుకు.

ఆ సమయంలోనే సుబ్బారావు తల్లికి బాగా సుస్తీ చేసింది. ముసలితనం మూలంగా యెన్ని మందులిచ్చినా పని చేయలేదు.

పంచాయితీ ప్రెసిడెంటు పట్టుపట్టి అబ్బాయిని ఆ వూరు నుండి బదిలీ చేయించాడన్న సంగతి తెలిసి ఆ తల్లి మరి క్రుంగిపోయింది విలుగ నోట్లోపడ్డ బొద్దింకిలా సుబ్బారావును వూహించుకుంటూ, మనో ధైర్యాలు పూర్తిగా కోల్పోయి మంచం పట్టింది.

సుబ్బారావు శలవుపెట్టి, బదిలీ ప్రయత్నాలు చేస్తూ వుండగానే ఇహలోకాన్ని వీడి వెళ్ళిపోయింది. పదిమందినీ పట్టుకుని తల్లి కర్మకాండను తీర్చాడనిపించుకున్నాడు సుబ్బారావు

తల్లి చనిపోయిన తరువాత, తమ్ముళ్ళను చదివించి పెద్దవాళ్ళను చేసే బాధ్యత, చెల్లెలికి మంచి సంబంధం చూసి పెళ్ళిచేసే బాధ్యత సుబ్బారావు మీద పడింది.

అయితే సుబ్బారావుకు మాత్రం తన గ్రామానికి వీలైనంత సేవ చేయాలనే వుబలాటం మాత్రం కాస్తంతైనా తగ్గలేదు. ఇంకా గాఢంగా పెరగసాగింది.

విద్యా విధానాల్లో యెన్ని మార్పులు వచ్చినా తన ధర్మాన్ని తాను వీడకుండా ప్రతి పిల్లవానిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠాలు చెప్పేవాడు పిల్లవాళ్ళు పైక్లాసులకు పోతుంటే పట్టరాని సంతోషాన్ని పొందేవాడు. పట్నంపోయి పై చదువులు చదువుతున్న పిల్లలను చూసి మురిసిపోయేవాడు—ముచ్చట పడేవాడు.

పిల్లల బాగోగుల గురించి తల్లిదండ్రులతో ముచ్చటించేవాడు. శక్తి చాలక యెవరైనా యేడవ తరగతి ప్యాసయ్యాక చదువు మాన్పించదలిస్తే, వాళ్ళకు నచ్చచెప్పి పట్నం పంపించేవాడు

ఆ దృష్టితోనే గ్రామస్థులందరినీ కలుసుకుని, సంపన్నులను పోగుచేసి, ఆ వూళ్ళోనే హైస్కూలు పెట్టించాలని విరాళాలు విరివిగా సంపాదించాడు. పరిచయమైన యెమ్మెల్యేను పట్టుకొని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి తీవ్రంగా ప్రయత్నించసాగాడు.

ప్రెసిడెంటు గ్రూపువాళ్ళు మాత్రం హైస్కూలును నిర్మించడానికి అనుమతి యివ్వరని గ్రామస్థుల్లో నిరుత్సాహాన్ని కల్గించారు.

అయితే సుబ్బారావులో మాత్రం వుత్సాహం సడలలేదు శాసనసభ్యుని ఆధ్వర్యంలో గ్రామ పెద్దలను తోడ్కొని జిల్లా కేంద్రానికి పోయి అధికారులకు నచ్చచెప్పాడు. పరిషత్ చైర్మన్‌తో కలిసి మాట్లాడారు.

గ్రామస్థుల వుత్సాహంవల్లనైతేనేమి, శాసనసభ్యుని పలుకుబడివల్లనైతేనేమి, మరుసటి సంవత్సరమే యెనిమిదవ తరగతి పెట్టుకోడానికి అనుమతించారు జిల్లా విద్యాశాఖాధికారి వచ్చి, కట్టించిన పూరిపాకల్లో హైస్కూలు ప్రారంభోత్సవం చేసాడు.

దాంతో ఆ గ్రామస్థులకేకాక, చుట్టుప్రక్కల గ్రామాలకుకూడా ఆ హైస్కూలు మీద నమ్మకం కుదిరింది. సుబ్బారావంటే గౌరవం స్థిరపడింది.


మరుసటి సంవత్సరానికల్లా చిన్నపాటి భవనాలతో హైస్కూలు అవిర్భవించింది. చదువుకునేందుకు పిల్లలకు ఆస్కారం కలిగింది.

చెల్లెలి సంబంధం కుదిరింది తడవుగా సుబ్బారావు గ్రామస్థుల సహాయంతో

# ఏది ఉత్తమ ధర్మం!

మనం ఆచరించవలసిన ధర్మాలు ఎన్నో ఉన్నాయి. అన్నీ సరిసమానంగానే కనబడతాయి. దేని అవసరం వచ్చినప్పుడు అదే ఉత్తమధర్మంగా కనబడుతుంది. అన్ని ధర్మాలూ అందరికీ ఆచరించడం సాధ్యం కాదు. కొందరికి కొన్ని మాత్రమే ఆచరణ యోగ్యంగా ఉంటాయి. ఈ విషయాన్ని ఆలోచించే ప్రాచీనులు, అందరూ తప్పకుండా అనుష్ఠించవలసినవాటిని చాలా తక్కువగానే నిర్ణయించారు. అవి నాలుగు– దానము, ప్రియము, సత్యము, అహింస అనునవి.

మానవుడై పుట్టినందుకు – తనకు ఎక్కువ లేకపోయినా ఉన్నదానిలోనే కొంత ఇతరులకు ఇవ్వడం ధర్మం. తనను ఇతరులు ఇవ్వకపోయినాసరే, తాను మాత్రం ఇతరుల కిచ్చుటలో వెనుతియ్య కూడదు. అట్లే పైవారు తనకు ప్రియం చెయ్యకపోయినా, అప్రియమైన పనిచేసినాసరే, తానుమాత్రం ఇతరులకు ప్రియం చెయ్యాలి. సత్యం విషయంకూడా అంతే. ఇతరులు తమకు కలిగే చిక్కులు, కష్టాలు తప్పించుకొనుటకు అసత్యం పలికినా, అట్టివాడిని చూచి అలాగే చెయ్యవచ్చునని అనుకోకూడదు. ఎట్టి పరిస్థితులలోనూ అబద్ధం ఆడకూడదు. తనకు ఇతరులు హింస కలిగించినా, తాను ఎవ్వరికీ హింస తలపెట్టకూడదు. ఈ నాలుగూ అందరూ ఆచరించవలసినధర్మాలు.




అయితే – ఈ నాలుగింటిలో కూడా ఏది అత్యుత్తమైన ధర్మం అని ప్రశ్నవచ్చినప్పుడు. కొంత ఆలోచించవలసి ఉన్నది. ఈ నాలుగూ సమప్రాధాన్యం గలవనేతోచినా అహింసయే అత్యుత్తమ ధర్మమని ధర్మరాజు వంటి ధర్మవేత్తయే నిర్ణయించాడు.

భీముణ్ణి అజగరరూపంలో ఉన్న నహుషుడు పట్టుకొన్నప్పుడు అతణ్ణి విడిపించడానికి ధర్మరాజు వచ్చాడు. తానడిగిన ప్రశ్నకు తగిన సమాధానంచెప్తే భీముణ్ణి విడిచిపెడతానని నహుషుడు అని, ఈ ప్రశ్నవేశాడు – ఈ నాలుగు ధర్మాలలోనూ ఏది ప్రధానమని. అప్పుడు "అహింసయే గొప్ప" దని ధర్మరాజు వివరించి, తన తమ్ముణ్ణి విడిపించాడు. అహింస ఏల ముఖ్యమైనదంటే–

ప్రాణులు –, దేవతలు, మానవులు, తిర్యక్కులుఅని మూడు విధాలు.. మానవుడు దాన, ప్రియ, సత్యాలను మూడింటినీ పాటిస్తూ అహింసను పాటించక ఇతరులను హింసిస్తే అతనికి తిర్యక్త్వమే తర్వాత సంభవిస్తుంది. ఉత్తమజన్మ రాదు. ఇక – అహింసాధర్మాన్ని పాటించినప్పుడు, దాన, ప్రియ, సత్య ధర్మాలను పాటించకపోయినా సరే – ఆ అహింసాపరునికి జన్మాంతరంలో దేవత్వం సిద్ధిస్తుంది. అంటే – అతనికి ఉత్తమగతి కలుగుతుందన్నమాట.

ధర్మాలన్నింటిలోనూ అహింసను మించిన ధర్మం వేరొకటిలేదని తెలుసుకోవాలి.

---

చెల్లెలు పెళ్ళి యేలోటు లేకుండా జరిపించగల్గాడు.

కాకితో కబురంపితే గ్రామస్థులు యేళ్ళ తోలుకొచ్చి దమ్ము చేస్తారు నాటు నాటుతారు. కోతలు కోసి కుప్పలు పెడతారు. ధాన్యం నూర్చి గాదెలో పోస్తారు. సుబ్బారావు మాటంటే వాళ్ళకంత గురి.

ఒకనాడు పేపరు తిరగవేస్తుండగా రామాన్ని ఆ పక్క జిల్లాలో కలక్టరుగా వేసినట్లు సుబ్బారావు కంటబడింది. సుబ్బారావులో కొత్త ఉత్సాహం పురకలు వేయసాగింది. చిన్ననాటి స్నేహితుడు పక్క జిల్లాకు కలక్టరుగా వస్తున్నందులకు పట్టరాని సంతోషాన్ని పొందాడు. సాధ్యమైనంత త్వరలో రామాన్ని కలుసుకుని మనసువిప్పి మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నాడు. చిన్ననాటి సంగతులన్నీ నెమరు వేసుకొని చిద్విలాసంగా గడపాలనుకున్నాడు.

ఓ రోజున వీలు చూసుకుని సుబ్బారావు పక్కజిల్లా పట్నానికి చేరుకున్నాడు. ఆఫీసులో రామాన్ని కలుసుకున్నాడు. రామం క్షణం తీరిక లేకుండా పని చేయడం గమనించాడు.

ఏదో ఊరు హరిజనులు కలక్టరును స్వయంగా కలుసుకుని పిటీషనిచ్చారు. వాళ్ళు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు యిప్పించవలసిందిగా కోరారు.

ఆ తాలూకా తహశ్శీలుదారుతో మాట్లాడి తగు యేర్పాట్లు చేస్తానన్నాడు రామం.

ఇంకో ఊరి కూలి నాలి జనం ఆ గ్రామ కార్యకర్త నాయకత్వంలో వచ్చి, ప్రభుత్వమిచ్చిన పట్టా భూములను, మోతుబరి రైతులు తమకు కాకుండా చేస్తున్నారని విన్నవించుకున్నారు స్వయంగా. కలక్టరుగారు వచ్చి, పరిస్థితులను పరిశీలించి, న్యాయాన్ని ప్రసాదించమన్నారు. వీలు చూసుకుని తప్పకుండా తనిఖీచేస్తానంటూ వాళ్ళకు హామీ యిచ్చాడు రామం.

అప్పటికే కొన్ని అర్జంటు ఫైల్స్ తెచ్చి సంతకాలకు పెట్టాడు హుజూర్ హెడ్ క్లర్కు. వాటిని ఒకవంక చూస్తూనే, సుబ్బారావుకు కాఫీ వగైరాలు యేర్పాటు చేయడం జరిగింది.

ఫైళ్ళను చూడ్డం జరిగాక సుబ్బారావును వెంట వేసుకుని బంగళా చేరుకున్నాడు రామం. వాళ్ళ శ్రీమతిని పరిచయం చేసాడు. ఆమెకూడా సుబ్బారావును ఆత్మీయంగా చూడసాగింది

భోజనాలు ముగిసాక యేకాంతంగా చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకొని ఆనందిద్దామనుకున్న సుబ్బారావుకు ఆ అవకాశమే చిక్కలేదు. ఇంతకు ముందులా విచ్చల విడిగా మాట్లాడలేకపోతున్నాడు. ఎప్పుడూ రామం తీరిక లేకుండా వుంటున్నాడు.

ఇంతలో యేదో గ్రామం అగ్నికి ఆహుతైపోతున్నట్లు రామానికి ఫోనులో చెప్పారు. దాంతో హుటాహుటిని జీపు వేసుకుని వెళ్ళిపోయాడు. తాను వచ్చేవరకు తన బంగళా

## Statement about ownership and other particulars about newspaper

### ANDHRA SACHITRA VARA PATRIKA

**FORM IV (See Rule 8)**

1. Place of Publication VIJAYAWADA
2. Periodicity of its Publication WEEKLY
3. Printer's Name Sri S Nageswara Rao
   Whether citizen of India Yes
   Address 16, Luz Avenue, Mylapore, Madras 600 004
4. Publisher's Name Sri S Nageswara Rao
   Whether citizen of India Yes
   Address 16 Luz Avenue Mylapore, Madras 600 004
5. Editor's Name Sri S Radhakrishna
   Whether citizen of India Yes
   Address 8-2 322 Banjara Hills Hyderabad 500 034
6. Names and addresses of individuals who own the news paper and partners or share-holders holding more than one percent of the total capital
   1. Name S. Kamakshmma
      Address 16 Luz Avenue Mylapore Madras-600 004
   2. Name S Radhakrishna
      Address 8-2-322 Banjara Hills Hydorabad-500034
   3. Name S Nageswara Rao
      Address 16 Luz Avenue Mylapore, Madras 600 004
   4. Name S. Rajeswari
      Address 8-2-322 Banjara Hills, Hyderabad, 500034
   5. Name S Seshamma
      Address 16, Luz Avenue Mylapore Madras 600 004
   6. Name S Sreeramamurty, Trustee, Kasinadhuni Nageswara Rao Sivalenka Sambhu prasad Dharma Nidhi
      Address 14/15 Luz Church Road Madras 600 004
   7. Name Dr P. S N Murthi
      Address P O. Yellamanchili Vizag District.
   8. Name S. Ramayamma
      Address 16 Luz Avenue Mylapore Madras, 600 004
   9. Name P. Satyanarayana
      Address C/o Allied Sales, 183/184 Rashtrapathi Road Secunderabad
   10. Name D Subba Rao
       Address 16, Luz Avenue Mylapore, Madras-6000 004

I, S. Nageswara Rao hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief

**S. NAGESWARA RAO**
Signature of Publisher.

1—3—1979

## ఎవరు ధన్యజీవి

...నే వుండవలసిందిగా సుబ్బారావు చెప్పి వెళ్ళి పోయాడు.

అనుకున్నట్లుగానే మరునటి రోజు రామం కాంపునుండి వచ్చేసాడు. కాని యెప్పుడు ఏదో పని తొందర్లో వుంటున్నాడు.

ఒకపక్క రైస్ మిల్ యజమానుల కోర్కెలు... ఉన్నవాళ్ళ, వుద్యోగుల మధ్య అల్లరులు... ఇంకొకపక్క అధిక ధరలను అదుపులో పెట వలసిందిగా రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో సామాన్యుల సమ్మెలు... కార్మిక తగాదాలు లేబర్ కమీషన్‌తో సంతకాలు... ఆఫీసు వ్యవహారాలతో పూర్తిగా సతమతమైపోతున్నాడు రామం.

రెండు రోజులున్నా సుబ్బారావుకు రామంతో తీరిగ్గా మాట్లాడే సమయం చిక్కలేదు కాని రామం చేస్తున్న ప్రజా సేవకు యెంతగానో మనస్సులో సంతోషించాడు. పేద ప్రజలకు భూముల పట్టాలు యివ్వడంలోనేమి, కార్మిక సమస్యలను తీర్చడంలోనేమి రామం చేస్తున్న నిర్విరామ సేవకు నివ్వెరపోయాడు. రామాన్ని త్యాగజీవిగా తలపోసాడు. కర్మయోగిగా పూజించాడు. సంతృప్తి చెందిన మనస్సుతో మూడోరోజున రామంతో చెప్పి ప్రయాణానికి వేయుకున్నాడు సుబ్బారావు

కొన్నాళ్ళ తరువాత చీకటి పడ్డాక హఠాత్తుగా సుబ్బారావు యింటిముందొక కారొకటివచ్చి ఆగింది దానిలో నుంచి రామం అమాంతంగా వచ్చి సుబ్బారావును కౌగలించేసుకున్నాడు.

ఆరాత్రి అక్కడనే భోంచేసి, వున్నవి, లేనివి, అన్ని విషయాలు ఆ యిద్దరు మిత్రులు విచ్చల విడిగా మాట్లాడుకున్నారు. ఆరోజు వరకు జరిగిన సంఘటనలను యేకరుబెట్టుకున్నారు.

క్షణంతీరికలేక, యెవరికీయేమీ చేయలేని తన జీవితాన్ని తలుచుకుంటూ నిట్టూర్పు విడిచాడు రామం. చివరకు చిన్ననాటి స్నేహితుడువచ్చినా తీరికగా మాట్లాడలేని తన జీవితం గురించి విరక్తి వెళ్ళబుచ్చాడు రామం.

పిసరైన మానవసేవ మా సుబ్బారావుదే


ఆహా! జీవితం పరవశభరితం
ఆంప్రోతో మజా చేయండి
పుష్టికై మీరు కలవరపడనవసరం లేదు.
ఆంప్రో గ్లూకోజ్ బిస్కట్లు మీకు కావలసినంత
ఉత్సాహాన్నిస్తాయి. పాలు, గోధుమ, పంచదార,
గ్లూకోజ్ లతో తయారు చేసిన ఆంప్రోలో
శక్తి, పుష్టి వున్నాయి.
ఆంప్రో
గ్లూకోజ్ బిస్కట్లు
ప్రతి ప్యాక్‌లో పరిపూర్ణమైన ప్యాక్
ampro
GLUCOSE
BISCUITS
AA/AFP/1179 T

# పేజీలు

—కొలకలూరి

విహాసం
గోటికి టొరికేరోజుల్లో
రాసిన పేజీలన్నీ
ఖరాబయ్యాయి.
విహాసం
మెరిపేసిన దినాల్లో
రాసిన ఫలాలన్నీ
అక్షరాలయ్యాయి.
విహాసం
నెరిసిన కన్నుల్లో
రాసిన కాగితాలన్నీ
మంచులా
మమతలా
మానవత్వంలా
మాధుర్య సౌందర్యం
చిందించాయి.

# ఎవరు ధన్యజీవి

నంటూ ఆనందభాష్పాలు రాల్చాడు. ఉన్న పాటిదైనా సుబ్బారావు చేస్తున్న నిష్కామ కర్మకు యెంతగానో కొనియాడాడు.

స్నేహితుని వాసం, చివరకు శ్రీమతితో నైనా సరిగ్గా మాట్లాడ విల్లని తన జీవితాన్ని బయటపెట్టి కళ్ళనీళ్ళ పర్యంత మయ్యాడు. మనస్సులో ఉన్న వేదనంతా వెళ్ళగక్కుకుని నర్శించిన విషాదాకృతిలా స్పష్టంగా కనబడ్డాడు రామం.

తొలికోడి కూయుంగానే, సంభాషణకు స్వస్తి చెప్పి రామం కారు స్టీరింగు ముందు కూర్చున్నాడు. సుబ్బారావు వైపు సంతృప్తిగా చూస్తూ ...

"పల్లెటూళ్ళో కాలం గడుపుతున్న, పది మందికైనా సేవ చేయగలుగుతున్న సుబ్బారావు జీవితమే జీవిత" మంటూ ఆనంద భాష్పాలు ఆపుకోకుండా పొంకపోసి కారు స్టార్టు చేసుకుని తన డ్యూటీకి తాను వెళ్ళిపోయాడు రామం.

రామం చెప్పిన మాటల్లోని యదార్థాన్ని గ్రహించలేక... "ఇంతకీ యెవరు ధన్యజీవి..." అని తనలో తానే దీర్ఘంగా ఆలోచించుకుంటూ చైతన్య రహితంగా యింట్లోకి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

## ప్రశ్నావళి!

రామలక్ష్మి

**దేవానంద్ - బరంపురం**

ఎదురుపడగానే ప్రేమగా పలకరించి తరువాత వెంటనే మరిచి పోయేవారిని తెలియనట్లే ప్రవర్తించే వారిని ఏమనాలి?

ఏమీ అనక్కరలేదు. సేమ్ ట్రీట్‌మెంట్ చవి చూపించాలి అంతే.

**పి. ఎస్. - ధర్మవరం**

మీరు స్త్రీల గురించి చాలా రాస్తూ వుంటారు. వేసంటాను గర్జించే మేఘాలు వర్షించవని.

అలాగా! గర్జించే మేఘాల వెనకనే అప్పుడప్పుడు ఉరుముని పిడుగులు దాక్కునేది.

**సి హెచ్. ఎస్. - నిడదవోలు**

నాకు స్నేహం అంటే చాలా యిష్టం. నాకో స్నేహితురాలుంది. కాని ఒకసారి మాట్లాడుతుంది. ఒకసారి మాట్లాడదు.

స్నేహం మంచిదే కాని అది అతిగా వుండకూడదు జలగలా పట్టి పాకులాడితేనే స్నేహం కాదు. అన్నిటా ఒకరితో ఒకరు ఏకీభవిస్తేనే స్నేహం కాదు. స్నేహం యిద్దరి మధ్య సుగంధంలా వ్యాపించాలి అది ఇద్దరి ఆత్మ గౌరవానికి, వ్యక్తిత్వానికి బంధంగా తయారు గాని తీగెలాగా వుండాలి అలా లేని స్నేహమే ఇలా మొఖం చాటేసేలా తయారు చేస్తుంది.

**ఎస్. పి. ఆర్. - వంగనూరు.**

వేలకి వేలు కట్నం తీసుకుని భార్యను హింసించే వాడు నరరూప రాక్షసుడు కాదా?

కాదు. ఆత్మగౌరవాన్ని రక్షించుకుందుకు ధైర్యం చూపాలని ప్రయత్నించుతున్న భీరువు కట్నం పుచ్చుకున్నానని ఎక్కడ గౌరవంగా చూడదో అన్న పిరికితనంతో భయపడి— యిలా తిరగబడే బలహీనులు అక్కడక్కడ వుంటూ వుంటారు.

**యు యు యు. - ఎమ్మిగనూరు**

ప్రేమకీ కోర్కెకీ మధ్య తేడా ఏమిటి?

మధ్య బాధ్యత అనే అడ్డు వుంటుంది. అది భరించడానికి పూనుకొన్న నాడు ప్రేమా కోర్కె ఏకం అయ్యే అవకాశం వుంటుంది పూరుకుందురూ!

జీవితం ఒక పుష్పం అయితే ప్రేమ దాని సౌరభం.

మరీ అంత ధైర్యంగా అనేసుకో కూడదు. చాలా మంది జీవితాలు కాగితప్పువ్వులలాగా సౌరభం లేకుండనే సాగి పోతూ వుంటాయి.

**డి. ఎస్. ఆర్. - వాల్తేరు**

మీ నవల సినిమా సెన్సారింగుకి వస్తే దానికి సభ్యులు సర్టిఫికెట్ తిరస్కరిస్తే మీ ఫీలింగు ఎలా వుంటుంది. మీరేం చేస్తారు?

నేను నవల రాస్తే గీస్తే అది సినిమాకి పనికొస్తే అది సెన్సారుకొస్తే. . ఈ అయితేగియితే అయితం పూడి ఉద్యోగాల కథలు నాకు గిట్టవు.

**జగదీష్ - కర్నూలు**

నేటి రచయితలు సమాజానికి ఉపయోగపడే రచనలే చేస్తున్నారా?

మొన్నీమధ్య ప్రముఖ రచయిత్రుల అభిప్రాయాలు చదివాను— అంతా రచన చాలా బాధ్యత కలది భారమైనదనే అన్నారు. అంచేత వారేనా సమాజానికి పనికి వచ్చేవి రాస్తున్నారని అనుకోవాలి కదా, ఇంత మంది సమాజం కోసం రాస్తూంటే అది సమాజానికి ఉపయోగపడే వ్యాసంగం కాదనలేము.

**కె. జి. - ఎమ్మిగనూరు**

మన ప్రధాని మద్యనిషేధం పై తీసుకున్న చర్య—దానిపై మీ అభిప్రాయం ఏమిటి?

బలవంతంగా మాన్పించాలని చూస్తే —అది బలవంతమైన అలవాటుగా మారే ప్రమాదం వుంటుందని వారికి తెలియక చేసిన నిర్ణయం కాదిది. 'నేను చేయగా లేనిది అంతా ఎందుకు చేయరే' రన్న మొండి తనం, అధికార దుర్వినియోగం కూడాను. మనిషి సంఘ జీవి సాంఘికమైన మార్పులు సంఘంలోంచి రావాలి. చట్టాల్లోంచి కాదు.

**రా. హెచ్ ఆర్ ఎస్ - భువనగిరి**

మనకు కలలు ఎందుకొస్తాయి?

అజీర్ణం చేస్తేనూ, ఆకలి కడుపుతో నిద్ర కొరిగితేనూ కూడా కలలు రావచ్చును.

**ఎస్. ఎస్ ఎన్. - విజయవాడ**

ప్రతి మనిషి స్వార్థంతోను, ఆశతోను జీవిస్తాడంటారు. స్వార్థం ఆశలేని జీవి వుంటాడా?

ఉండడు ఉన్నానని ఎవరేనా అన్నా ఉట్టి హమ్‌బగ్స్ అనుకోవాలి.

**సు - పాలకొండ**

ప్రేమ అంటే అర్థం ఏమిటి?

అర్థం చెప్పలేని ఒక మనో భావనే ప్రేమ.

ఆడది వ్యభిచారి కావడానికి కారణాలు ఏమిటి?

ఒకటీ రెండూ కాదు— అవి కోకొల్లలు.

**గోషన్ - వాల్తేర్**


డిక్లేర్స్ మను. . . .

లెట్ డెడ్ మను లై ఇన్ హిజ్ గ్రేవ్! ఈ కాలానికి అనుగుణమైన న్యాయ సూత్రాలు కోడ్ వెయ్యండి. అంతే గాని మను ధర్మ శాస్త్రం కాదు.

**ఎమ్ ఎస్ పి గ. కాశిబుగ్గ.**

పతిత— పతివ్రత— నిర్వచనం మీరే చెప్పాలి.

ఏము దీ— ఒక్క వక్రం తేడా.



కోటిగాడికి! హాయిగా నాలుగు దూడలని విప్పి, పెరట్లోంచి బైటికి తోలుకు పోయాడు.

"వివిశే! కోటిగా డేడీ" అంటూ బయటికి వచ్చిన సూరమ్మగారు అక్కడెటూ నూకాలు కూడా కనిపించకపోవడంతో- "వెధవలు! వెధవ బుద్ధులు! నోట్లో మాట పూర్తిగా విని చావరు! అటు మంచటు వస్తూ పోస్టాఫీసు దగ్గిర నుంచో కార్డు తెమ్మందామనుకుంటే దౌడు తీశాడు వెధవ ఏవో రాచకార్యాలు మునిగిపోతున్నట్టు!" విసుక్కుంటూ అక్కడే పడివున్న పిడకల్ని ఏరి లోపలికి పట్టుకు పోయారావిడ.



# కోటిగాడు

(13వ పేజీ తరువాయి)

కోటిగాడు దూడల్ని వాటి మానాన వదిలి. తండ్రి ఏ పొలంకేసి ఉన్నాడా అని వేయి కళ్లతో కలియచూశాడు వాడికీవార్త బాబు చెవిన కూడా వేసెయ్యాలని!

"బాబా! ఓ అయ్యోయ్! గావుకేక వేశాడు; తండ్రి కంటపడగనే- వీటు నడుస్తున్నదీకూడా మానకోకుండా నాటకి అడ్డంపడి తండ్రిని చేరాడు "అయ్యోయ్! మరి లేదూ... !" వాడికి వూపిరి అందడం లేదు

"ఏమైందిరా! కొంపలంటుకు పోతున్నట్టు పరుగులు దేనికి?" విసుక్కుంటున్న తండ్రి ముఖం చూసి, ఉన్న ఉత్సాహమంతా నీరుకారి పోయింది కోటిగాడికి ఈ మంచి మాటకేమంటాడో నన్న భయం కూడా కలక్కపోలేదు.

"ఏటిరా కోటీ! ఏంటైందవలా గావుకేక పెట్టావు?" కాస్త సౌమ్యంగా అడిగాడు వెంకన్న.

"మరి నేను టీచరమ్మతో మాట్లాడానయ్యా"

కొడుకు ముఖంలోకి వింతగా చూశాడు వెంకన్న వాడికళ్లు నక్షత్రాల్లాగా మెరిసిపోతున్నాయి


"అవునయ్యా! మనింటికాడి కొస్తారంట నిన్నూ అమ్మని అడిగి నన్ను స్కూల్లోకి తీసుకుంటారంట."

వెంకన్న పక్కున నవ్వేశాడు "ఒరే కోటీ! ఆయమ్మ అందేగాని, రాదురా! పో- పోయి పని చూసుకో. అనవసరంగా తిట్లూ, దెబ్బలూ తినబోకురా!" కొడుకు ముఖంలో ప్రస్ఫుటంగా అలముకున్న నిరుత్సాహాన్నికూడా గమనించకుండా నడుంవంచి నాట్లు వేయడంలో నిమగ్నమైపోయాడు వెంకన్న.

మట్టిలో కాళ్లు కూరకుపోయినట్టు, తనకాళ్ల కెవరో ఇనుపసంకెళ్లు కట్టి నడవనీయకుండా చేస్తున్నట్టు అనిపించి - యీసురోమంటూ దూడలకేసి నడిచాడు కోటి పాలపొంగులా వాడిలో పొంగిన ఆశల పొంగు- నిజంగా చన్నీళ్లు చల్లినట్టుగా నే- చప్పగా చల్లారిపోయింది.

బాగా చీకటి పడిపోయినా, వాడు కరణం గారింటికేసి పోలేదు తమ వాడకీ పోలేదు అలాగే తోటా దొడ్డీ తిరుగుతూ, తారల వెల్గులతో చెట మీది పక్షితో వూసులాడుకుంటూ వుండిపోయాడు వాడి మనస్సులో తెలియని ఆందోళన బయలు దేరింది.

(ఇంకా వుంది)



## చిలుక సాక్ష్యం

డెన్మార్క్‌లో వో పక్షుల దుకాణంలో దొంగలు పడి రెండు వేల డాలర్ల విలువ చేసే అనేక రకాలైన పక్షులను ఎత్తుకుపోయారట ఈ దొంగతనం తెలుసుకోకుండా తప్పించుకున్న ఒక చిలుక కోర్టులో సాక్ష్యం యిచ్చిందట పోలీసులు అనుమానించి పట్టుకున్న వ్యక్తులను కోర్టులో పరిశీలించిన ఆ చిలుక, దొంగతనంచేసినది జాకబ్ అని చెప్పి, అతనే, అతనే అని వో వ్యక్తిని చూపించిందట. అలన్ని అనేక చోటుల్లో ఆ కోర్టులో కూర్చోపెట్టి ఆ చిలుకను పరీక్షించాగట ఆ మాటలు నేర్చిన చిలుక ఆ జాకబ్ ఎక్కడున్నా అడిగో అతనే అంటూ వెళ్ళి అతని మీద వాలిందట కోర్టు కూడా చిలుక సాక్ష్యాన్ని ఆమోదించి ఆ జాకబ్‌ను అరెస్టు చేసిందట.

## శీల పరీక్ష

భారతదేశం నుంచి బ్రిటన్ వెళ్ళి అక్కడస్థిరపడిన తమ భర్తలను కలుసుకోడానికి వెళ్తున్న గృహిణులను బ్రిటను అనుమానించి, విమానాశ్రయంలో వారికి "శీల పరీక్ష" చేస్తున్నదనీ, యిది పరమ హేయంగా గర్హించాల్సిన విషయమనీ, లండన్ హౌస్ ఆఫ్ కామన్స్ సభ్యులన్నారట. న్యూఢిల్లీనుంచి వో ఉపాధ్యాయిని బ్రిటన్‌లోని తన భర్తను కలుసుకోడానికి వెళ్ళినపుడు హీత్రో విమానాశ్రయంలో ఆమెకు "ఆ" పరీక్ష చేశారట.

## తెర తీయగరాదా ...?

తమిళనాడులోని వానియంబాడికి చెందిన ఉమెన్ కళాశాలలో వున్న 27 మంది టీచర్లలో ఇద్దరు మగవారు న్నారట. వారు పాటాలుచెప్పేటప్పుడు విద్యార్థినులు చూడకుండా వో తెర వెనుక కూర్చుని పాటాలు చెప్తారట. అది బాగుంది కానీ వారు బయటకొచ్చేక యింటికి వెళ్ళేటపుడయినా విద్యార్థినులను చూడకుండా వుండడం కుదురుతుందా!

## బీరు దేశాలు

ప్రపంచంలో ఒక ఏడాదికి 420 మిలియను లీటరుల బీరు ఖర్చవుతోందట. ఈ బీరుత్రాగే దేశాలలో అమెరికాది ప్రథమ స్థానమట. తరువాత బ్రిటను, రష్యా, పశ్చిమ జర్మనీ దేశాలట

## వాహనాల దామాషా

హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో, వాహనాల రద్దీ పెరిగిపోతోందట. 1968 వ సంవత్సరం లెక్కల ప్రకారం నగరములో సైకిళ్ళు, సైకిలు రిక్షాలు మినహా యించి 33 వేల వాహనాలు రోడ్లమీద తిరిగేవట. అవి 1978 నాటికి 90 వేలకు పెరిగిపోయాయట. పదేళ్ల క్రితం 850 టాక్సీలు వుండేవనీ, అదీనాడు 530 కు తగ్గిందనీ దాని క్కారణం ఆటోల సంఖ్య ఎక్కువడమేనని, పదేళ్ల క్రితం 200 ఆటోలుండేవనీ, యీనాడు ఎనిమిది వేల ఆటోలు వున్నాయనీ లెక్కలు తేలాయట కార్లూ, మోటారు సైకిళ్లూ 27500 నుంచి 65000 కు పెరిగాయనీ, లారీలూ వగైరాలు 3500 నుంచి 7300 కు పెరిగాయనీ లెక్కలు తేలాయట.

## ఢిల్లీలో జాతిపిత విగ్రహం లేదా ?

జాతిపిత గాంధిమహాత్ముని విగ్రహం లేని ప్రపంచ దేశ రాజధానులలో ఢిల్లీ ఒకటని — 1969 వ సంవత్సరంలో బ్రిటన్ పత్రిక "ది టైమ్స్" వ్యాఖ్యానించిందట. ఆ వ్యాఖ్యానం చూశాకనైనా ఢిల్లీలో ఆ విగ్రహం పెట్టకపోవడం చాలా సిగ్గుచేటు.




Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika Press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna.





ఇది తప్పక

**డెట్**

డిటర్జెంట్

బిళ్ల వుతుకే




తప్పక
చూడండి!
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స
అంతులేని
వింతకథ
కలర్
RamaRaoArts
LAKSHMI PUBS
లక్ష్మీ ఫిలింస్
నిర్మాత: కె. రాఘువ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: మోహన్ దాస్
సంగీతం: రమేష్ నాయుడు